: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

నల్లగొండ

15-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 165 పేజీలు : 10+4 వెల : 6.50

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




శుక్రవారం ప్యారిస్‌లో ప్రధాని మోడీని ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్'తో సత్కరిస్తున్న దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్

## ప్రధానిమోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

### తయారీలో జపాన్ ప్రపంచానికి ఆదర్శం

# టిఎస్ ఐపాస్ దేశానికే ఆదర్శం

### పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి

### రాష్ట్ర ఐటి మంత్రి కెటిఆర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (షాబాద్), జులై 14, ప్రభాతవార్త :** టిఎస్ ఐపాస్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని తద్వారా పరిశ్రమలఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని రాష్ట్ర ఐటి, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన్‌వెల్లి పారిశ్రామిక వాడలో జపాన్‌కు చెందిన డైఫుక్ ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా, నికోమాక్ తైకిషా ఆటోమేటెడ్ మ్యానూ ప్యాక్చరింగ్ కంపెనీల ఏర్పాటుకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అతిపెద్ద పారిశ్రామిక హబ్‌గా చందన్‌వెల్లి రూపాంతరం చెందుతుందన్నారు. టిఎస్ ఐపాస్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. హిరోషిమా, నాగసాకిపై జరిగిన అణుబాంబు విధ్వంసాన్ని తట్టుకుని ≫2




# జాబిలివైపు చంద్ర 'యానం'

- 16.6 నిముషాల్లోనే కక్ష్యలోకి
- 'బాహుబలి' రాకెట్ సాధించిన విజయం
- రోవర్ బయటకు వచ్చిన తర్వాత చంద్రునిపై పరిశోధనలు
- ప్రపంచానికి అద్భుతమైన సమాచారం అందించగలమని శాస్త్రజ్ఞుల అంచనా
- ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ ప్రజలు జేజేలు
- ప్రధాని మోడీ, ప్రముఖుల అభినందనలు
- ఇది భారత్ సరికొత్త చరిత్ర: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, జులై 14, ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. 15 ఏళ్ల శాస్త్రవేత్తల కఠోర శ్రమ ఫలించే రోజు దగ్గరయింది. జాబిలమ్మపై పరిశోధనలు 'మీరే కాదు మేము కూడా చేయగలం' అంటూ మరోసారి అమెరికా, రష్యా, చైనాలకు భారత్ గట్టిగా సమాధానమిచ్చింది. ముఖ్యంగా మన అంతరిక్ష పరిశోధనలకు అడుగడుగునా అడ్డుతగులుతున్న కొన్ని అగ్రరాజ్యాలకు ధీటైన జవాబిచ్చింది. 2008లో మొదటి చంద్రయాన్-1 ప్రయోగం జరిగినప్పుడు చంద్రునిపై మన మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ పడినప్పుడు భారత పతాకం విచ్చుకునేలా డిజైన్ చేయాలని అంతరిక్ష పితామహుడు అబ్దుల్‌కలామ్ సూచించారు. అది ముచ్చటగామూడోసారి భారత్ జెండా జాబిల్లిపై రెపరెపలాడే రోజు వచ్చేస్తోంది.. ≫2

# భారీగా ఐఎఎస్‌ల బదలీలు

### 31 మందికి స్థాన చలనం

### పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజ

### హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా అనుదీప్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో భారీగా ఐఎఎస్ అధికారుల బదలీలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 31 మంది అధికారులకు స్థాన చలనం కలిగింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం వీటికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న శైలజా రామయ్యర్‌ను యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. దీంతోపాటు, ఆర్కియాలజీ డైరక్టర్, క్రీడాసాధికార సంస్థ ఎండీగా అదనపు బాధ్యతలు కూడా ఆమెకు అప్పగించారు. పోస్టింగ్ కోసం వేచియున్న డాక్టర్ శశాంక్ గోయల్‌ను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంహెచ్ఆర్‌డీఐ) డైరక్టర్ జనరల్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం వేచియున్న దాసరి హరిచందనను ఆయుష్ డైరక్టర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం వేచియున్న అలుగు వర్షిణిని హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీగా నియమించారు. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరక్టర్‌గా హైమావతి, క్రీడల శాఖ డైరక్టర్‌గా డాక్టర్ కొర్రా లక్ష్మి, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శిగా కె హరిత నియమితులయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జాయింట్ కలెక్టర్ కె.స్వర్ణలత బదిలీ అయ్యారు. ఆమెను జిఏడీలో రిపోర్ట్ చేయమన్నారు. పర్యాటక శాఖ డైరక్టర్‌గా కె నిఖిల, వ్యవసాయ శాఖ ఉప కార్యదర్శిగా సత్యశారదాదేవి, జిహెచ్ఎంసీలో అదనపు కమిషనర్‌గా ఉన్న ప్రియాంక ఆల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరుగా బదిలీ అయ్యారు. ములుగు అదనపు కలెక్టర్‌గా ఉన్న ఐలా త్రిపాఠి అదే ములుగు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య నియమితులయ్యారు. సిద్దిపేట అదనపు కలెక్టర్‌గా ఉన్న ముజమిల్ ఖాన్ పెద్దపల్లి కలెక్టరుగా బదిలీ అయ్యారు. తెలంగాణఫుడ్స్ ఎండీగా సంగీత సత్యనారాయణ, భద్రాచలం సమగ్ర ≫2

### పిసిసి ప్రచారకమిటీ చైర్మన్‌గా

## మధుయాష్కి

### కోచైర్మన్‌గా పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై14:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తోన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది చివరల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ టిపిసిసి ప్రచార కమిటీని నియమించింది. టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్‌గా మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. కో చైర్మన్‌గా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్‌గా సయ్యద్ అజ్మతుల్లా హుస్సే నీలనునియమించింది. అలాగే ≫2



ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ప్రజలు

## ఐటిసి 8వ ప్లాంట్ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ

### ప్రపంచంలో టాప్ టెన్‌లో చేరబోతున్న ఐటిసి పిఎస్‌పిడి

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో నెలకొని ఉన్న ఇండియన్ టుబాకో కంపెనీ పేపర్‌బోర్డ్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ డివిజన్ (ఐటిసి పిఎస్‌పిడి) విస్తరణలో భాగంగా శుక్రవారం పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ స్థానిక భద్రాద్రి పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా పర్యావరణ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీ.రవీందర్ పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు అడ్డుకుంటారనే నెపంతో ప్రశ్నించే అనేకమందిని గృహనిర్భందంలో ఉంచి సమావేశం పూర్తయ్యేంత వరకు బయటకు రాకుండా అడ్డుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటిసి పిఎస్‌పిడి ఇచ్చిన అడ్డంకులు వద్దు .. 8వ యూనిట్ ముద్దు అనే నినాదానికి ప్రజల నుండి అనూహ్య మద్దతు లభించింది. అయితే ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల నుండి కూడా ఆద్యంతం .. సంస్థ అభివృద్ధిని ఆకాంక్షిస్తూనే ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అంతేకాకుండా వీరి మాట్లాడిన తీరు కూడా సంస్థ ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే దిశగా కొనసాగిందని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఐటిసిసంస్థ ప్రతినిధి, హెచ్ఆర్ మేనేజర్ శ్యాంకిరణ్ మాట్లాడుతూ .. 1979వ సంవత్సరంలో ప్రారంభించిన భద్రాచలం పేపర్ బోర్డ్ (బిపిఎల్) సంస్థ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఐటిసి కంపెనీలో విలీనమై నేడు ఐటిసి పిఎస్‌పిడీగా పిలుపబడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమావేశానికి విచ్చేసిన ప్రజాప్రతిధులు, ప్రజలు, పర్యావరణ ప్రేమికులు, ప్రజాసంఘాలు, ఎన్‌జీవోస్, మహిళా సంఘాలు తదితర వారి నుండి ఐటిసి పిఎస్‌పిడి పరిశ్రమ విస్తరణలో భాగంగా సుమారు రూ.3వేల కోట్లతో నిర్మించబోయే పరిశ్రమకు వలనకలిగే అనారోగ్యం, వాయుకాలుష్యం, జలకాలుష్యం వంటి సమస్యలపై వ్యక్తిగత అభిప్రాయాలను తెలియజేయ మని కోరారు. సమావేశానికి విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత, ప్రభుత్వ విఫ్ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు, పర్యావరణ ప్రేమికులు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, ఎన్‌జీవోస్, తదితరులు పాల్గొని ఐటిసి పరిశ్రమ విస్తరణకు మద్దతు తెలియజేశారు. అయితే కొంతమంది పర్యావరణ ప్రేమికులు పరిశ్రమలవల్ల కాలుష్యం ఏర్పడుతుందని, దాని వలన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటు న్నాయని, ఈ పరిశ్రమ వలన గాలి, నీరు, భూమి, పవిత్ర గోదావరి నదీ జలాలు కలుషితమవుతున్నాయని తక్షణమే పర్యావరణ దిద్దుబాటు చేపట్టి, గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

## నీటి ట్యాంక్ పగిలి ప్లాట్‌ఫామ్‌పైకి నీరు

### వరంగల్లు రైల్వే స్టేషన్‌లో ప్రమాద ఘటన

**వరంగల్ క్రైం జులై 14 ప్రభాతవార్త:** వరంగల్ రైల్వేస్టేషన్‌లో వాటర్ ట్యాంక్ ఒక్కసారిగా కూలి రేకులపై పడడంతో పెను ప్రమాదం తప్పింది. గురువారం అర్ధరాత్రి రైల్వేస్టేషన్‌లోని వాటర్ ట్యాంక్ పురాతనమైనది కావడంతో పీటి ఒత్తిడికి పగిలి ఒకటో నెంబర్ ఫ్లాట్‌ఫాంపై రేకులమీద పడడంతో ఒక్కసారిగా రేకులు ఊడిపోయి ప్రయానికులపై పడడంతో స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే గాయాలపాలైన వారిని వరంగల్ ఎంజిఎం హాస్పత్రికి తరలించి ప్రదమ చికిత్స అందించారు. జిఆర్పి ఇన్స్‌పెక్టర్ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుల్లో వరంగల్‌కు చెందిన కిషన్‌రావు, రామబ్రహ్మం, హారీష్‌లు వరంగల్ నుండి విజయవాడకు వెళ్తున్నారని అన్నాడు.

# ఉత్తరాదిని ముంచేస్తున్న వర్షాలు

### ఆరు రాష్ట్రాల్లో భారీ నష్టం

### 145కు పెరిగిన మృతులు



భారీ వర్షాలకు ఢిల్లీలో జలమయమైన రోడ్లు

**న్యూఢిల్లీ, జులై 14:** ఉత్తరభారతంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు వరదలకు ఇప్పటివరకూ 145 మంది చనిపోయినట్లు కేంద్రానికి నివేదికలు అందాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఇటీవలికాలంలో కురిసిన భారీ వర్షాలకు ఆస్తినష్టం, పంటనష్టం కూడా భారీ స్థాయిలోనే జరిగింది. మరి కొంతమంది ఆచూకీ గల్లంతయింది. మౌలికవనరులకు అపారనష్టం వాటిల్లింది. ఢిల్లీలో అయితే యమునానది ఉగ్రరూపం దాల్చింది. ఇప్పటికీ వరద గుప్పిట్లోనే ఢిల్లీనగరం కొనసాగుతోంది. హిమాచల్ ప్రదేశ్‌లో అయితే సాధారణ జనజీవనం పూర్తిగా అతలాకుతలం అయింది. రాష్ట్రంలో వర్షం కారణంగా జరిగిన మరణాలు 91వరకూ నమోదయ్యాయి. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుకు లెక్కలప్రకారం ఇప్పటికీ 14 మంది గల్లంతయినట్లు తేలింది. కొండచరియలు విరిగిపడటం, హటాత్తుగా వరదలు రావడంతో రోడ్లన్నీ స్తంభించిపోయాయి. వంతెనలు కొట్టుకునిపోయాయి.

వాతావరణశాఖ అంచనాల ప్రకారం భారీ వర్షాల కారణంగాయెల్లో హెచ్చరికలు జారీచేసింది. ఉరుములు మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, 13నుంచి 17వరకూ ఇదే పరిస్థితి ఉంటుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. 19వ తేదీ వరకూ కొన్ని ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మొత్తం 636 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా 1128 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. 1110 రోడ్లు మధ్యలో కొట్టుకునిపోయి రాకపోకలకు అంతరాయం కలిగించాయి. వర్షాలకారణంగా 2108 కోట్లు నష్టం వాటిల్లింది. ముఖ్యమంత్రి అంచనాలప్రకారం నాలుగు వేల కోట్లకుపైగా ఉంటుందని తెలిపారు. వర్షాలకు చిక్కుకుపోయిన యాత్రీకులను సంరక్షించారు. లాహౌల్, స్పిటి ప్రాంతాల్లో చిక్కుకున్న 256 మంది యాత్రీకులను సురక్షితప్రాంతాలకు చేర్చినట్లు రాష్ట్ర ఉపద్రవ నివారణశాఖ వెల్లడించింది. ఇక ఢిల్లీలో అయితే రోడ్లన్నీ నదుల్లా మారిపోయాయి. వైద్య కేంద్రాలు, స్మశాన వాటికలు, షెల్టర్‌హోమ్‌లు మొత్తం అన్నీ కూడా యమునా జలాలతో నిండిపోయాయి. గడచిన రెండురోజులుగా ఉగ్రరూపందాల్చిన యమునా నది పార్కులు, ఇతర చిన్న చిన్న గుంతల్లోకి చేరుకున్నాయి. ఇళ్లు, షెల్టర్లు, కొన్ని కాలనీలను సైతం ముంచెత్తాయి. యమునా నది 208.66 మీటర్ల ఎత్తున ప్రవహిస్తోంది. ఆల్‌టైమ్‌రికార్డుస్థాయిలో నీటిమట్టం నమోదయింది. 45 ఏళ్లక్రితం 207.49 మీటర్ల ఎత్తునప్రవహించింది. ఢిల్లీలో ప్రస్తుతం తాగునీటి కొరత ఏర్పడింది. దీనితో ప్రభుత్వం 25శాతం మంచినీటి సరఫరాలో కోతవిధించింది. మూడు మంచినీటిశుద్ధి కేంద్రాలను మూసివేయడంతో ఈ పరిస్థితి ఎదురయింది. వజీరాబాద్, చంద్రవాల్, ఒక్లా ప్రాంతాల్లోని శుద్ధికేంద్రాలు యమున వరదల కారణంగామూసివేసారు. ఢిల్లీలోని కీలక ప్రాంతాలు సెక్రటేరియట్, ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు నివాసాలల్లోకి వర్షపునీరు, వరద నీరు వచ్చిచేరింది. ఢిల్లీలోని ఆదాయపుపన్నుభవన్ లోకి భారీ ఎత్తున నీరుప్రవేశించింది. ఎర్రకోటలోనికి వరదనీరుచేరింది. అలాగే రాజ్‌ఘాట్, వికాస్‌మార్గ్ ప్రాంతాలు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. ఇక పంజాబ్ హర్యానాల్లో అయితే 14 జిల్లాలు భారీ వర్షాల తాకిడికి గురయ్యాయి. పంజాబ్‌లో 14 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం పంజాబ్‌లో 21 మంది, హర్యానాలో పది మంది చనిపోయినట్లు ప్రభుత్వాలుప్రకటించాయి. పంజాబ్‌ప్రభుత్వం ఈనెల 16వ రకూ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. ఇక ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలకు 2.31 లక్షలప్రజలు ఇబ్బందులు పాలయ్యాయారు. ఉత్తరాఖండ్‌కూడా కొండచరియలు విరిగిపడి విపరీతనష్టం కలుగచేసింది.

# సంస్కృతం పవిత్రమైనభాష

### కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ భాష ప్రోత్సాహానికి సహకారం: ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్

**తిరుపతి,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ఐదువేల మాట్లాడే భాషల భాండాగారాన్ని కలిగి ఉన్నప్పటికీ, సంస్కృతం మాత్రమే పవిత్రమైన భాషగా పరిగణించబడుతున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఇది చాలా పురాతన సాహిత్యం, జ్ఞానం, సంస్కృతి యొక్క ప్రాథమిక మూలంగా నిలిచిందన్నారు. సంస్కృత భాషను ప్రోత్సహించడానికి దేశంలోని వందలాది విద్యాసంస్థల్లో సంస్కృతం బోధించబడుతూ ఒక సబ్జెక్ట్‌గా కొనసాగుతోందని గుర్తుచేశారు. ఈ భాషను ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా తన నోడల్ ఏజెన్సీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ న్యూఢిల్లీ ద్వారా అనేక పథకాలు అమలుచేస్తోందని అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సదస్సు ముగింపుకు ముఖ్యఅతిథిగా గవర్నర్ జస్టిస్ నజీర్ పాల్గొని ప్రసంగించారు. సంస్కృతం ప్రపంచంలోని పురాతన భాషల్లో ఒకటని, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం,మైసూర్‌లోని సంస్కృతి ఫౌండేషన్‌ల సహకారంతో జాతీయ సంస్కృత సదస్సును నిర్వహించేందుకు ఆధ్యాత్మిక నగరం తిరుపతిని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ఆజాదీకాఅమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ సంస్కృత సమ్మేళనం నిర్వహించి, సంస్కృత సాహిత్యం, భాష పునాది అంశంపై ప్రజల్లో అవగాహన పెంచడం దృష్టిలో నిర్వహించబడటం సంతోషమన్నారు. మూడురోజుల సదస్సులో పాల్గొన్న ప్రముఖ సంస్కృతపండితులు, రచయితలు, కవులు, పరిశోధకులందరికీ అభినందనలు తెలెఇపారు. మనరాజ్యాంగంలో భారతదేశం యొక్క 22వ అధికారిక భాషలలో ఒకటిగా సంస్కృతం పేర్కొనబడిందన్నారు. హిందీ,కన్నడ, మళయాళం వంటి ఇతర భారతీయ భాషలపై సంస్కృతం ప్రధాన ప్రభావాన్ని చూపిందన్నారు. నేటికీ కర్నాటక, మధ్యప్రదేశ్‌లోని ఐదు గ్రామాలకు సంస్కృతం ప్రధమభాషగా ఉందన్నారు. చైనా,థాయ్‌లాండ్, శ్రీలంక, ఇండోనేషియా,మలేషియా ,ఫిలిప్పీన్స్‌లో మాట్లాడే భాషలు సంస్కృతం ద్వారా విపరీతంగా ప్రభావితమయ్యాయన్నారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృతంలో రెండు ప్రసిద్ధ ఉన్నత విద్యాసంస్థలు ఉండటం గర్వకారణమన్నారు. విశ్వవిద్యాలయం లైబ్రరీలో 1,22,946 పుస్తకాలు, సంస్కృతం,తెలుగు,కన్నడ,తమిళం దేవనాగరిగ్రంథం, తెలుగు,కన్నడ,తీగలరి తదితర వివిధ లిపిలలో 6వేలకంటే ఎక్కువ మాన్యుస్క్రిప్ట్‌లు ఉన్నాయన్నారు. దాదాపు 3వేల పురాతన మాన్యుస్క్రిప్ట్‌లు సేకరించి భౌతిక, డిజిటలైజ్డ్ రూపంలో భద్రపరచి పరిశోధకులకు సహాయపడనున్నాయన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు 50

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,765కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,455మంది కోలుకోగా 1396 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,914కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

# చంద్ర 'యానం'

శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటల 35 నిమిషాల 13 సెకన్లకు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. అది అలా దూసుకెళ్లడమే కాదు. 150 కోట్ల దేశ ప్రజల ఆశలను మోసుకెళ్లింది. మన బాహుబలి రాకెట్‌కు విజయాలు కొత్త కాదు. ప్రయోగ సమయాన 43.5 మీటర్ల ఎత్తు 642 టన్నుల బరువు, 4 మీటర్ల వ్యాసంతో కూడిన ఈ భారీ రాకెట్.. 3895 కిలోల బరువు ఉన్న చంద్రయాన్-3ని అంతరిక్షంలోకి వదిలిపెట్టింది.

**దూకుడులో తగ్గేదేలే..**

ఘన, ద్రవ, క్రయో ఇంధనాలతో కూడిన మూడు దశల బాహుబలి రాకెట్ శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిమిషాల్లోనే నిలబెట్టింది. ఇటీవల రెండుసార్లు ఏకంగా ఒకటి కాదు 36 చొప్పున ఉపగ్రహాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు మోసుకెళ్లిన ఈ రాకెట్‌కు కేవలం ఒక్క ఉపగ్రహం ఒక లెక్కా.. ఏమిటీ.. అంటూ ఇది దూకుడు ప్రదర్శించింది. లాంచ్ వెహికల్ మార్క్3-మిషన్4 రాకెట్ అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జీఎస్ఎల్‌వి మార్క్3 పేరుతో ఉన్న ఈ రాకెట్‌ను ఎల్‌వీఎం3-ఎం4గా పేరు మార్చారు. పేరు మారిన తర్వాత వరుసగా ఈ సిరీస్‌లో ఇది నాలుగో విజయం కావడం విశేషం.

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన రాకెట్ ఒక్కో దశను విజయవంతంగా ముగించుకొని అంతరిక్ష యానం చేసింది. కౌంట్‌డౌన్ పూర్తవగానే రాకెట్‌కు ఇరువైపులా ఉన్న బలమైన ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనాన్ని కలిగి ఉన్న స్ట్రాపాన్ మోటార్లు అంటుకున్నాయి. ఆ తర్వాత 108 సెకన్లకు ఎల్110గా పిలిచే 110 టన్నుల ద్రవ ఇంధనం కౌంట్‌డౌన్ సమయంలో కూర్చిన రెండో దశ అంటుకుంది. 127 సెకన్లకు రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. అప్పటి రాకెట్ అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరం వెళ్లిపోయింది. 194 సెకన్లకు రాకెట్ పైభాగంలో ఉపగ్రహానికి మూతగా ఉన్న హీట్ షీల్డ్ విడిపోయింది. రాకెట్ ప్రయోగం జరిగిన 305 సెకన్లకు రెండవ ద్రవ ఇంధన దశ విడిపోయింది. మరో రెండు సెకన్ల వ్యవధిలోనే కీలకమైన క్రయో ఇంధన దశ మండుకుంది. ఈ దశ ప్రయాణం మీదనే ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు దృష్టి పెట్టారు. సి25గా పిలిచే మూడవ దశలో క్రయో ఇంధనం కూర్చి ఉన్నారు. ఈ దశ అత్యంత వేగవంతంగాను, సుదూరంగాను నడిచింది. నిర్దేశించిన కక్ష్యకు ఉపగ్రహాన్ని చేర్చాలంటే క్రయో ఇంజన్ దశ అత్యంత కీలకమైనది. మన శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు ఇబ్బంది పెట్టిన దశ కూడా ఇదే. అయితే శుక్రవారం నాటి ప్రయోగంలో క్రయో ఇంజన్ దశ శాస్త్రవేత్తల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నడిచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 954 సెకన్లకు ఈ క్రయో దశ విడిపోయింది. ఆ తర్వాత 15 సెకన్లలో చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యలో



ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపిస్తున్న జితేంద్రసింగ్, సోమనాథ్

ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలు రాకెట్‌లోని కీలక కెమెరాలు చిత్రీకరించి భూకేంద్రానికి పంపించడం శ్రీహరికోటలో పెద్ద తెరల మీద శాస్త్రవేత్తలు, మీడియా వారు వీక్షించడం, చప్పట్ల మోత వినిపించడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతరిక్షంలోని భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 36500 కిలోమీటర్ల భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహం క్షేమంగా చేరింది.

**ఇక సాఫ్ట్ ల్యాండింగే మిగిలింది**

ప్రస్తుతం అంతరిక్షంలోని భూబదిలీ కక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం 24రోజుల పాటు భూమిని చుట్టి చంద్ర కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. చంద్రుని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉపగ్రహంలోని ప్రొపల్షన్ మాడ్యూల్ క్రమంగా చంద్రుని సమీప ప్రాంతానికి వెళ్లి అక్కడ ల్యాండర్‌ను విడిచిపెడుతుంది. ఈ ల్యాండర్ చంద్రుని దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా ఆగస్టు 23 లేదా 24 తేదీలలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ప్రపంచంలోని ఏ దేశమూ పరిశోధన చేయని చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ క్షేమంగా, భద్రంగా దిగితే మనం మిగిలిన మూడు దేశాలతో సమానమవుతాం. చంద్రయాన్-2 ఉపగ్రహప్రయోగంలో ఆదిజరగలేదు. క్రాష్ ల్యాండింగ్ జరగడంతో అప్పట్లో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పేలిపోయాయి. అయితే రాకెట్ వేగం గంటకు ఎంత ఎక్కువగా ఉంటుందో సాఫ్ట్ ల్యాండింగ్ సమయాన శాటిలైట్ అంత తక్కువవేగంగా చంద్రునిపై దిగాల్సి ఉంది. శుక్రవారంఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మన రాకెట్ వేగం సెకనుకు 10 కిలోమీటర్ల కన్నా ఎక్కువగా ఉంది. చంద్రునిపై ల్యాండర్ దిగే సమయాన దాని వేగం సెకనుకు కేవలం 0.5 మీటర్లుగా ఉంటుంది. ఇంత సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ దిగిన తర్వాత కొన్ని సెకన్ల వ్యవధిలో అందులోని బుల్లి రోవర్ బయటకు వస్తుంది. ఆ రోవర్ కొంతమేర చంద్రునిపై నడిచి పరిశోధనలను చేస్తుంది. ఇప్పటికే మనం చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు కనుగొన్నాం. ప్రస్తుతం ప్రయోగించిన రోవర్‌కూడా చంద్రునిపై దిగి పరిశోధన చేస్తే అందులోని కెమెరాలు ల్యాండర్‌కు సమాచారం అందిస్తాయి. అదే సమయాన ల్యాండర్‌లో అమర్చిన కెమెరాలు రోవర్‌కు సమాచారం అందిస్తాయి. ఈ రెండు సమాచారాలను అందుకున్న ఇస్రోశాస్త్రవేత్తలు విశ్వ వ్యాప్తంగా ఉన్న ఎందరో శాస్త్రవేత్తలకు ఆ అరుదైన సమాచారం అందించినప్పుడు భారత ఖ్యాతి ఇనుమడించనుంటుంది. అది ఖచ్చితంగా జరగాలని శుక్రవారం దేశ ప్రజలంతా కోరుకుంటున్నారు.

**ప్రధానితో పాటు పలువురు అభినందనలు**

చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలను అభినందించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి జితేంద్రసింగ్ మొదట సోమనాథ్‌ను అభినందించారు. అనంతరం ఇద్దరూ చేతులు పైకెత్తి విజయానికి చిహ్నంగా ఫోటోలకు పోజులిచ్చారు. శ్రీహరికోటలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లేటప్పుడు భారత్ మాతాకి జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రయాన్-3 కక్ష్యకు చేరిన వెంటనే బాణసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అక్కడికి కొంచెం దూరంలోని వీక్షకుల గ్యాలరీలో ఎందరో క్రిక్కిరిసిన జనం ఈ ప్రయోగాన్ని అద్భుతంగా ఆనందంగా పులకించిపోయారు.

## ప్రధానిమోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

**ప్యారిస్, జులై 14:** ప్రధానిమోడీకి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆదేశ అత్యున్నత పురస్కారం ప్రధానంచేసింది. రెండురోజుల అధికార పర్యటనలోభాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్యారిస్‌లో అనేకకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్‌ది లెజియన్ ఆఫ్ ఆనర్' పురస్కారం ఆదేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేతులమీదుగా ప్రధానంచేసారు. ఇండో ఫ్రెంచ్‌భాగస్వామ్యానికి నిదర్శనంగా ప్రధాని మోడీకి ఈ పురస్కారం ప్రధానంచేసినట్లు ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. అత్యున్నతస్థాయి దేశసేవలు అందించినందుకుగాను ఈపురస్కారం ప్రధానంచేస్తారు. భారత్, ఫ్రాన్స్ మధ్య విభిన్నరంగాల్లో ఏర్పడిన మైత్రీబంధం, ఇరుదేశాలమధ్య నెలకొన్న దౌత్యబంధాలకు నిదర్శనంగా మోడీకి ఈపురస్కారం ప్రధానంచేసారు. మానవహక్కులు, పత్రికా స్వేఛ్ఛ, మానవతాధృక్పథం, ప్రభుత్వ పరంగాపర్యటనలు వంటివాటినిఈ పురస్కారానికి కొలమానంగా తీసుకుంటారు. శుక్రవారం మోడీ ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. బాసిల్లీడబేగా పిలిచే ఈ కార్యక్రమాల్లో మోడీ విశిష్ట అతిధిగాపాల్గొన్నారు. ఫ్రాన్స్ సెనేట్ నాయకులను కలుసుకున్నారు. ఫ్రెంచ్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్‌తో భేటీ అయ్యారు. భారతీయ సంతతినిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీగా ఐఎఎస్‌ల బదలీలు

గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసరుగా ప్రతీక్ జైన్, సెర్ప్ సీఈవోగా పొట్రు గౌతం నియమితులయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టరుగా వెంకటేశ్ దొత్రె, గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శిగా నవీన్ నికోలస్, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్‌గా ఉన్న అనుదీప్ దురిశెట్టిని హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌గా చెక్కా ప్రియాంక, నాగర్ కర్నూల్ అడిషనల్ కలెక్టర్‌గా కుమార్ దీపక్,నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మకరందు నియమితులయ్యారు. రంగారెడ్డిజిల్లా అడిషనల్ కలెక్టర్‌గా ప్రతిమాసింగ్, సిద్దిపేట్ అడిషనల్‌కలెక్టర్‌గా గరిమా అగర్వాల్ నియమితులయ్యారు. జగిత్యాల అడిషనల్ కలెక్టర్‌గా టిఎస్ దివాకర్, కామారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా ఎం మనుచౌందరి, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్‌గా జె అరుణశ్రీ, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా చంద్రశేఖర్ బడుగు, ఖమ్మం అడిషనల్ కలెక్టరుగా అభిలాష అభినవ్, జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్‌గా ఎస్ స్నేహ నియమితులయ్యారు.

# దేశానికే ఆదర్శం

జపాన్ తనదైన శైలిలో అభివృద్ధి చెంది ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. తయారీ రంగంలో ప్రపంచానికి జపాన్ ఆదర్శమని తెలిపారు. ఆ దేశానికి వెళ్లిన ప్రతీసారి కొత్త అంశాలను నేర్చుకుంటామని చెప్పారు. అక్కడ వనరులు తక్కువగా ఉంటాయని అయినప్పటికీ కొద్దిపాటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కంపెనీ రూ.575కోట్ల పెట్టుబడితో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక్షంగా 1600 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లాలోని ఐటిఐని ఈ సంస్థ దత్తత తీసుకుని ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. చందన్‌వెల్లి పారిశ్రామికవాడలో ప్రతిష్ఠాత్మకమైన అమెజాన్, వెల్స్పన్, కుందన్, కటెరా, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు ఈ ప్రాంతావాసులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు.

అలాగే సీతారాం పూర్‌లోని పారిశ్రామిక వాడలో మరో పారిశ్రామిక కంపెనీ అయిన వోలెక్ట్రా ఎలక్ట్రానిక్ వెహికిల్ ఉత్పత్తి ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం టిఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో షాబాద్ మండల ప్రపంస్థాయిలో గుర్తింపు వచ్చే అవకాశం ఉందన్నారు. నికోమాక్ తైకిషా లిమిటెడ్ కంపెనీకి వందేండ్లకు పైగా చరిత్ర ఉంది. నిర్మాణ రంగానికి చెందిన క్లీన్ రూం ఉత్పత్తులను తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో జపాన్ కాన్‌సోలేట్ జనరల్ మైసూకితాగా, ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయష్ రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తీక్‌రెడ్డి, షాబాద్, మొయినాబాద్ జడ్పీటీసీలు పట్నం అవినాష్‌రెడ్డి, కాలె శ్రీకాంత్, చందన్‌వెల్లి సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, రాజుగౌడ్, యాదయ్య, దేవేందర్‌రెడ్డి, కృష్ణగౌడ్, మల్లేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించడానికి శ్రీహరికోటలో క్రిక్కిరిసిన జనం

## పిసిసి ప్రచారకమిటీ చైర్మన్‌గా మధుయాష్కి

37 మందితో ఎగ్జిక్యూటీవ్ కమిటీ, పిసిసి అధ్యక్షుడితోపాటు సిఎల్పీనేత, మండలిలో ప్రతిపక్ష నేత,కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు,జాతీయ ఆఫీస్ బేరర్లు, పార్టీకి సంబంధించిన పలు శాఖలు,డిసిసి అధ్యక్షులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ఏఐసిసి ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించేందుకు లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఏఐసిసి పరిశీలకులను నియమించింది. వీరి నియామక ప్రతిపాదనకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటీవ్ కమిటీలో సభ్యులుగా కుసుమ కుమార్, ప్రవీణ్‌రెడ్డి, కత్తి కార్తిక గౌడ్, జావీద్ అక్రమ్, నరేందర్ ముదిరాజ్, ధనలక్ష్మీ గౌడ్, దయాకర్ గౌడ్, వరంగల్ రవి, నాగన్న, వెంకటేశ్, రాములు యాదవ్, దాస్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, జి.రోహిత్, బండ శంకర్, వెంకటేశ్, సాగర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, మల్లేష్, కోట శ్రీనివాస్, కొండల్, శ్రీనివాస్, చారులత, రేణుక,నాగభూషణం, భారత్, శివకుమార్, సైనీరవి,రఘువీర్,విజయ్‌కుమార్, లోకేశ్ యాదవ్, ఏఎం ఖాన్, జంగారెడ్డి, వడ్డేపల్లి రవి, తాటికొండ శ్రీనివాస్, మోతిలాల్ నియమితులయ్యారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 486188
2nd Prize Rs.7000/- 68175
3rd Prize Rs.3500/-
04673 05890 09697 32185 39870
46589 67889 69139 76755 89804
4th Prize Rs.200/-
0709 1882 2509 4077 4248 6655 6963
7304 7745 8489
5th Prize Rs.100/-
0727 1145 1349 1658 2614 4939 5094
5379 7578 8226
6th Prize Rs.50/-
0009 0863 2467 3630 5034 6822 8664
0115 0895 2505 3738 5257 6916 8777
0160 0908 2533 3775 5290 7182 8861
0224 1011 2560 3862 5318 7211 9076
0250 1059 2791 3893 5342 7245 9446
0255 1107 2797 3941 5385 7330 9494
0407 1181 2865 4177 5750 7853 9499
0425 1188 2873 4326 5799 7986 9545
0469 1303 2907 4482 5820 7997 9645
0516 1674 3014 4510 5905 8415 9970
0554 1896 3111 4548 6219 8482
0556 2011 3333 4585 6223 8485
0574 2115 3414 4801 6246 8509
0663 2292 3440 4838 6303 8545
0685 2410 3580 4886 6389 8546

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 695827
2nd Prize Rs.7000/- 75815
3rd Prize Rs.3500/-
20260 28449 32688 34052 36606
40372 43068 64458 73204 81427
4th Prize Rs.200/-
0953 1010 1115 2774 2829 3616 4831
6373 7624 8218
5th Prize Rs.100/-
0202 1066 1616 4671 5085 7026 7622
8193 9627 9691
6th Prize Rs.50/-
0252 1957 3436 4840 6157 7712 9347
0316 2036 3437 4873 6206 7716 9351
0324 2308 3494 4912 6285 7781 9395
0565 2384 3508 5040 6375 7961 9436
0631 2445 3526 5070 6380 7981 9507
0663 2495 3539 5130 6658 8108 9512
0825 2566 3640 5162 6905 8301 9522
0920 2627 3718 5195 6913 8435 9670
1095 2645 3756 5356 6984 8472 9855
1258 2743 3877 5427 7125 8977 9865
1357 2858 3893 5656 7201 8980
1454 2932 4485 5745 7397 9043
1591 2991 4526 5829 7485 9059
1659 3136 4710 6001 7513 9219
1894 3351 4783 6131 7585 9332

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 371849
2nd Prize Rs.7000/- 61628
3rd Prize Rs.3500/-
01644 10285 24231 26985 28060
28163 37584 44017 60141 99064
4th Prize Rs.200/-
0755 0773 1995 2921 4186 4931 4999
6952 7022 8852
5th Prize Rs.100/-
2368 2684 2937 3359 3719 5404 5956
6356 7288 7949
6th Prize Rs.50/-
0187 1187 2693 4201 5958 7285 8954
0189 1189 2742 4267 6065 7632 9012
0249 1220 2792 4447 6090 7881 9430
0258 1313 2827 5064 6132 7959 9459
0389 1363 3066 5163 6272 8038 9478
0494 1410 3158 5165 6297 8201 9616
0639 1509 3219 5318 6328 8283 9647
0683 1629 3256 5397 6527 8325 9725
0721 1694 3446 5442 6551 8351 9854
0777 1884 3627 5483 6657 8426 9940
0789 2006 3745 5584 6869 8629
0810 2145 3761 5634 6880 8690
1012 2234 3795 5677 6928 8699
1061 2282 3815 5752 7204 8771
1100 2424 4085 5762 7235 8801

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 927685
2nd Prize Rs.7000/- 97576
3rd Prize Rs.3500/-
08621 25432 38408 45326 48857
55783 72514 77583 89501 94809
4th Prize Rs.200/-
0261 1730 2559 3314 6029 6210 7085
7921 9319 9407
5th Prize Rs.100/-
1071 2132 3461 4488 7433 7587 8781
9380 9461 9736
6th Prize Rs.50/-
0003 1351 2800 4026 6261 8010 9525
0004 1382 2946 4126 6308 8022 9678
0036 1399 3061 4144 6472 8035 9742
0165 1464 3146 4211 6487 8125 9744
0421 1557 3151 4218 6516 8143 9762
0486 1615 3494 4249 6606 8256 9807
0552 1801 3503 4370 6908 8580 9850
0569 1882 3510 4711 6917 8588 9901
0675 1957 3550 4866 6940 8690 9947
0707 2098 3607 4967 7525 8793 9969
0772 2275 3627 5101 7581 8861
0857 2597 3774 5179 7792 8864
0966 2629 3834 5930 7925 8992
1054 2671 3838 6028 7926 9309
1249 2758 3888 6214 8007 9481

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 176594
2nd Prize Rs.7000/- 85448
3rd Prize Rs.3500/-
07743 11763 20862 28171 30840
37176 39896 46692 53843 53968
4th Prize Rs.200/-
0157 0894 2510 2942 3182 3918 4292
4478 5068 6634
5th Prize Rs.100/-
0110 0131 2118 2605 3861 5745 6340
6956 7599 7622
6th Prize Rs.50/-
0042 1641 3190 4940 6116 7390 8782
0138 1851 3339 4978 6156 7562 9001
0338 1872 3440 4986 6160 8091 9144
0342 2006 3509 5041 6238 8160 9238
0491 2072 3723 5139 6354 8166 9515
0525 2225 3798 5381 6356 8180 9618
0661 2290 3819 5406 6426 8193 9669
0715 2353 4053 5490 6789 8432 9803
0743 2447 4165 5584 6809 8587 9876
0811 2701 4489 5608 6823 8598 9926
0842 2735 4498 5655 6853 8615
1105 2859 4584 5822 7039 8668
1152 2887 4585 5958 7121 8742
1349 2898 4813 5970 7181 8746
1503 2904 4851 6104 7317 8772

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 622922
2nd Prize Rs.7000/- 62356
3rd Prize Rs.3500/-
13498 16111 34595 45201 45954
60862 72578 86122 88999 97832
4th Prize Rs.200/-
0398 0486 3508 3724 5217 7473 7813
8530 8935 9133
5th Prize Rs.100/-
2210 2252 2378 3183 5854 5958 6300
7078 8745 8887
6th Prize Rs.50/-
0034 1419 2842 4165 5977 7045 8790
0099 1578 2912 4223 5991 7049 8975
0128 1658 2971 4241 5993 7050 9205
0180 1698 3187 4435 6005 7051 9268
0309 1856 3281 4438 6069 7219 9389
0325 1869 3325 4677 6123 7242 9584
0331 1873 3339 4726 6234 7304 9593
0513 1876 3362 4797 6567 7552 9615
0664 2086 3497 4874 6653 7693 9660
0792 2096 3609 4884 6701 8252 9800
0835 2204 3691 5415 6768 8392
0852 2347 3694 5671 6792 8395
0928 2464 3783 5857 6798 8733
1188 2660 3925 5922 6837 8749
1273 2833 4155 5931 6865 8764

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 286514
2nd Prize Rs.7000/- 46017
3rd Prize Rs.3500/-
09658 10675 21852 30007 48872
79584 82759 87530 88186 88461
4th Prize Rs.200/-
0534 0774 1558 2452 6714 6996 7256
8521 8750 9719
5th Prize Rs.100/-
1094 1354 1904 2491 2606 4519 6109
7263 7918 7984
6th Prize Rs.50/-
0243 2279 3586 4753 5913 6938 8911
0350 2282 3688 4755 5935 7067 9046
0451 2591 3690 4767 6015 7112 9150
0631 2615 3947 4848 6128 7658 9390
0681 2730 4046 4868 6164 7695 9412
0860 2770 4159 4871 6360 7710 9502
0903 2851 4165 4873 6385 7822 9622
0908 3017 4242 5028 6436 7991 9689
1178 3050 4249 5048 6516 8020 9793
1184 3069 4296 5185 6545 8187 9936
1248 3263 4339 5314 6549 8428
1323 3314 4411 5370 6665 8561
1776 3479 4526 5529 6696 8764
1809 3496 4593 5709 6846 8799
1949 3556 4662 5786 6921 8906

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 743313
2nd Prize Rs.7000/- 14713
3rd Prize Rs.3500/-
06012 25841 31289 33217 35850
35909 44275 48356 61146 72826
4th Prize Rs.200/-
0359 0382 1311 2498 4207 4355 6472
6770 8198 9990
5th Prize Rs.100/-
0205 0503 0515 2362 3803 5144 5759
5944 6416 8543
6th Prize Rs.50/-
0135 1407 2822 4507 5945 7958 9462
0144 1455 2873 4668 5994 8072 9481
0178 1633 3110 4726 6111 8156 9489
0200 1691 3262 4799 6196 8468 9494
0262 1719 3277 4881 6474 8471 9504
0367 1768 3546 5150 6598 8493 9570
0518 1823 3618 5160 6685 8517 9696
0575 1846 3666 5420 7449 8770 9780
0586 1921 3670 5435 7546 8867 9781
0774 2070 3682 5445 7587 8902 9989
0912 2139 3748 5458 7664 8922
1055 2372 3788 5719 7689 9096
1364 2526 4161 5744 7718 9104
1373 2674 4177 5822 7739 9323
1398 2793 4299 5922 7820 9375

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 522746
2nd Prize Rs.7000/- 54354
3rd Prize Rs.3500/-
05991 28051 32191 48084 53513
57472 59297 66269 87342 95786
4th Prize Rs.200/-
0535 1652 4652 5061 5268 5870 7433
7929 9181 9581
5th Prize Rs.100/-
0051 1893 1945 5314 5496 6058 6155
7880 7923 9664
6th Prize Rs.50/-
0029 1651 3197 4731 6446 7965 9227
0128 1665 3214 5018 6459 8118 9408
0149 1668 3384 5047 6685 8214 9482
0507 1697 3471 5088 6717 8362 9619
0574 2016 3557 5218 6771 8387 9633
0599 2053 3591 5371 6907 8461 9732
0897 2070 3742 5431 6977 8518 9822
0984 2080 3837 5444 7072 8579 9827
1110 2097 3885 5840 7114 8590 9866
1173 2133 3942 5927 7266 8630 9964
1248 2138 3956 5933 7283 8777
1364 2205 4009 5960 7296 8804
1383 2402 4322 6041 7416 8915
1472 2472 4460 6222 7678 8974
1530 2854 4571 6366 7696 9130

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 937683
2nd Prize Rs.7000/- 47262
3rd Prize Rs.3500/-
10738 24442 36501 47775 58842
60394 66131 68789 74722 86980
4th Prize Rs.200/-
0355 1377 3458 3523 5776 6478 7394
7847 7864 8999
5th Prize Rs.100/-
0709 1019 4107 4577 5027 5293 7141
7506 8637 9721
6th Prize Rs.50/-
0227 1230 3270 5086 6423 7962 9088
0237 1495 3334 5146 6451 7994 9209
0318 1524 3477 5230 6491 8021 9608
0435 1679 3627 5392 6547 8030 9748
0442 1788 3643 5474 6737 8033 9771
0615 2011 4008 5599 6772 8224 9781
0741 2034 4011 5709 6927 8242 9783
0769 2149 4036 5850 6950 8252 9817
0784 2600 4402 5949 7148 8422 9854
0868 2664 4598 6023 7149 8554 9855
0921 2732 4607 6108 7251 8675
1004 2747 4647 6182 7535 8729
1033 3142 4678 6216 7601 8730
1069 3163 4802 6325 7729 8984
1145 3267 4854 6367 7833 9047

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 468824
2nd Prize Rs.7000/- 35835
3rd Prize Rs.3500/-
13970 24741 35144 35522 46215
57504 68301 79431 81428 92234
4th Prize Rs.200/-
0635 2496 2975 4684 5264 6765 7020
7259 8103 9920
5th Prize Rs.100/-
1198 2670 4086 5262 5295 6007 6036
6038 6690 7932
6th Prize Rs.50/-
0169 2528 4600 5466 6703 7962 9138
0475 2651 4716 5487 6793 7972 9204
0872 2844 4745 5562 6800 8092 9269
1044 3009 4936 5629 6801 8234 9326
1046 3071 4963 5776 6922 8273 9440
1060 3515 5015 5819 7010 8319 9524
1077 3669 5127 5851 7141 8344 9551
1265 3792 5184 6088 7320 8480 9564
1812 4053 5187 6123 7333 8507 9644
2048 4076 5194 6144 7519 8710 9865
2098 4217 5240 6233 7549 8721
2102 4473 5341 6318 7652 8752
2130 4486 5351 6368 7758 8783
2503 4509 5427 6389 7873 8870
2514 4589 5443 6619 7917 8989

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 967110
2nd Prize Rs.7000/- 12813
3rd Prize Rs.3500/-
12363 23821 34401 34754 45615
56482 67979 78654 89940 91556
4th Prize Rs.200/-
0868 1373 2772 3697 4882 6602 6655
8128 8400 9294
5th Prize Rs.100/-
0540 1330 1877 3108 3164 6730 7345
8486 9740 9818
6th Prize Rs.50/-
0008 1883 3617 4835 6316 7786 8988
0023 1904 3623 4876 6359 7807 9089
0175 2184 3643 4997 6399 7833 9191
0242 2251 3646 5039 6495 7947 9421
0300 2358 3741 5065 6751 7974 9473
0453 2456 3962 5200 7094 8043 9513
0631 2494 4217 5444 7170 8093 9598
0864 2502 4282 5493 7228 8188 9644
0898 2796 4341 5545 7230 8196 9666
1029 3038 4367 5593 7268 8442 9906
1224 3082 4458 5649 7274 8468
1251 3233 4626 5761 7357 8571
1466 3408 4650 5950 7521 8759
1626 3415 4745 5993 7570 8789
1627 3589 4833 6137 7693 8904

# ఇస్రోకి 'మూడొచ్చింది'

## చంద్రయాన్-3 ప్రయోగంలో అంతా మూడు సంఖ్యే

**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి శుక్రవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఈ సారి మూడు సంఖ్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉపగ్రహం పేరే చంద్రయాన్-3. ఇందులో ల్యాండర్, రోవర్‌తో పాటు ప్రొపల్షన్ మాడ్యూల్ అనే మూడు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిండిన పరికరాలను పంపించారు. దీనికి తోడు మన రాకెట్ పేరు కూడా ఎల్‌వీఎం3 అని వేరే చెప్పక్కర్లేదు. చంద్రయాన్ ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత మూడు ప్రయోగాలకు ముగ్గురు ప్రముఖులు ఛైర్మన్లుగా వ్యవహరించారు. మొదటి ప్రయోగానికి జి.మాధవన్ నాయక్, చంద్రయాన్-2కు కె.శివన్, ప్రస్తుతం ముచ్చటగా మూడవ ప్రయోగానికి ఎస్.సోమనాథ్‌లు ఇస్రో ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మూడు చంద్రయాన్ ప్రయోగాలు చేపట్టిన రాకెట్లు మూడు పేర్లతో రూపొందించడం మరో విశేషం. తొలి ప్రయోగం పిఎస్ఎల్‌వి సి-11 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. రెండవ చంద్రయాన్ జిఎస్ఎల్‌వి మార్క్3 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. మూడవ ప్రయోగం ఎల్‌వీఎం3-ఎం4 పేరుతో రాకెట్‌ను నిర్మించి శుక్రవారం గగన తలానికి గురిపెట్టి వదిలారు. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగంలో మూడు కీలక పరిశోధనలు ఉన్నాయి. అందులో ఒకటి ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలోని భూకక్ష్యలో పరిభ్రమిస్తోంది. రెండవది చంద్రుని కక్ష్యలో ప్రవేశించి కొన్నిరోజుల పాటు జాబిల్లి చుట్టూ తిరగాల్సి ఉంది. మూడోది చంద్రునిపై దిగే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై తిరుగుతూ పరిశోధనలు చేయాల్సి ఉంది. ఈవిధంగా చంద్రయాన్-3 పేరుకు తగ్గట్లే మూడు సంఖ్య ఈ సారి ప్రాధాన్యతను కలిగి ఉంది.



ఢిల్లీలో ఇంకా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులు సముద్రంలా మారిన దృశ్యం

# ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఫలితాలు విడుదల

## ఆగస్టు 2 నుంచి ఇంటర్వ్యూ

**విజయవాడ,జులై 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 5,028 మంది అభ్యర్థులు హాజరయ్యారు.పూర్తి పకడ్బందీ వాతావరణంలో ఈ పరీక్షలను నిర్వహించారు. అధికారులు పరీక్షల సమయంలో పలు పర్యాయాలు తనిఖీలు నిర్వహించారు.నిఘా ఏర్పాటు చేసారు.అన్ని పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైరమన్ గౌతమ్ సవాంగ్ స్వయంగా తనిఖీలు చేసారు.ఈ పరీక్ష ఫలితాలను రికార్డు స్థాయిలో ప్రకటించి.ఎంపికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు.ఈ పరీక్షా ఫలితాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు విడుదల చేసారు.మొత్తం111 గ్రూపు-1 ఉద్యోగాలకు 259 మందిని మౌఖిక(ఇంటర్వ్యూ)లకు ఎంపిక చేసారు. వీరిలో 39మందిని స్పోర్ట్ కోటా ఎంపిక చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఈ నెల 2 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షా ఫలితాలు ,ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచారు.ప్రతి అభ్యర్థి పేరును ఊరును నెంబరును పూర్తి వివరాలతో పొందు పరిచారు.ఈ జాబితాల్లో స్పోర్ట్స్ కోటా ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడిగా ఇచ్చారు.

### వారం - వర్జ్యం

**15-7-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
త్రయోదశి రా.08-08; మృగశిర రా.12-45
శేష వర్జ్యం ఉ.07-09
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** గృహ సౌఖ్యం. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**మిథునం:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ధన యోగం.

**సింహం:** శుభ వార్తలు వింటారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** తీర్థ యాత్రలు చేస్తారు. ధన వృద్ధి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సమస్యలు పరిష్కారమవుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. వ్యతిరేకతలున్నా ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రాజెక్టుల వారీగా కృష్ణానది జలాలు కేటాయించాలి

## ● కేంద్ర జల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం డిమాండ్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** ప్రాజెక్టులవారిగా కృష్ణానది జలాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. బచావత్ ట్రైబ్యునల్ ప్రాజెక్టులవారిగా జలాలు కేటాయింపుకు అనుమతించిందని తెలంగాణ ప్రభుత్వం ఎత్తిచూపింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 90టిఎంసిల జలాలను కేటాయించుతూ తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలుచేసి పిటిషన్‌పై తెలంగాణ తరుపున సీనియర్ న్యాయవాది సిఎస్ వైద్యనాథన్ శుక్రవారం వాదిస్తూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా న్యూఢిల్లీ కేంద్రజలసంఘం ముందు తెలంగాణ తరుపు న్యాయవాదులు కొత్త ట్రైబ్యునల్ ఏర్పాటు విఫలమైతే రాష్ట్రానికి కేటాయించిన నీటిని ప్రాజెక్టుల వారీగా సర్దుకోవడానికి తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వాలని వాదించారు. 2013లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సాంకేతిక సలహా మండలి శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి)కి మరియు ఆమోదం కోసం డిపిఆర్ సమర్పించిన ప్రాజెక్టుకు 30 టిఎంసి నీటిని కేటాయిం చింది. ప్రస్తుతం ఆ నీటిని పాలమూరు -రంగారెడ్డి కేటాయిస్తున్నట్లు కృష్ణా ట్రైబ్యునల్-2 జస్టిస్ బ్రిజేష్‌కుమార్ స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు తెలంగాణకు నీటి కేటాయింపులను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంకు చెందిన న్యాయవాదులు ప్రాజెక్టుకు నీటికేటాయింపులకు మద్దతుగా వాదనలు వినిపించారు. తెలంగాణకు ఉమ్మడిరాష్ట్రంలో ఉద్దేశ్యపూర్వకంగానే నీటిని కేటాయించ లేదని వాదించారు. కృష్ణా బెసిన్‌లోని జలాలను ప్రాజెక్టుల వారిగా కేటాయించాలని కోరారు. మైనర్ ఇరిగేషన్ కోసం కేటాయించిన 89 టిఎంసిలలో తెలంగాణ ఇప్పటికీ ఇంకా 45 టిఎంసిలు వాడుకోలేదని ఆయన వివరించారు. నిర్దిష్ట నీటి కేటాయింపులు లేకుండా కృష్ణానదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టారని తెలంగాణ ప్రభుత్వం ఎత్తిచూపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణానది జలాలలో కేటాయించిన 811 టిఎంసిలలో 70శాతం వాటా తెలంగాణకు రావాలని న్యాయవాదులు వాదించారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఫ్లోరైడ్ పీడిత కరువు పీడిత ప్రాంతాలు ఉండగా కృష్ణాబెసిన్‌కు సంబంధంలేని ప్రాంతాలకు ఎలా నీటిని మళ్లిస్తారని తెలంగాణ ప్రభుత్వం కీలక అంశంను తెరపైకి తెచ్చి ప్రశ్నించింది.

# ఇస్రో శాస్త్రవేత్తల స్ఫూర్తికి, చాతుర్యానికి వందనం

### ప్రధాని మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ, జులై 14:** చంద్రయాన్-3 ఎలాంటి ఆటంకాలు లేకుండా కక్ష్య లోకి ప్రవేశించడం పట్ల ప్రధాని నరేంద్రమోడీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలను మనస్ఫూర్తిగా అభి నందిస్తున్నట్లు తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన రంగం చరిత్రలో ఇది కొత్త అధ్యాయం అని అభివ ర్ణించారు. ప్రతి భారతీయుడి కలలు, ఆశయాలను ఉన్న తం చేసే ఘట్టం అని పేర్కొన్నారు. ఈ ఘనవిజయం మన శాస్త్రవేత్తల అంకితభావానికి నిదర్శనం అని ప్రధాని మోడీ కొనియాడారు. శాస్త్రవేత్తల స్ఫూర్తికి, చాతుర్యానికి వందనం చేస్తున్నానని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగంపై కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ కూడా హర్షం వ్యక్తం చేశారు. దేశానికి ఇది గర్వించదగినరోజు అని పేర్కొ న్నారు. చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వామ్యం అయ్యామని తెలిపారు. దేశ సాంకేతిక అభివృద్ధికి ఇది తార్కాణం అని వివరించారు. దేశం గర్వపడేలా చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# మంత్రి హారీశ్‌రావుతో రాజాసింగ్ భేటీ

### పార్టీ మారనున్నట్లు ప్రచారం

**హైదరాబాద్ (గోషామహల్), జులై 14, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజక వర్గం బిజెపి శాసన సభ్యుడు టి.రాజాసింగ్ ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఇంటికి వెళ్లి భేటీ కావడంతో రాజకీయాలల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ఎమ్మెల్యే టి.రాజాసింగ్ పార్టీ మారబోతున్నట్లు ప్రచారం జరగడంతో ఆయన స్పందించారు. తాను నియోజకవర్గంలోని ప్రజాసమస్యల పరిష్కార కోసమే మంత్రి టి.హారీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి రాజకీయ భవిష్యత్తుపై చర్చించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గం అభివృద్ధికి నిధుల కోసమే మంత్రిన్ని కలిసినట్లు తెలిపారు.గోషామహల్ నియోజక వర్గంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం కోసం ఆరోగ్యశాఖ మంత్రి టి.హారీశ్‌రావును కలిసి విన్నవించినట్లు తెలిపారు.తనపై విధించిన బిజెపి సస్పెషన్ ఎత్తివేసినా, ఎత్తివేయకపోయినా బిజెపి పార్టీలో ఉంటాన న్నారు. హిందూ దేశం కోసం తన పోరాటం కొనసాగుతూనే ఉంటుంద న్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులుగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఎడాముఖం, పెడముఖంగా ఉంటారని బిజెపి నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న సమయంలోనే టి.రాజాసింగ్‌పై సస్పెషన్ విధించినప్పటికీ బండి సంజయ్ పలుమార్లు రాజాసింగ్‌పై సస్పెషన్‌ను ఎత్తివేయాలని పలుసార్లు పార్టీ అధిష్ఠానానికి విన్నవించారు. ఐనప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఏకంగా బండి సంజయ్‌నే అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. రాజాసింగ్ మాత్రం బిజెపి పార్టీలోనే ఉంటాన న్నారు. మున్ముందు ఎమ్మెలే టి.రాజా సింగ్ రాజకీయ భవిష్యత్తు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచ్చి చూడాల్సిందే.

# 'వివేకా' కేసులో 'ఏ-8' అవినాష్

### మళ్లీ సమన్లు జారీచేసిన సిబిఐ

### అదనపు చార్జిషీటును పరిగణనలోకి తీసుకున్న కోర్టు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి శుక్రవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు గురు వారం నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన అదనపు ఛార్జిషీట్‌ను కోర్టు శుక్రవారం నాడు పరిగణలోకి తీసుకుంది. ఈ అదనపు ఛార్జిషీట్‌లో కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, వారి అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిల పేర్లను సిబిఐ చేర్చింది. ఇదే సమయంలో అవి నాష్ రెడ్డిని వివేకా హత్య కేసులో ఎ8గా సిబిఐ చేర్చింది. దీనికి సంబంధించి అవినాష్ రెడ్డికి శుక్రవారం నాడు సిబిఐ అధికారులు సమన్లు జారీ చేశారు. ఆగస్టు 14వ తేదీన సిబిఐ కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. మరోవైపు వివేకా హత్య కేసు విచారణ శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టులో జరిగింది.

ఈ సందర్బంగా వివేకా హత్య కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీలుగా వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశ ంకర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ్ కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టులో హాజరు పరిచారు. కోర్టు విచారణ తరువాత వీరిని తిరిగి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో అప్రూవర్‌గా వున్న దస్తగిరి మాత్రం విచారణకు హాజరు కాలేదు. అతను అబ్సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఈ కేసులో సిబిఐ అధికారులు మూడవ ఛార్జిషీట్ దాఖలు చేయడం తె లిసిందే. ఇందులో ఎ9గా ప్రకాష్, ఎ10గా కృష్ణా రెడ్డిలను అనుమానితులుగా చేర్చడం విదితమే. అయితే సాంకేతిక కారణాల వల్ల దీనిని సిబిఐ కోర్టు న్యాయమూర్తి వెనక్కు పంపారు. న్యాయమూర్తి పేర్కొన్న అంశాలను సరిదిద్దిన సిబిఐ అధికారులు శుక్రవారం నాడు దీనిని తిరిగి కోర్టుకు సమర్పించారు. కాగా వివేకా హత్య కేసు వి చారణ గడువు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జూన్ 30వ తేదీనే ముగియడంతో దీనిపై సిబిఐ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది,

# ఇస్రో ఛైర్మన్, సాంకేతిక సిబ్బందికి సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్వీఎం3-ఎం4 చంద్ర యాన్-3ను ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్,శాస్త్రవేత్తలు,ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగంలో మొదటి దశ విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం.. కీలక మైలురాయిని దాటిందని సిఎం అన్నారు.

### చంద్రయాన్-3 ఇస్రో శాస్త్రవేత్తలకు రేవంత్ అభినంధనలు

చంద్రయాన్-3 విజయవంతగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలి పారు. భారతదేశ శాస్త్రవేత్తల కృషికి పట్టుదలకు అంకితభావానికి ఇది నిదర్శ నం అని ఆయన కొనియాడారు. దేశకీర్తి ప్రపంచంలో మారోసారి వెలిగి పోయిందని ఆయన అన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని ఇస్రో సొంతం చేసుకోవాలని ఆయన కోరారు.

# కర్ణాటక బస్సును ఢీకొన్న కారు

### ఒకరి మృతి, మరొకరికి గాయాలు

**న్యాల్‌కల్, జులై 14, ప్రభాతవార్త:** ఎదురుగా వస్తున్న కర్ణాటక ఆర్టీసి బస్సు ను కారు ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ అక్కడికి అక్కడే మృతి చెందగా మారో వ్యక్తి తీవ్ర గాయాలకు గురైన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని గణేష్‌పూర్ గ్రామ శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డుపై చోటు చేసుకుంది.



బస్సును ఢీకొన్న కారు నుజ్జునుజ్జయిన దృశ్యం

ఎస్ఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కర్ణాటకలోని బీదర పట్టణం నుంచి హైద్రాబాద్ వైపు (కెఎ 38 ఎఫ్ 1237) వెళుతుండగా పోలీసు ఠాణా పరిధిలోని గణేష్‌పూర్ గ్రామ శివారులో జహీరాబాద్ నుంచి బీదర్ వైపు వెళుతున్న ఆల్టో కారు (ఎపి09 సిఎల్ 5468) రాంగ్ రూట్‌లో వచ్చి బస్సుకు కుడి వైపున బలంగా ఢీకొంద న్నారు. ప్రమాదంలో కారు డ్రైవర్ అదిలాబాద్ జిల్లా అంగారాజ్‌పల్లి రెడ్డి కాలనీకి చెందిన సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (39) అక్కడికి అక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్‌రావు తీవ్ర గాయాలకు లోనయ్యాడన్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బస్సు కండక్టర్ మేతరి శివాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.

# సహకార విద్యుత్ సరఫరా సంస్థలో 40 మంది బదలీ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిరిసిల్లా సహకార విద్యుత్ సరఫరా సంస్థ (సెస్)లో బదిలీలు జరుగుతున్నాయి. సంస్థలో పనిచేస్తున్న వారిలో ఇప్పటి వరకూ 40 మందిని బదిలీ చేశారు. ఏళ్లతరబడి ఒకే చోట పాతుకుపోయిన అధికారులు, ఉద్యోగులను బదిలీ చేస్తున్నారు. ఇప్పటి వరకూ బదిలీ చేసిన వారిలో 6 గురు ఏఏవోలు, 14 మంది ఏఈఈలు, 4 గురు జేఏవోలు, 3 ఎస్ఏలు, పదోన్నతిపై మరో ఇద్దరు ఎస్ఏలు, 3 జేఏవోలు, 6 గురు జేఏలు ఉన్నారు. అలాగే ఒకరికి హెల్ఫర్ నుండిఏఎల్ఎంగా, మరొకరు ఏఎల్ఎం నుండి లైన్‌మెన్‌గా పదోన్నతిపై బదిలీ చేశారు. కాగా సిరిసిల్ల జిల్లాలో సహకార విద్యుత్ సరఫరా సంస్థ పరిధిలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, మరో 13 మండలాలు, 255 గ్రామాలు ఉన్నాయి. ఈ సహకార విద్యుత్ సరఫరా సంస్థలో మొత్తం 367 మంది ఉద్యోగులు ఉండగా, వీరిలో చాలా మంది 10 ఏళ్లకు పైబడి ఒకే బదిలీలు లేకుండా ఒకే చోట పనిచేస్తున్నారు. గత కొంత కాలంలో విద్యుత్ సరఫరా సంస్థలో కొందరు ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే విద్యుత్ మెటీరియల్స్ పంపిణీలో అవకతవకలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే 40 మందిని బదిలీ చేసినట్లు తెలియవచ్చింది. త్వరలో మరి కొందరిని బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు చెబుతున్నాయి.

# నేటి ఉదయం 8.30 గంటలకు బిఎస్ రావు అంతిమయాత్ర

**హైదరాబాద్, జులై 14,ప్రభాతవార్త:** భారత విద్యారంగ దిగ్గజం శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు గురువారం హైదరాబాద్‌లో హార్ట్ అటాక్‌తో కన్ను మూయటం యావత్ విద్యాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. అదే రోజు ఆయన పార్థివ దేహాన్ని విజయవాడ తాడిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్‌కు తరలించి సందర్శనార్థం ఉంచారు. ఆ మహోన్నత వ్యక్తికి నివాళులు అర్పించ డానికి రాజకీయ ప్రముఖులు, విద్యా, వ్యాపారవేత్తలతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు అశేష ప్రజానీకం తాడిగడప విచ్చేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. ఈ రోజు అమెరికా నుంచి ఆయన చిన్న కుమార్తె సీమ విజయవాడ చేరుకోవడంతో ఆయన అంతిమయాత్రను శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఈ అంతిమ యాత్ర విజయవాడ తాగిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్ నుంచి ప్రారంభమై ఈడుపుగల్లులోని వ్యవసాయక్షేత్రం వరకు కొనసాగుతుందనీ.. అక్కడే అంతిమ సంస్కారాలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# వర్షాలతో 8 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఇప్పటికే ఒక మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని హైదరా బాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 8 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఆసిఫాబాద్, ములుగు, జనగామ్, హన్మకొండ, భూపాల పల్లి, మహబూబాబ్ బాద్, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.

# వివిధ విభాగాల్లో తెలంగాణ డిస్కంలకు గ్రేడ్లు

### విడుదల చేసిన కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** ఆర్థిక పరిస్థితి, నిర్వహణ, వ్యాపారం, వినియోగదారులకు అందించే సేవల విషయంలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలకు బి గ్రేడ్ లభించింది. ఈ మేరకు వీటికి సంబంధించి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ గ్రేడ్‌లను ప్రకటించింది. 202021 వార్షిక సంవత్సరానికి గ్రేడింగ్‌ను విడుదల చేసింది. ఆర్థిక విభాగంలో ఏటీ అండ్ సీ నష్టాలతో పాటు, బిల్లింగ్, కలెక్షన్ల సామర్థ్యం, ఆదాయానికి, అవసరాలకు మధ్య అంతరం వంటి అంశాల ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చింఇ. ఇందులో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్), దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)కు డీ గ్రేడ్ లభించింది. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, పంపిణీలో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్య శాతం, విద్యుత్ చౌర్యం తదితర అంశాలపై ఆపరేషన్ విభాగంలో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలకు ఏ గ్రేడ్ లభించింది. అలాగే వినియోగదారులకు బిల్లులు అందించడం, డిజిటల్ విధానంలో చెల్లింపులు చేసే పద్ధతి వంటి అంశాల ఆధారంగా బిజినెస్ ప్రాసెస్ విభాగంలో గ్రేడింగ్‌లు ఇవ్వగా, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు బీ ప్లస్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు ఏ గ్రేడ్ లభించాయి. ఇక కాల్ సెంటర్ నిర్వహణ, వినియోగదారుల ఫిర్యాదులపై స్పందన తదితర అంశాలకు సంబంధించి వినియోగదారుల సేవలపై ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు బీ కేటగిరి, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు బీ ప్లస్ గ్రేడ్ వచ్చింది.

# పాలమూరు ప్రజాభేరిలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### బిఆర్ఎస్, బిజెపి నుంచి వలసలు వచ్చే అవకాశం

**హైదరబాద్ జులై 14, ప్రభాతవార్త:** పాలమూరు ప్రజాభేరి బహిరంగసభ కాంగ్రెస్‌లోకి వలసవచ్చే పక్షులను అక్కున చేర్చుకొనేందుకు వేదికగా మారబోతుంది. ఈనెల 20న కొల్లాపూర్ వేదికగా పాలమూరు ప్రజాభేరి బహిరంగసభ జరుగబోతున్నది. బిఆర్ఎస్, బిజెపి నుంచి కీలకనేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు వరసబెట్ట నిలుస్తారని ప్రచారం ఊపందుకుంది.ఖమ్మం జిల్లాలో జరిగిన బహిరంగసభలో రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివవాసరెడ్డితో సహా ఖమ్మం జిల్లాకు చెందిన కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక కొల్లాపూర్‌లో జరిగే భారీ బహిరంగసభలో కూడా అదే తంతు జరుగబోతున్నది. బిఆర్ఎస్ బహి ష్కృత నేత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. వీరితోపాటు అనేక మంది ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారనే ప్రచారం ఇపుడు తెలంగాణలో రాజకీయవాతార్ణంను వేడెక్కిస్తున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ బిజెపి నుంచి ఒకరు చేరుతారనే ప్రచారం జరుగుతుంది. దేవరకద్రనుంచి బిజెపి నేత చేరుతారనే ప్రచారంజరగుతుంది. జడ్చర్ల నుంచి ఒకరు బిజెపి నుంచి రానున్నారు, జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత బిఆర్ఎస్ వీడనున్నారని ప్రచారంజరుగుతుంది. వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి వ్యతిరేకులు బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరుతారు. కల్వకుంర్తిఅచ్చంపేట నుంచికీలక నేతలు బిఆర్ఎస్ నుంచి వలసరానున్నారని ప్రచారం జరుగుతోంది.

# రికార్డు స్థాయిలో పసుపు ధర

### క్వింటాలు రూ.10,116కు కొనుగోలు

**హైదరబాద్ జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో పసుపు ధరలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సీజనులోనే పసుపునకు రికార్డు స్థాయి ధర లభించింది. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో క్వింటాలుకు 10,116 రూపాయల చొప్పున కొనుగోలు జరిగింది. నిజామాబాద్ జిల్లా అంకాపూర్ గ్రామానికి చెందిన మధుసూధన్‌రెడ్డి అనే రైతు వ్యవసాయ మార్కెట్‌కు 38 క్వింటాళ్ల పసుపు పంటను తీసుకువచ్చారు. అక్కడి వ్యాపారులు పసుపు కొమ్ములకు క్వింటాలుకు 10,116 రూపాయలు చొప్పున ధర చెల్లించి కొనుగోలు చేశారు. కాగా ఇదే రైతు తీసుకొచ్చిన మండ అనే మరో రకానికి చెందిన పసుపు కొమ్ములకు క్వింటాలు 9,211 రూపాయలు లభించింది. ఈ సీజనులో పసుపు కొమ్ముల గరిష్ట ధర క్వింటాలుకు 7,800 రూపాయల లోపే ధర పలికింది. ఇప్పుడు 10,116 రూపాయల చొప్పున ధర పలకడం విశేషం.

# రైలు ప్రయాణికుల సౌకర్యార్థం 'తేజో భారత్' బ్యాటరీ వాహనం



సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనాన్ని ప్రారంభిస్తున్న దక్షిణ మధ్య రైల్వే డి.ఆర్.ఎం. అభయ్ కుమార్ గుప్త, రాగ్నాయి యాడ్స్ డైరెక్టర్ పవన్ తదితరులు

### ● డి.ఆర్.ఎం. అభయ్‌కుమార్‌గుప్త

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జులై 14, ప్రభాతవార్త:** రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఒక ఫ్లాట్‌ఫారం నుంచి మరో ఫ్లాట్ ఫారంకు వెళ్లేందుకు సులువుగా బ్యాటరీ వెహికిల్ సహాయంతో ప్రయాణికులను, వారి లగేజ్‌లను తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన వాహనం ఎంతగానో ఉపయోగ పడుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డి.ఆర్.ఎం. అభయ్ కుమార్‌గుప్త తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తేజో భారత్ కార్ట్స్ పేరుతో ఏర్పాటు చేసిన బగ్గీ సర్వీస్ (బ్యాటరీ )వెహికిల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైళ్లలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు, వివిధ ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు వారి లగేజ్‌లను అతి తక్కువ ఖర్చుతో సురక్షితంగా గమ్య స్థానానికి వెళ్లే తేజో భారత్ వాహనం ఎంతో ఉపయోగ కరంగా ఉందన్నారు. రైల్వే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కొక్క ప్రయాణికుడికి 50 రూపాయలు రుసులు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఆర్.ఎం.రాజీవ్ కుమార్, రాగ్నాయి యాడ్ స డైరెక్టర్ పవన్ కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# కియా ఇండియాకు ఎపి సిఎం జగన్ అభినందన

కియా ఇండియా గత నాలుగేళ్ళలో 10లక్షల కార్లను ఉత్పత్తి చేయడంపై సీఎం జగన్ అభినందనలు తెలిపారు.స్వల్ప కాలంలోనే మిలియన్ కార్లను ఉత్పత్తి చేయడం ద్వారా కియా ఇండియా చరిత్ర సృష్టించిందన్నారు.ఇందుకు కియా ఇండియాకు హృదయ పూర్వక అభినందలంటూ ఆయన ట్విట్ చేసారు.ఏపీ ఆటో మొబైల్‌రంగం పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానమని ఈ మైలురాయి చాటి చెప్పిందని పేర్కొన్నార, ఈ రికార్డు ద్వారా పెట్టుబడులకు తగినట్లు ఆయా పరిశ్ర మలకు పుష్కల వనరులన్న రాష్ట్రమని మరోసారి రుజువైందన్నారు.భవిష్యత్తులో కియా ఇండియా మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

# విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లు

### జాతీయ విద్యుత్ ప్రణాళికకు రూపకల్పన
### అదనంగా 3.78 మిలియన్ల ఉత్పత్తి
### ఇప్పటికే వివిధ దశలో పలు ప్రాజెక్టులు
### సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రతిపాదన

**హైదరబాద్ జులై 14, ప్రభాతవార్త:** విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి 2032 నాటికి భారత దేశంలోని విద్యుత్ ఉత్పత్తి రంగానికి 33 లక్షల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. ఇదే సమయంలో అదనంగా 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) తాజాగా 2022-32 కాలానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఇపి)ను రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. ఇదే సమయంలో 115.48 వేల మంది సాంకేతిక సిబ్బంది, 35.49 వేల మంది నాన్ టెక్నికల్ సిబ్బందతో కలిపి మొత్తం దాదాపు 151 వేల మంది మానవ శక్తి అవసరం అని అంచనా వేయబడింది. జాతీయ విద్యుత్ ప్రకణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగావాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల (9,732 మెగావాట్లు)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా వేయబడింది. అలాగే చిన్న జల, గాలి (అన్‌షోర్), ఆఫ్‌సోర్, బయోగ్యాస్, పంపు నిల్వ ప్లాంటు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని సూచించింది. వీటన్నింటికీ గాను 33,60,594 కోట్ల రూపాయల చొప్పున నిధులు అవసరం అవుతాయని వెల్లడించింది. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకంతో పాటు, వారికి శిక్షణ కీలకమని జాతీయ విద్యుత్ ప్రణాళికల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ స్పష్టం చేసింది. కాగా దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూ వస్తోంది. విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం గరిష్ట డిమాండ్ కంటే రెట్టింపు స్థాయికి చేరుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే కావడం విశేషం. ఈ నేపథ్యంలో భరత్ పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి చేరింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం దేశంలో ఇప్పుడు వాస్తవంగా ఇంధన కొరతకు ఆస్కారం లేకుండా ఉత్పత్తి సమర్థ్యం పెరుగుదల చోటు చేసుకుంది. డిమాండ్ కంటే ఉత్పత్తి పెరగడం వల్ల విద్యుత్ మిగులు ఏర్పడింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశం నుండి 2.4 బిలియన్ యూనిట్లను ఎగుమతి చేసింది. మరోపక్క దేశంలో దాదాపు 27 గిగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదక శక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియాశీల నిర్మాణ దశలో ఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030 నాటికి 100 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా. దీనికి తగినట్లుగా సౌర ఘటాల తయారీ సామర్థ్యం కూడా 55 గిగావాట్లగా ఉంటుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

# 17న శ్రీవారి ఆలయంలో 'ఆణివార ఆస్థానం'

### సాయంత్రం పుష్పపల్లకి, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం' ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహి స్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగా రువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశ స్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సే నులవారిని, ఉత్స వమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు,ఉత్స వమూర్తులకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేస్తారు.

వార్త

మూర్ఖుని హృదయం అతని నోట్లో ఉంటుంది. వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్


# కాగితాల్లోనే గ్రామస్వరాజ్యం!

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు పాలకులకు చేతులు రావడం లేదు. 23వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించడంలో గత మూడు దశాబ్దాలుగా జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనం. రాజ్యాంగంలోని 11 షెడ్యూల్డ్ అనుసరించి 29 రకాల విధులను స్థానిక సంస్థలకు బదలీ చేయాల్సి ఉండగా నేటికీ పూర్తికాలేదు. నిధులు, విధులు అనేది స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డారనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, విధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు చివరకు ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేర్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థనుమరింత పటిష్టంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పాలకులు పదేపదే చెప్పుకున్నారు. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం గూర్చి స్పష్టమైన సిఫారసులు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారనే చెప్పొచ్చు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే పంచాతీయరాజ్ వ్యవస్థను బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. దాదాపు రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. ఆ గ్రామ సభల నిర్ణయాలనే అమలుచేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో భారత్‌లో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. ఆ తర్వాత మొదటి పంచవర్షప్రణాళిక నుండి ఎన్నో కమిటీలు, అధ్యయనాలు జరిగాయి. అన్ని కమిటీలు గ్రామ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు, స్వేచ్ఛ స్థానికసంస్థలకు ఉండాలని అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకు మొదట రాజస్థాన్ ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం తీసుకొచ్చారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు అని కొత్త పదం సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు ఉండగా వీరు ఎవరికి ప్రాధాన్యత వహిస్తారో, అసలువారు ఏం చేయాలో ప్రజలకే కాదు ఇప్పటికీ వారికి కూడా తెలియకుండాపోయింది. ఇన్ని చట్టాలు, సవరణలు వస్తున్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలను పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో అసలు సర్పంచ్‌ల ఉనికికూడా ప్రశ్నార్థకంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక పథకాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే ఇప్పుడు కొత్తగానిధులు విడుదల చేయకుండానే పనులు పూర్తి చేయాలని ఒత్తిడిలు పెంచారు. ఒత్తిడులు తట్టుకోలేక అప్పుతెచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచుల్లో కొందరు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. నిధులు సమకూర్చుకునేందుకు వనరులు ఏర్పాటు చేయడంతోపాటు సంపూర్ణ అధికారాలతో స్వతంత్రంగా వ్యవహరించే రీతిలో చట్టాన్ని అమలు చేసి నప్పుడే గాంధీజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

> మతానికి సామాజిక చట్టాలను శాసించే అధికారం లేదు. మతం తన పరిధిని అతిక్రమించకూడదు.
>
> స్వామి వివేకానంద



> సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.
>
> ఎమర్సన్



## ప్రజావాక్కు



### చర్యలేవి?

తాజాగా రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి చేపట్టిన పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపైపలుఅవినీతి ఆరోపణలుచేశారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన బిజెపి జాతీయఅధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రపాలనలో భారీ అవినీతి చోటు చేసుకుంటున్న వైనాలు నిత్యం దినపత్రికల్లో కూడా వస్తున్నాయి. అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని ప్రధానమంత్రి తరుచూ పలు వేదికలపై నుంచి గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరికేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపివారు తాము చేస్తున్న ఆరోపణలపై కేంద్రదర్యాప్తు సంస్థల చేత విచారణ జరిపించవచ్చు కదా? అదివారి బాధ్యత కూడా! కేంద్రం వివిధ గ్రాంట్ల కిందఇస్తున్ననిధులను కూడా రాష్ట్రప్రభుత్వం దారి మళ్లిస్తున్నా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదు. స్థూలంగా ప్రజలకు అర్థమవుతున్నదేమంటే కేంద్ర పెద్దల ఆశీస్సులతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆడింది ఆట పాటింది పాటగా పాలన సాగుతోంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సంక్షేమ తాయిలాలు

ఎన్నికలు వచ్చిన ప్రతీసారి అన్ని పార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది. మౌలిక సదుపాయాలవల్ల దీర్ఘకాలిక అభివృద్ధిజరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు,కర్నూలు

### ఫోన్‌పే చెల్లింపులు

ప్రజలు ఫోన్‌పే ద్వారా కేవలం వ్యాపార రంగంలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వ చెల్లింపులకు కూడా బిల్లులు చెల్లించడం, ఫీజులు చెల్లించడం, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్‌వంటి అన్ని ప్రభుత్వం కార్యక్రమాలలో ఈ విధానం పెట్టాలి. బస్ టికెట్ కోసం ఫోన్‌పే విధానం ఉండాలి. విద్యవైద్యసంస్థలలో కూడా ఉండాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇన్ని సమాంతర వ్యవస్థలు అవసరమా?

ప్రజల వద్దకే పాలనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని పాలకులు చెబుతున్నారు. అలాగే పట్టణాల్లో, నగరాల్లో కూడా వార్డ్ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులో ఉండగా ఇంకా వలంటీర్ల అవసరం ఏముంది? వృద్ధుల పెన్షన్ చెల్లింపు గ్రామసచివాలయం దగ్గర నిర్వహించవచ్చు. ఇంతకన్నా వలంటీర్లు అందిస్తున్న సేవలు ఏమున్నాయి?ఏదైనాఉంటే అదిసచివాలయ సిబ్బంది చేయొచ్చు కదా. అంతగా అవసరం అనుకుంటే ఒక సచివాలయానికి ఒక వలంటీర్‌ను నియమిస్తే సరిపోతుంది?ఈవలంటీర్లు ప్రభుత్వానికి అదనపుభారమే కాకుండా అసలు వారు ఎవరికీ జవాబుదారీ కాదు. వారిలో కొన్ని అసాంఘిక శక్తులు చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. వారిని రాజకీయ అవసరాలకు వాడుకుందామనుకోవడం సరికాదు. వలం టీర్లకు ఇచ్చేవేతనంతో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తే పేదకుటుంబాల వారి పిల్లలకునాణ్యమైన విద్య బోధించవచ్చు.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

తరుచుగా జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అత్యవసర పనులపై సుదూరప్రాంతాలకు వెళ్లే వారు ప్రాణాలకు తెగించి జనరల్‌బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల ఒడిశాలోని బాలాసోర్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి, భువనగిరి సమీపంలో ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు చెలరేగడానికి, భద్రతాలోపానికి తోడు మానవ తప్పిదాలే కారణం అంటూ నిపుణుల కమిటీ తేల్చింది. రెండూ ఎక్స్‌ప్రెస్‌రైళ్లే. రెండింటిలో కూడా రైల్వేభద్రత సెస్‌ను వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగాఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయోలేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అంతిమతీర్పు ఇచ్చేది ప్రజలే

గుజరాత్‌రాష్ట్రం మోడీ,షాల స్వస్థలం. అక్కడి ప్రజలేకాదు పోలీసు విభాగం, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం మొత్తం అంతా వారిద్దరి చేతుల్లోనే ఉంటుంది. పనిచేసే వారందరు వారి మనుషులే ఉంటారు. వీరిని అభిమానించే వారేఉంటారు. మోడీ, షాలు చెప్పినట్లే చేస్తారు. గుజరాత్ హైకోర్టులో రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పు వస్తుందని ఏఒక్కరుఅనుకోరు. ఈ తీర్పు ముందు ఊహించినదే.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధరల జోరుతో బతుకు బేజారు!

ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటివారే ప్రజానాయకులు అవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం.

దామెర్ల సాయిబాబ

'దగ్గరకు వస్తే చస్తావ్, లేస్తే బతకవు' అంటూ దారినపోయేవారందరిని బెదిరిస్తూ వెనకటికి ఒకాయన కాలం గడుపుకునేవారట. ఒకనాడు ఒకవ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకువెళ్లి లేచి నిలబడు, ఏం చేస్తావో చేయి అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లు లేవట. ఆ విషయం అందరికి తెలిసిపోవడంతో తమను ఇంతకాలం ఊరికే అలా బెదిరించాడని, దీంతో తమ భయమంతా ఒట్టి భ్రమే అనితేలిపోయింది. ఆ తర్వాత ఆయన మాటను కానీ, ఆయనను కానీ పట్టించుకునేవారే లేకుండాపోయారు అలావుంది పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మాచట్టాన్ని ప్రయోగించి కటకటాల్లోకి పంపుతాం అంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలక పెద్దలను చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పుడే కాదు అధికారంలో ఏపార్టీ ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడే సందర్భాలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలో గతంలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ ఆనాడు నల్లబజారుదారుల గుండెల్లో నిద్రపోయేవాడు. ఆయన పేరుచెబితే చాలు బ్లాక్‌మార్కెటీర్లు గడగడలాడేవారు. చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలపొడిని ఒక బడావ్యాపారి అప్పట్లో బ్లాక్‌చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా రేటు పెంచి అమ్ముకుంటుంటే జాయింట్ కలెక్టర్ స్వయంగా సిబ్బందితో రైడ్ చేసి పట్టుకోవడమే కాదు పాలడబ్బాలు ఆ బడావ్యాపారి నెత్తిన పెట్టించిన్యాయస్థానం వరకు నడిపించుకు తీసుకువెళ్లారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో రాష్ట్రవ్యాప్తంగా కూడా జరిగాయి. వాటి గురించి కథలుకథలుగా చెప్పుకునేవారు. నల్లబజారుదారుల గుండెల్లో కొందరు అధికారులు నిద్రపోయేవారు. అలాంటి అధికారుల పేర్లు చెబితేనే బ్లాక్‌మార్కెటరీలు వణికిపోయేవారు. ప్రస్తుతం అలాంటి అధికారులు లేరని కాదు. కానీ వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదు. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం,తమ సిఫార్సులకు, ఒత్తిళ్లకు లొంగని సమర్థులను బదలీవేటుతో శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారు. ఈనల్లబజారు వ్యాపారులు కూడా తమకు అడ్డువచ్చే అధికారులను బదలీచేయించి తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉండే ఇష్టులైన వారికి పోస్టింగ్‌లు చేయించుకోగలుగుతున్నారు. రాజకీయ సిఫారసులు లేకుండా పోస్టింగ్‌లు రాని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా ప్రస్తుతం తారాస్థాయికి చేరిపోయిందనే చెప్పొచ్చు. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలే తప్పఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరుపెద్దలు, మరికొందరు అక్రమవ్యాపారులతో మమేకంకావడమే. వారి అండదండలతో ఈ అక్రమవ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యులపేరుతో వ్యాపారాలుచేస్తున్నవారు కూడాఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బే సంపాదన ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయనాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీంతో ఎన్ని కేకలు

**ఒక్క మాట**

పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ఇదో ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. సరుకులు రహస్యంగా నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచడం పరిపాటిగా వస్తున్నది. రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులు అందరూ తమ ఉత్పత్తులను అమ్ముకున్న తర్వాత గోదాములకు చేర్చుకున్న పిదపనే ఈ ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించు కోగలిగితే అంతగా ధరలు పెంచుకోవచ్చనే వ్యూహంతో పావులు కదుపుతున్నారు. బియ్యం, నూనెలు, కందిపప్పు, పెసర లాంటి పప్పుదినుసులు రైతులవద్ద సేకరించిన ధరలకు వినియోగదారులకు విక్రయించిన ధరలకు తేడాను పరిశీలిస్తే ఒక్క యేడాదిలోనే వేలాది కోట్లరూపా యలు ఉంటున్నది. ఈ విషయం పాలకులకు కూడా తెలియందికాదు. అప్పుడప్పుడు ప్రజలకోసం వ్యాపారస్తులను హెచ్చరిస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప మరేమీకాదు. ఆ లాబీ పవర్ అలాంటిది. ప్రస్తుతం కనీవిని ఎరుగనిరీతిలో పెరిగిన టమోటధరను పరిశీలిస్తే ఎన్నోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో టమోట వంద నుండి రెండు వందల రూపాయలకుపైగా అమ్ముకుంటున్నా వాస్తవంగా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధర నలభై రూపాయలు మించి ఉండడం లేదు. ఉల్లిధరను తీసుకోండి ప్రపంచవ్యాప్తంగా కన్నీరు పెట్టిస్తున్నది. కానీ మనదేశంలో పండించిన పంటకు ధరలేక మహారాష్ట్రలో రైతులు రోడ్లపై పారబోస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లివ్యాపార కేంద్రంగా పేరున్న నాసిక్ ప్రాంతంలో కిలో ధర రూపాయినుండి మూడు రూపాయలవరకు పలుకుతుంది. సోలాపూర్‌లో రాజేంద్రచౌహాన్ అనే రైతు 512కిలోల ఉల్లిని మార్కెట్‌లో విక్రయించగా ఆయనచేతికి కేవలం రెండు రూపాయల నలభై తొమ్మిది పైసలుమాత్రమే వచ్చాయి. రవాణా, కూలీ, తూకం వేసిన ఖర్చులు,మార్కెట్ కమిషన్‌లు పోను ఆయనకు పదిహేను రోజుల తర్వాత చెల్లించే విధంగా ఆ వ్యాపారి రెండు రూపాయలకు చెక్ ఇచ్చాడు. ఇదొక ఉదాహరణ మాత్రమే. ప్రతిపంట విషయంలోనూ ఇదేపరిస్థితి. బియ్యాన్నే తీసుకోండి తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరిపంట అదనంగా సాగు అవడం, దిగుబడులు కూడా అలాగే వచ్చాయి. ఇప్పుడు బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వాస్తవంగా చూస్తే ఇటు ధరలను అదుపు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించి, మరొకపక్క పేదబడుగు వర్గాలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించే రేషనింగ్ పద్ధతిని మన పెద్దలు ఏనాడో ప్రవేశపెట్టారు. 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటుచేశారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు ఆ రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా కొంత శాతంవిధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరకు 'లెవీ'గా ఇవ్వాల్సిదింగా నిబంధన విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచేందుకు, ఇంకొకపక్క పేద, బడుగు,బలహీనవర్గాలకు సబ్సిడీ కింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటి వారే ప్రజానాయకులవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం. ●

# స్వయంకృతాపరాధాలే వైపరీత్యాలకు మూలం

పిట్టల రవిబాబు

అక్రమ కట్టడాలను ప్రకృతి ఎప్పుడూ ఉపేక్షించదు. ఖచ్చితంగా ఏదో ఒక రోజు శాసిస్తూనే ఉంటుంది. గుణపాఠం చెబుతూనే ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు, సిక్కిం వరదలు, ఉత్తరాఖండ్ వరదలు, మునుపటి హైదరాబాద్ వరదల తాకిడికి జరిగిన దుష్పరిణామాలు ఒక ఉదాహరణ. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు జూన్ 24 నుండి ఇప్పటివరకు దాదాపుగా 50కిపైగా కొండచరియలు విరిగిపడ్డాయి. 30కిపైగా అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి. అదే విధంగా కుండపోత వర్షాలు,100కుపైగా మానవ నష్టం అదేవిధంగా పెంపుడుజంతువులు అటవీ జంతువులు నీటిలో ప్రాణాలు వదిలాయి. అనేక కోట్లరూపాయల ఆస్తి నష్టంజరిగింది. ఇది గతకొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కూడా జరుగుతున్న ప్రకృతి ప్రళయ విలయతాండవం. ప్రకృతికి విరుద్ధంగా తీసుకునే మానవ చర్యలే ఈ ప్రకృతి వికృత వైపరీత్యాలకు కారణం. మానవ స్వయం కృతాపరాధం వల్ల జీవ మనుగడను మానవ మనుగడను ఏదో ఒక రూపంలో ప్రకృతి శాసిస్తూనే ఉంటుంది. ఉత్తరభారతదేశం, దక్షిణభారతదేశం, అమెరికాలే అనేకాదు ప్రపంచవ్యాప్తంగా వరదలకు కారణం మానవుని స్వార్థపూరిత ప్రకృతి వ్యతిరేక కార్యకలాపాలే అందుకు ఆ అక్రమ కట్టడ నిర్మాణాలు వరదల ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయిన వైన్యం. ప్రకృతి ధర్మానికి మానవుడు వ్యతిరేకంగా వెళ్లినట్లయితే ఏ రకమైన సమస్యలను ఎదుర్కొంటాడో అరుణాచల్‌ప్రదేశ్ ఒక మంచి ఉదాహరణ. ప్రకృతి తన ధర్మాన్ని పాటిస్తూ ఈ భూమి మీద ఉన్న సమస్త




జీవరాశులను సమానంగా జీవించేలాతన విధులను నిర్వర్తిస్తుంది. ఈ ప్రకృతి ధర్మాలను లెక్క చేయకుండా మానవుడుమధ్యలో ప్రవేశించి ఆ ధర్మాలను కాలరాస్తూ ప్రకృతికి వ్యతిరేకంగా తనకు అనుకూలమైన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాడు. ఈ తరుణంలో ప్రకృతికి మానవునికి మధ్య అనేక సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఆ సమస్యలకు మానవుడు కారణమై మిగతా జీవులను కూడా కోల్పోయే పరిస్థితులను కల్పిస్తున్నాడు. తమ ధర్మాన్ని మళ్లీ నిలబెట్టుకునేందుకు తమ ధర్మాన్ని కొనసాగించేందుకు ప్రకృతి, పర్యావరణం సమతుల్యం చేసుకోవడానికి చర్యలను చేపట్టుకుంది. అందులోని భాగమే ఈ రకమైన మార్పులనే ప్రకృతి వైపరీత్యాలుగా మనం భావించాలి. ఈ వరదలు రావడానికి ముఖ్యకారణం అడవుల నరికివేత. రెండో కారణంమానవ అక్రమ అశాస్త్రీయ నిర్మాణాలు. నీటికి సరైన దారిని వదలకుండా చేపట్టే ఇళ్లనిర్మాణాలు వరదలకు ఆ తర్వాత ఇల్లు కొట్టుకుపోవడానికి కారణాలు. వాతావరణ మార్పులతో వచ్చే అతివృష్టి వర్షపాతం. స్వార్థపూరిత మానవాపరాధకృతం మార్పుచెందిన వాతావరణంతో వచ్చిన అధికవర్షపాతం అదే కుంభవృష్టి. ఓవైపు భూమిపైన వాతావరణ మార్పులవల్లవచ్చిన అకాల కుంభవృష్టి. ఇప్పటికైనా మనుషులు గుణఫాఠం తెచ్చుకొని తమ ఉనికికోల్పోకుండా ప్రకృతికి విరుద్ధంగా నడవకుండా ప్రకృతికి సయోధ్యగా ప్రకృతి నీడలో శరణుగాబతకాలని లేదంటే మేధావినని అన్నినాకే తెలుసుఅని విర్రవీగితే ఇలాంటి పర్యవసానాలను చవిచూడకతప్పదు. ఈ రకమైన ప్రకృతివైపరీత్యాలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా చూస్తూనే ఉన్నాం. దీనికి మానవ స్వయం కృతాపరాధమే కారణం. ప్రకృతి రక్షణకులోబడి మానవ కార్యకలాపాలు జరగాలని, ఇకమనుంచి అయినా వాటిని దృష్టిలో పెట్టుకుని ముందుకు అడుగులు వేయాల్సి ఉంటుంది. ●

# వలంటీర్ వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఉందా?

ముత్తిరెడ్డి రవికృష్ణ

నాలుగేళ్లుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై ఇప్పుడు సర్వత్రా చర్చ కొనసాగుతుంది. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాంతర రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి యాభై కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి పౌరసేవల వరకూ బాధ్యతలను వారికి అప్పగించారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులను సైతం నిమిత్తమాత్రులుగా మార్చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుండడంతో అదో పవర్ ఫుల్ వ్యవస్థగా మారిపోయింది. అందుకే వ్యవస్థలను ప్రశ్నించడానికి ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. ఇటువంటి సమయంలో ఈ తేనెతుట్టను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కదిలించారు. రెండో విడత వారాహి విజయయాత్ర మొదలు పెట్టిన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎపిలో మానవ అక్రమ రవాణాకు వలంటీర్లు కారణమవుతున్నారనిచేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాష్ట్రంలో ఇప్పటికి 18 వేల మంది మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లు కారణమనేలా పవన్ వ్యాఖ్యానించారు. వలంటీర్లపై ఇంతటిస్థాయి ఆరోపణలు చేసిన పవన్ ఈ విషయంపై కేంద్ర నిఘావర్గాల నుంచి తనకు సమాచారం ఉందని, దీని వెనుక వైసీపీ పెద్దల హస్తం కూడా ఉందని చేసిన వ్యాఖ్యలు ఇటు వలంటీర్లలో, అటు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. అయితే ఇందులో వాస్తవాలు ఎంతవరకు అన్నది పక్కనపెడితే రాష్ట్రవ్యాప్తంగా వలంటీరు వ్యవస్థపై చర్చకు పవన్ కారణమయ్యాడు. అసలు వలంటీరు ఎవరు? వారి విధులు ఏమిటి? ప్రజల వ్యక్తిగత డేటా వారి వద్ద ఎందుకు ఉంటోంది? పవన్ చేసిన వ్యాఖ్యల్లో నిజమెంత? వలంటీర్ వ్యవస్థకు ఉన్న నిబద్ధత ఎంత? అన్నదానిపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. నిజానికి ఎపి వ్యాప్తంగా ఉన్న వలంటీర్ల వద్ద నిజంగానే ప్రతి ఇంటికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం మొత్తం ఉంటుంది. ఒక ఇంట్లో ఎంత మంది ఉన్నారు. వారేం చేస్తారు? ఆదాయం ఎంత? యువతీయువకులు ఎంతమంది? వారేం చదువుతున్నారు? ఎక్కడ ఉన్నారు? ఇంట్లో వితంతువులు ఉన్నారా? వారికి ఆదాయం ఉందా? ఎవరిపై ఆధారపడి జీవిస్తున్నారు? ఆస్తులు,అప్పులు, బ్యాంకు వివరాలు ఇలా ఒకటేమిటి ప్రతి మనిషికి సంబంధించి ప్రతి సమాచారం ఒక్క క్లిక్‌తో వాళ్ల కళ్లకి కనిపిస్తున్నది. మరి ఈ ప్రజల వ్యక్తిగత సమాచారం సంఘవిద్రోహశక్తులకు చేరకుండా రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారానికి ప్రభుత్వం భద్రత కల్పించిందా? అనే విషయంపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. పవన్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు కావాలని అడిగే హక్కు ప్రభుత్వానికి ఎంత ఉందో వాలంటీర్ల వద్ద సమా



చారానికి మేము కల్పించిన భద్రత ఇదని ప్రభుత్వం ముందుగా చెప్పాలి. ఉద్యోగులు, వలంటీర్లు ఎంతమాత్రం ఒకటికాదు. ప్రభుత్వ ఉద్యోగులకు, వలంటీర్లకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అందులో సందేహం లేదు. ఎందుకంటే ఉద్యోగులు రాజ్యాంగ వ్యవస్థకు చెందిన వారు. వలంటీర్లు జగన్ సొంత వ్యవస్థకు చెందినవ్యక్తులు వీరి నియామకాలకు ఎటువంటి నిబంధనలూ లేవు. అదే ప్రభుత్వ ఉద్యోగులైతే రాతపరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలి. ఇంటర్వ్యూను ఎదుర్కొని అందులో సెలెక్ట్ కావాలి. అదే వలంటీర్లకు అయితే ఎలాంటి పరీక్షలూ లేవు. ఇంటర్వ్యూలు అసలే ఉండవు. వారికి ఉండాల్సిన అర్హత వైసీపీనేతల ఆమోదం. ఆపార్టీ కార్యకర్త అన్న ముద్ర. వలంటీర్ అనే వ్యక్తికి ఎలాంటి బాధ్యతా లేదు. అంతకు మించి అధికారం లేదు. అది ఏమాత్రం చట్టబద్ధత లేని వ్యవస్థ. వారు ఉద్యోగులు కాదని ప్రభుత్వమే నేరుగా చెబుతోంది. వారు సేవకులని చెబుతున్నారు. మరి ప్రభుత్వం వద్దేఉండాల్సిన రహస్య ప్రజల డేటా వారికి ఎలా ఇస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రధానప్రశ్న. ప్రతియాభై ఇళ్లకు ఓ వలంటీర్‌ను ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేశారు. ఒక్కో వలంటీర్‌కు రూ. ఐదువేలు చొప్పున నెలకు ఇస్తున్నారు. వారిలో 90 శాతం మంది పార్టీ కార్యకర్తలేనని మొదట్లో వలంటీర్ నియామక ప్రక్రియను చూసుకున్న విజయసాయిరెడ్డి ప్రకటించారు. అయితే ఎవరు చెప్పినా చెప్పకపోయినా వలంటీర్లు ప్రతీ సందర్భంలోనూ వైఎస్‌ఆర్‌సీపీకి ప్రచారకర్తలుగా ఉన్నారన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం. ఎన్నికలు వచ్చినప్పుడు లేదా సిఎం బహిరంగ సభ పెట్టినప్పుడు ఓటర్లను, ప్రజలను సమీకరించడం కూడా వలంటీర్లు చేస్తున్నారు. వైసీపీ సభకు లేదా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే సభలకుతమ పరిధిలో లబ్ధిదారులు రాకపోతే వారి పథకాలను కట్‌చేసే అధికారం వలంటీర్‌కు ఉంది. అలాగే పథకాలకు లబ్ధిదారుల్ని సిఫారసు కూడా చేయవచ్చు. ఇదే వలంటీర్ అంటే. నిజానికి వలంటీర్‌కు ఇలాంటి వాటిపై ఎలాంటి హక్కు ఉండదు. ప్రభుత్వపరంగా లబ్ధిదారుల్ని తొలగించాలన్నా, కొత్తగా ఇవ్వాలన్నా అనేక విధివిధానాలు ఉంటాయి. వాటిని పాటించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అల్టిమేట్ వలంటీర్ కావడంవల్ల సమస్య వస్తోంది. వారికేం సంబంధం అనే వాదన వినిపిస్తోంది. వలంటీర్లపై ఈనాలుగేళ్లల్లో ఎన్నో ఆరోపణలొచ్చాయి. వలంటీర్లు అనేక రకాల క్రిమినల్‌కేసుల్లో నిందితులుగా మారారు. దీంతో ఈ వ్యవస్థ రానురాను నేరస్తులనిలయంగా మారుతోందన్న ఆరోపణలుగట్టిగా వినిపిస్తున్నాయి. వలంటీర్ అంటే స్వచ్ఛందం కాదా? డబ్బులు ఎలా ఇస్తారు? వలంటీర్లు తప్పు చేస్తే ఎవరు శిక్షిస్తారు? వలంటీర్లు లబ్ధిదారుడిని ఎంపిక చేయడమేంటి?ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సచివాలయసిబ్బంది ఏంచేస్తున్నారు? ఇవి వలంటీర్ల అక్రమాలపై హైకోర్టులో దాఖలైన హైకోర్టు సంధించిన ప్రశ్నలు. ఇప్పటికే ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లు, కౌన్సిలర్ల చేతులు కట్టేసింది ప్రభుత్వం. ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలిచిన, ప్రజాసేవ చేయడానికి నాయకత్వలక్షణాలున్న వార్డు మెంబర్లకు జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు మాత్రం నెలకు ఐదువేల రూపాయలు ఇచ్చి పార్టీకోసం వాడుకుంటోంది. వారు చేసేది పార్టీపని. తీసుకునేది ప్రభుత్వ జీతం. ●

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అమెరికా సెనెట్ కమిటీ తీర్మానం

**న్యూఢిల్లీ, జులై14:** భారత ప్రధాని నరేంద్రమోడీ చారిత్రాత్మక అమెరికా పర్యటన తర్వాత మనదేశానికి అను కూలంగా అమెరికా కాంగ్రెస్ సెనెటోరి యల్ కమిటీ



ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అరుణాచల్‌ప్రదేశ్‌ను భారత్ అంతర్భాగంగా గుర్తిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సెనెటర్లు జెఫ్ మెర్క్లే, బిల్ హాగెర్టీ, టిమ్‌కైన్, క్రిస్ వాన్ హోలెన్ ప్రవేశపెట్టారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా మెక్‌మాన్ రేఖను యునైటెడ్ స్టేట్స్ గుర్తిస్తుందని తీర్మానం పేర్కొంది. ఇప్పుడీ తీర్మానం పూర్తి ఓటింగ్ కోసం సెనెట్ ఫ్లోర్‌కు వెళుతుంది. అరుణాచల్‌ను భారత్‌లో అంతర్భాగంగా చూడ టంతో పాటు ఒకే రకమైన అభిప్రా యాలు కలిగిన భాగస్వాములతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు ఆ తీర్మానం పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌ను చైనా దక్షిణ టిబెట్‌గా పిలుస్తోంది. భారత ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది. ఆ రాష్ట్రంతో భారత్‌కు విడదీయరాని బంధం ఉందని, ఇది తమ దేశ అంతర్భాగమని భారత్ చెబుతోంది. ఇక ఇప్పుడీ తీర్మానం అరుణాచల్ ప్రదేశ్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగమని ధృవీకరిస్తోందని, కానీ చైనాలో భాగం కాదని సెనేటర్ మెర్క్లే అన్నారు. ఈ ప్రాంతానికి మరింత మద్దతు, సహాయాన్ని అందించడానికి అమెరికా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చైనా విస్తరణ వ్యూహానికి వ్యతిరేకంగా భారత్ సహా వ్యూహాత్మక భాగస్వాములకు అండగా ఉంటామని హాగెర్టీ తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండో, పసిఫిక్‌కు యునైటెడ్ స్టేట్స్ మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడుతుందని సెనేటర్ కార్నిన్ అన్నారు. భారత రాష్ట్రమైన అరుణాచల్‌ప్రదేశ్‌ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగంగా అమెరికా గుర్తిస్తోందని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆలస్యం లేకుండా ఆమోదించాలని సహ సెనెటర్లకు విజప్తి చేశారు.



# 'మహా' కేబినెట్‌లో అజిత్‌కు 'ఆర్థికం'

## మరో 8 మంది మంత్రులకు శాఖల కేటాయింపు

**ముంబయి, జులై 14:** బాబాయిపై తిరుగుబాటుప్రకటించి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరిన ఎన్సీపీ నేత అజిత్‌పవార్‌కు కీలకమైన శాఖలు దక్కాయి. అంతేకాకుండా ఆయనతోపాటు ప్రమాణస్వీకారంచేసిన ఎనిమిది మందికిసైతం మెజార్టీశాఖలు దక్కించుకోగలిగారు. సేనబిజెపి ప్రభుత్వంతో కలిసిన అజిత్‌పవార్‌కుకీలకమైన ఆర్థికశాఖను కేటాయించారు. తొమ్మిది మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలను కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఆర్థికశాఖతోపాటు ప్రణాళికశాఖను కూడా అజిత్ తీసుకున్నారు. ఇక చగన్ భుజబల్ ఆహార పౌరసరఫరాలశాఖ, వినియోగారుల పరిరక్షణ విభాగం చూస్తారు. ధర్మారావ్‌బాబా ఆత్రం డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అంటే ఎఫ్‌డిఎ పోర్టుఫోలియో సాధించుకున్నారు. సహకారశాఖను దిలిప్ వాల్సే పాటిల్‌కువెళితే ధనంజయ్‌ముండేకు వ్యవసాయ శాఖను అప్పగించారు. ఇక ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌కు అత్యంత విదేయుడుగా నిలిచితిరుగుబాటు వర్గంలో చేరిన హసన్ ముస్రిఫ్‌కు వైద్యవిద్యశాఖను నిర్వహిస్తారు. అనిల్ పాటిల్‌కు సహాయ పునరావాసం,ఉపద్రవ నివారణ మంత్రిత్వశాఖను కేటాయించారు. ఇక అదితి తత్కారేకు మహిళా శిశుసంక్షేమశాఖను ఇస్తే సంజయ్ బాన్సోడేకుక్రీడలు యువన సంక్షేమం, ఓడరేవుల పోర్టుఫోలియో ఇచ్చారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీలో చీలిక తెచ్చి తన వర్గం మొత్తం ఎమ్మెల్యేలతోకలిసి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసిన అజిత్‌పవార్ ఇపుడు కీలక పోర్టుఫోలియోలు కూడా దక్కించుకున్నారు. ఇక ఇపుడు పార్టీ గుర్తు, పార్టీపేరు తనవర్గానికే కేటాయించాలన్న పోరాటం ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో నిలిచింది. మంత్రివర్గ విస్తరణ పోర్టుఫోలియోల కేటాయింపుపై షిండే వర్గం, బిజెపిలోని ఎమ్మెల్యేలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తిరుగు బాటు ప్రకటించిన ఎమ్మెల్యేలకే పెద్ద పీటవేసి కీలకశాఖలు కేటాయించడంతో తమకు మంత్రిపదవులపై పెరిగిన ఆశలపై నీళ్ల చల్లినట్లయిందని వారిలో వారే మదనపడుతున్నారు.

ఇదే అదునుగా ఉద్ధవ్ వర్గం శివసేన మంత్రి వర్గ కూర్పు సజావుగానే ఉన్నా కొంత సమతుల్యత దెబ్బతిన్నదని, అనేకమంది ఎమ్మెల్యేల మంత్రి బెర్త్‌లకోసం వేచి ఉన్నారని, వారికికాదని కేవలం ఎన్సీపీ రెబెల్స్‌కే కేటాయింపులుచేయడం ఎంతో కాలం ఈ సర్కారు కొనసాగదని స్పష్టంచేస్తోందని విమర్శలుచేసారు. మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు, ఎమ్మెల్యేల్లోకూడా తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని, మూడు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల అంచనాలకు తగ్గట్లు వ్యవహరించడం ఎంతో కష్టమని షిండేకు ఇపుడు ముళ్లబాట తప్పదని పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణలో ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యేలను విస్మరించడం ఆశ్చర్యం కలిగిస్తోందని వీటిపై షిండే ఏమి సమాధానంచెపుతారని శివసేన యుబీటీ నేత సంజయ్‌రౌత్‌ప్రశ్నించారు.

# కన్వర్ యాత్రికుల వాహనాన్ని ఢీకొట్టిన ట్రక్కు

## ఐదుగురు మృతి 19 మందికి తీవ్ర గాయాలు

**హరిద్వార్, జులై 14:** కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఒక భారీ ట్రక్కును ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లోచేరారు. హరిద్వార్‌కు కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఢీకొని ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. అత్యంత వేగంతో వస్తున్న ట్రక్కు అదుపుతప్పి




కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే భయపడిన డ్రైవర్ ట్రక్కును అక్కడే వదిలిపరారయ్యాడు. ఆతర్వాత ఆతడిని వెండబడించి అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీపోలీస్ కమిషనర్ రవికుమార్‌సింగ్ తమకు ప్రమాదం జరిగినట్లు రాత్రి 12.44 గంటలకు సమాచారం వచ్చిందని వెంటనే ఆస్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఢిల్లీవైపు వెళుతున్న ట్రక్కు వేగంగా వచ్చి హైవే డివైడర్‌కు ఢీకొని అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. మొత్తం 23 మంతి కన్వర్ యాత్రీకుల్లో 19 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అందరినీ సత్యవాది రాహా హరిష్ చంద్ర ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆసుపత్రికి వెళ్లేసరికే నలుగురు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.



# మనిషి తలను తిరిగి అతికించిన ఇజ్రాయెల్ వైద్యులు

## ప్రపంచంలో అద్భుతం సృష్టించిన వైద్యరంగం

**జరూసలెం, జులై14:** జోర్డాన్ వ్యాలీకి చెందిన పన్నెండేళ్ల సులేమాన్ హసన్‌కు సైకిల్ రైడ్ ఎంతో ఇష్టం. రోజు పాఠశాల నుంచి ఇంటికిరాగానే తప్పనిసరిగా తన సైకిల్‌పై వ్యాలీలోని రోడ్లపై చక్కర్లు కొట్టాల్సిందే. నిత్యం బిజీగా ఉండే వ్యాలీ రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని అతడిని తల్లిదండ్రులు తరచూ హెచ్చరించేవారు. అయితే ఓ రోజు హసన్ సైకిల్ రైడ్‌కి వెళ్లిన కొద్దిసేపటికి ఓ వ్యక్తి వాళ్ల ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. హసన్ కారు ఢీకొట్టిందని, తీవ్రమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు చెప్పాడు. ఆ వార్తకు హసన్ తల్లిదండ్రులు ఒక్కసారి షాక్‌కు గురయ్యారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కొడుక్కి ప్రమాదం జరిగిందని తెలియగానే ఏం చేయాలో తోచలేదు. వెంటనే తేరుకుని ఆసుపత్రికి బయల్దేరారు. హసన్ పరిస్థితి గురించి వైద్యులు చెబుతుంటే తమ కొడుకు తిరిగి బతికే అవకాశం లేదనే విషయం వారికి అర్థమైంది. కానీ బతికించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని వైద్యులు చెప్పడంతో తమ కొడుకు ఎప్పటిలానే తిరిగి వస్తాడని వారిలో చిన్న ఆశ మొదలైంది. హసన్ కేసును జెరూసలెంలోని హదస్సా ఈన్ కెరెమ్ ఆసుపత్రి వైద్యులు ఓ సవాలుగా స్వీకరించారు. ప్రమాదంలో హసన్ మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. దాంతోపాటు పొత్తి కడుపులో బలమైన గాయనమైనట్లు గుర్తించారు. దాదాపు తల , శరీరం ఒకదాన్నుంచి మరోటి వేరైన పరిస్థితిలో హసన్‌ను తీసుకొచ్చినట్లు ఆసుపత్రిలో డాక్టర్ తెలిపారు. హసన్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చిన వెంటనే మేమంతా అతడి పరిస్థితి చూసి నివ్వెరపోయాం. తల, మెడ కలిసే చోటులో తీవ్ర గాయమైంది. అక్కడ లిగమెంట్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటితోపాటు పొత్తికడుపులో బలమైన గాయాన్ని గుర్తించాం. అతడి పరిస్థితిపై సత్వర సమీక్ష నిర్వహించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించాం. ఈ ఆపరేషన్‌లో హసన్ తల, వెన్నెముకను తిరిగి కలిపాం. ఇది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. ఈ ఆపరేషన్ కోసం ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ వైద్యుల బృందంతోపాటు, నర్సులు ఆపరేషన్ థియేటర్‌లో కొన్ని గంటలపాటు ఎంతో శ్రమించారు. ఆపరేషన్ సమయంలో వైద్యుల సాంకేతిక అనుభవం ఎంతగానో ఉపయోగపడింది. ఈ కీలక ఘట్టంలో ప్రమాదం జరిగిన వెంటనే ట్రామా సిబ్బంది సత్వరం స్పందించి ప్రాథమిక చికిత్స అందించడం నుంచి ఆపరేషన్ చేయడం వరకు ప్రతి నిర్ణయం హసన్ ప్రాణాల్ని నిలబెట్టేందుకు తోడ్పడింది. మా ప్రయత్నం వృథా కాలేదు. ఆపరేషన్ విజయవంతమైంది అని డా.ఓహద్ ఈనావ్ తెలిపారు. గత నెలలో ఆపరేషన్ చేయగా ప్రస్తుతం హసన్ పరిస్థితి మెరుగవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆపరేషన్ తర్వాత నెలరోజులపాటు హసన్‌ను ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు అనుక్షణం గమనిస్తూ కంటికి రెప్పలా కాపాడారు. అపార అనుభవం ఉన్న వైద్య సిబ్బంది, సాంకేతికత, సత్వర నిర్ణయం, ట్రామా, ఆర్థోపెడిక్ బృందాలే మా అబ్బాయిని కాపాడాయి. ఇందుకు నేను వారికి పెద్ద థ్యాంక్స్ చెప్పడం మినహా ఏమీ చేయలేను అని హసన్ తండ్రి చెప్పారు.

# సరిహద్దు ఇన్నర్‌లైన్‌లోని 62 గ్రామాలు మావే

## అస్సాం ప్రభుత్వానికి స్పష్టంచేసిన మిజోరమ్

**ఐజ్వాల్, జులై 14:** అస్సాం సరిహద్దువెంబడి ఉన్న ఇన్నర్‌లైన్ అటవీ ప్రాంతంలో 62 గ్రామాలు మిజోరమ్‌పరిధిలోనివేనని రాష్ట్ర హోంమంత్రి లాల్‌చమ్లియనా వెల్లడించారు. ఏళ్లతరబడి మిజోరమ్ మొత్తం 509 చదరపు మైళ లవిస్తీర్ణ తమ పరిధిలోనిదేనని వాదిస్తోంది. 1875 బెంగాల్ తూర్పు ఫ్రాంటియర్ రెగ్యులేషన్ ప్రకారం వాస్తవ సరిహద్దును నిర్ణయించారని, అప్పటినుంచి తమసరిహద్దు వెంబడి ఇన్నర్‌లైన్‌లో ఉన్న 62 గ్రామాలు తమవేనని వాదించింది. అయితే అస్సాం మాత్రం భారత సర్వేశాఖ 1933లో రూపొందించిన చిత్రపటం ప్రకారం నిర్దేశించిన సరిహద్దే రాజ్యాంగబద్ధమైన సరిహద్దు అని వాదిస్తోంది. మిజోరమ్‌లోని మూడు జిల్లాలు ఐజ్వాల్, కోలాసిబ్, మామిట్ జిల్లాలకు 164.6 కిలోమీటర్ల అంతర్‌రాష్ట్ర సరిహద్దు ఉంది. ఈ జిల్లాలకు మూడు అస్సాం జిల్లాలు ఎదురవుతాయి. కచార్, హైలాకండి, కరీంగంజ్ జిల్లాలు మిజోరమ్ మూడు జిల్లాలతో సరిహద్దు పంచుకుంటున్నాయి. గత ఫిబ్రవరిలోనే తమ డిమాండ్,తమ నివేదికలను అస్సాం ప్రభుత్వానికి నివేదించామని హోంమంత్రి తెలిపారు. ఇక సరిహద్దు వివాదంపై తదుపరి చర్చలకు తేదీ నిర్ధారణ కావాల్సి ఉంటుందన్నారు. ఇవేకాకుండా అనేకపర్యాయాలు రెండు రాష్ట్రాలు వర్చువల్ సమావేశాలునిర్వహించుకున్నాయి. 2021 జులైలో ఈ వివాదం తీవ్రస్థాయికి చేరింది. రెండురాష్ట్రాల పోలీసులు ఒకరిపై ఒకరు సరిహద్దుల్లో కాల్పులుజరుపుకోడం వల్ల ఆరుగురు పోలీసులు, ఒక అస్సాం పౌఐరుడు చనిపోయారు. మిజోరమ్‌లోని వైరెంట్ గ్రామం వద్ద ఈ ఘర్షణ జరిగింది. ఈ తర్వాత రెండు రాష్ట్రాలు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాలతో చర్చలుజరిపాయి. చివరిసారిగా 2022 నవంబరులో గువాహతిలో చర్చలుజరిగాయి. రెండువైపులా చర్చలుజరిగినతర్వాత మిజోరమ్ తమ గ్రామాల జాబితాను వెల్లడిస్తుందని, వారి భౌగోళిక ప్రాంతం, వివిధ జాతుల ప్రజల వివరాలు, మూడునెలల్లోపు అందిస్తుందని నిర్ణయించారు. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే మిజోరమ్ తన నివేదికను అందించింది. జనవరిలో మిజోరమ్ ప్రభుత్వం అధ్యయన



బృందానికి తమ నివేదికను అందచేసింది. మిజోరమ్‌ముఖ్యమంత్రి జోరామ్‌తంగా అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మలు రెండుసార్లు ఢిల్లీలోనే కలిసి చర్చలుజరిపారు. సరిహద్దు వివాదాన్ని కేంద్రం జోక్యంతోనే పరిష్కరించుకోవాలని రెండురాష్ట్రాలు ఇపుడు భావిస్తున్నాయి.



# భారీ వర్షాలకు పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్ల పంటనష్టం

**చండీఘర్,జులై 14:** దేశ్యాప్తంగా ఉత్తరాది రాష్ట్రాల్లోకురిసిన వర్షాలకు ప్రత్యేకించి పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్లలో వరిపంట దెబ్బ తిన్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. పంజాబ్‌లోనే కాకుండాపరిసరాల్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. దీనితో రాష్ట్రంలో 2.40 లక్షల హెక్టార్ల వరిపంట దెబ్బతినగా వాటిలో 83 వేలహెక్టార్లవరకూ మాత్రమే మళ్లీ నాట్లు పడ్డాయనిరాష్ట్రం వెల్లడించింది. పాటియాలా, సంగ్రూర్, మొహాలీ, లూథియానా, జలం ధర్, ఫతేఘర్‌సాహిబ్ జిల్లాల్లోనే ఎక్కువ నష్టం వాటిల్లిందని సర్కారు వెల్లడించింది. రైతులకు వరినారును పంపిణీచేస్తున్నామని, మళ్లీ నాట్లు వేసుకునేందుకు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.ఎక్కువగా పిఆర్ 126 రకం నాట్లు వేస్తున్నారని, వీటితోపాటే బాస్మతి ధాన్యం కూడా సాగుచేస్తున్నట్లు తెలిపారు.

# కొవిడ్‌తో, ఉక్రెయిన్ యుద్ధంతో మరింత పెరిగిన పేదరికం


## మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

**న్యూయార్క్,జులై 14:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, కొవిడ్19 మహమ్మారి ఉపద్రవాలతో ప్రపంచ వ్యాప్తంగా 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోనికి నెట్టివేయబడ్డారని ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకటించింది. 2020నుంచి ఈ సంఖ్య పెరుగుతూనే వస్తోందని అందువల్లనే అభివృద్ధిచెందుతున్న దేశాలు తమతమ రుణాల చెల్లింపులను వాయిదా వేసుకోవాల్సి వస్తోందని వివరించింది. 75 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి నెట్టివేయబడ్డారని, రోజుకు 2.15 డాలర్లకంటే తక్కువ సంపాదనతోనే కాలం వెళ్లదీస్తున్నట్లు సమితి నివేదికలోప్రస్తావించింది. 2020 నుంచి 2023 సంవత్సరం వరకూ ఇదేపరిస్థితి కొనసాగింది. 90 మిలియన్ల మంది రోజుకు 3.65 డాలర్లు మాత్రమే దినసరి ఉపాధిని పొందు తున్నారని, దీనివల్ల వీరుసైతం దారిద్ర్యంలో కొనసాగుతున్నట్లు ఐక్యరాజ్య సమితి నిర్ధారించింది. అంతకుముందే ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా 330 కోట్ల మంది తాము తీసుకుంగటున్న రుణాల్లో భారీ మొత్తం చెల్లింపులు చేస్తున్నారని వివరించారు. ఎక్కువ వడ్డీరేట్లకారణంగానే నిరుపేద దేశాల్లోప్రజానీకం తమ రుణభారాన్ని అధిగమించలేకపోతున్నట్లు వాదించింది. ప్రపంచ జిడిపిలో 0.065శాతంగా వీరి రాబడుల నష్టం ఉందని, అంటే 107 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విదేశీ రుణ సేవల్లో నాలుగో వంతు ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అంతకుముందే ఐక్యరాజ్యసమితిసెక్రటరీ జనర ఆంటోనియో గ్యుటరెస్ మాట్లాడుతూఅంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, సంస్థలను సంస్కరించాల్సిన అవసర ఎంతో ఉందని, కాలం చెల్లిన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రాచీన కాలం నాటి చట్టాలు ఇకపై కొనసాగడం ఎంతమాత్రం వీలు కాదని మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవస్థలు అవసరం ఎంతో ఉందని గ్యుటరెస్ అభిప్రాయపడ్డారు.

# జమ్ముబేస్‌క్యాంప్‌ల నుంచి బయలుదేరిన అమర్‌నాథ్ యాత్రికులు



**జమ్ము, జులై 14:** వాతావరణం అనుకూలించడంతో జమ్మునుంచిమరో అమర్‌నాథ్ యాత్ర బృందం బయలు దేరింది. కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య ఏడువేల మంది అమర్ నాథ్ యాత్రీకులు జ్యోతిర్లింగాన్ని సందర్శించేందుకు బయలుదేరారు. శుక్రవారం ఉదయంనుంచే దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో ఉన్న మంచు శివ లింగ సందర్శనకు బయలు దేరారు. మొత్తం 7245 మంది యాత్రీకులు వారిలో 4880 మంది పురుషులు, 936 మంది మహిళలు, 424 మంది సన్యాసులు వివిధ మతాల ప్రతినిధులు, ఆరుగురు చిన్నారులు కూడా భగవతినగర్ బేస్ క్యాంప్‌నుంచి బయలుదేరారు. మొత్తం 226 వాహనాల్లో ఈ కాన్వాయ్ అమర్‌నాథ్ గుహలకు బయలుదేరింది. అధికారులు వివరాలు వెల్లడిస్తూ 4101 మంది యాత్రీకులు పహల్గామ్ బేస్‌క్యాప్‌నుంచి 125 వాహనాల్లో బయలుదేరినట్లు తెలిపారు. మరో కాన్వాయ్ 101 వాహనాల్లో 3144 మంది యాత్రీకులతో బల్టాల్ బేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్‌గుహలకు బయలుదేరినట్లు సరిహద్దుభద్రతా అధికారులు తెలిపారు. దీనితో 12వ బ్యాచ్ యాత్రీకులు బయలుదేరినట్లయింది. ఇప్పటివరకూ మొత్తం 72,789 మంది యాత్రీకులు జమ్ముబేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్ గుహలకు బయలుదేరారు. జూన్ 30వ తేదీనుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. అమర్‌నాథ్ శివలింగం వద్ద ఇప్పటివరకూ 1,62,569 మంది పవిత్ర శివలింగాన్ని దర్శించుకున్నట్లు తేలింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్,గండేర్‌బాల్ జిల్లాలోని బల్టాల్‌ప్రాంతంనుంచి యాత్రీకులు వెళుతున్నట్లు తెలిపారు. అమర్‌నాథ్‌యాత్ర ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది.



# ఉక్రెయిన్‌కు చేరిన విధ్వంసక క్లస్టర్ ఆయుధాలు

**కీవ్, జులై 14:** యుద్ధ భూమిలో అతి భారీ స్థాయిలో విధ్వంసం సృష్టించే క్లస్టర్ ఆయుధాలు ఉక్రెయిన్‌కు చేరాయి. ఈ విషయాన్ని పెంటాన్ ధృవీకరించింది. రష్యా దళాలను సరిహద్దుల నుంచి పారదోలేందుకు వీలుగా ఈ ఆయుధాలను కీవ్‌కు సరఫరా చేస్తున్నట్లు గతంలో అమెరికా వెల్లడించింది. దీనిపై గత వారం జో బైడెన్ నిర్ణయం తీసుకోవడానికి కొన్ని నెలల ముందే అమెరికా అధికారులు వీటి సరఫరాపై మల్లగుల్లాలు పడ్డారు. సాధారణంగా క్లస్టర్ ఆయుధాలు గాల్లో ఉండగానే విచ్చుకొంటాయి. వాటిలోపల ఉన్న చిన్న బాంబులెట్స్ ఆ ప్రాంతం మొత్తం వెదజల్లుతాయి. వీటిల్లో కొన్ని పేలని వాటి శాతాన్ని డడ్‌రేట్‌గా పేర్కొంటారు. ఇవి అలాగే ఉండిపోయి యుద్ధం ముగిసిన తర్వాత ఆ ప్రాంతంలో జనసంచారం పెరిగిన సమయంలో పేలి ప్రమాదాలకు కారణం అవుతాయి. తాజాగా అమెరికా సరఫరా చేసే క్లస్టర్ ఆయుధాల్లో డడ్‌రేట్‌ను గణనీయంగా తగ్గించామని అమెరికా చెబుతోంది. వేల సంఖ్యలో తాము వీటిని ఉక్రెయిన్‌కు ఇస్తామని పెంటగాన్ చెబుతున్నా, కచ్చితమైన సంఖ్యను మాత్రం వెల్లడించలేదు. అమెరికా చివరిసారిగా వీటిని 2003లో ఇరాక్ యుద్ధంలో ఉపయోగించింది. తర్వాతి నుంచి వాటి వినియోగాన్ని ఆపేసింది. అప్పటి నుంచి అమెరికాలో భారీస్థాయిలో ఈ క్లస్టర్ ఆయుధాలు పేరుకుపోయాయి. ఇవి దాదాపు 30 లక్షల దాకా ఉన్నట్లు సమాచారం. వాటన్నింటినీ ఇప్పుడు ఉక్రెయిన్‌కు సరఫరా చేయడం ద్వారా అమెరికా వదిలించుకోబోతోంది. పెంటగాన్‌కు చెందిన డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ డగ్లస్ సిమ్స్ మాట్లాడుతూ, 'క్లస్టర్ ఆయుధాలు ఇప్పటికే ఉక్రెయిన్‌కు అందించేశాం. కానీ వాటిని కీవ్ దళాలు వాడాయో, లేదో తెలియదు' అని పేర్కొన్నారు. మరోవైపు మానవహక్కుల సంస్థ మాత్రం బైడెన్ ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఈ క్లస్టర్ ఆయుధాల వల్ల 2021లో ప్రపంచవ్యాప్తంగా 149 మంది అమామక పౌరులు మరణించడమో, గాయపడడమో జరిగిందని పేర్కొంది

# కొసావో పార్లమెంట్‌లో ఎంపిల మధ్య ఘర్షణ!

**కొసావో, జులై14:** బాధ్యతగల చట్టసభ సభ్యులే వీధి రౌడీల్లా బాహాబాహీకి తలపడ్డారు. అడ్డం వచ్చిన మహిళా సభ్యురాలినీ పక్కకు నెట్టేశారు. ఈ ఘటన కొసావో పార్లమెంట్‌లో చోటు చేసుకుంది. అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగిన ఈ ఘర్షణ వీడియో వైరల్‌గా మారింది. కొసావో పార్లమెంట్‌లో ప్రధాని అల్బిన్ కుర్టి దేశంలోని సెర్బ్ జాతీయులతో ఘర్షణలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను సభకు వివరిస్తున్నారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుడు మెర్గిమ్ లేచి కుర్టి వైపు దూసుకెళ్లి నీళ్ల చల్లారు. ఈ చర్యతో పార్లమెంట్ ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దాడికి దిగారు. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఓ లీకైన ఆడియోపై చర్చ సందర్భంగా ఈ గొడవ జరిగింది. దీంతో పార్లమెంట్‌ను రెండు గంటలపాటు వాయిదా వేశారు.




కొన్నాళ్లుగా జాతులపరమైన ఘర్షణలతో ఉత్తర కొసావాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిలో అంతర్జాతీయ శాంతి దళాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మరికొంత మంది సైనికుల్ని నాటో అక్కడికి తరలించింది. కొసావో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యల్ని తీసుకుంటామని చెప్పింది. స్థానిక ఎన్నికలతో కొసావోలో గొడవలు మొదలయ్యాయి.

# దేశంలోనే మొదటిసారిగా ఎలివేటెడ్ ట్యాక్సీవే!


**న్యూఢిల్లీ, జులై14:** దేశంలోనే అతిపెద్దదైన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా నిర్మించిన ఎలివేటెడ్ ఈస్ట్రన్ క్రాస్ టాక్సీ వేలతో పాటు నాలుగో రన్‌వేను పౌరవిమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు.



దేశంలో విమానయానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొత్తగా ఇసిటి అందుబాటులోకి రావడంతో కింది నుంచి రోడ్డు మార్గం, పై నుంచి వంతెన తరహా టాక్సీ వే కలిగి ఉన్న దేశంలోని ఏకైక విమాన్శాయంగా ఐజిఐఎ అవతరించింది. ఇదిలా ఉండగా విమానాశ్రయంలోని టర్మినళ్లు, హ్యాంగర్లను రన్‌వేలతో అనుసంధానించే ప్రత్యేక మార్గాలే టాక్సీవేలు. ఇసిటి పొడవు 2.1 కిలోమీటర్లు. ఇది ఢిల్లీ విమానాశ్రయంలోని ఉత్తర దక్షిణ ఎయిర్‌ఫీల్డ్‌లను అనుసంధానిస్తుంది. మూడో రన్‌వే నుంచి టర్మినల్ 1కి మధ్య దూరాన్ని ఏడు కిలోమీటర్ల మేర తగ్గిస్తుంది. ఏ380, బి 777, బి747 సహా వైడ్ బాడీ విమానాలు దీనిపై నుంచి రాకపోకలు సాగించవచ్చు. ఇప్పటికే ఢిల్లీ యిర్‌పోర్టుకు రోజూ 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మున్ముందు మరింత రద్దీని తట్టుకునేలా ప్రయాణికుల సమయం ఆదా చేసేలా సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# హాలీవుడ్‌లో మోగిన సమ్మె సైరన్

## 63యేళ్లలో తొలిసారి!




**లాజ్ఏంజెల్స్, జులై 14:** హాలీవుడ్‌లో సినిమా షూటింగ్‌లు ఆగిపోయాయి. స్టార్ట్..కెమెరా..యాక్షన్ పదాలు వినిపించట్లేదు. సినీప్రియులు ఎదురుచూస్తున్న ఎన్నో సినిమాలు, సిరీస్‌ల విడుదల ఆలస్యం కానుంది. 63 యేళ్లలో ఎన్నడూలేని విధంగా నటీనటులు, రచయితలు సమ్మె చేపడుతుండడంతో అమెరికా కాలమానం ప్రకారం గురువారం నుంచి చిత్ర పరిశ్రమలో అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయి. కృత్రిమ మేథ నుంచి పొంచి ఉన్న ముప్పు, అరకొర జీతాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నిరవధిక సమ్మె జరుగుతోంది. తమ ఆందోళనపై నిర్మాణ సంస్థలతో జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ ఈ సమ్మె చేపడుతోంది. ఈ గిల్డ్‌కు 1,60,000 మంది నటీనటులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 11 వారాల క్రితమే సమ్మె చేస్తోన్న రచయితలకు వీరు తోడయ్యారు. 1960లో అంటే సరిగ్గా దాదాపు 63యేళ్ల క్రితం అప్పటి ప్రముఖ యాక్టర్, అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ నేతృత్వంలో ఈ రెండు సంఘాలు కలిసి సమ్మె చేశాయి.



# సుప్రీంలో ఇద్దరు కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ,జులై 14:** సుప్రీంకోర్టు న్యాయ మూర్తులుగా జస్టిస్ ఉజ్జల్ భూయన్, జస్టిస్ ఎస్. వెంకట నారాయణ భట్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇద్దరు కొత్త న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. 2011లో గువాహటి హైకోర్టులో భూయాన్ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. తాజాగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తి గా బాధ్యతలు చేపట్టారు. ట్యాక్సేషన్‌లాలో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్సేషన్‌తో పాటు విభిన్న రంగాలకు సంబంధించిన కేసులను విచారించారు. ఆయన తీర్పుల్లో చట్టం, న్యాయానికి సంబంధించి విస్తృత కోణాలను స్పృశించారు. మరోవైపు జస్టిస్ వెంకట నారాయణ భట్ 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తొలిసారి న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో ఆయన్ను కేరళ హైకోర్టుకు బదిలీ చేశారు. అక్కడ ఆయన 2023 జూన్ నుంచి ప్రధాన న్యాయమూర్తిగా అదే కోర్టులో బాధ్యతలను స్వీకరించారు.

# ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌కు మాత్రమే పేటెంట్

**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి**

**హైదరబాద్, జులై 14, ప్రభాతవార్త :** భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన ఘనత మాదేనని దానిపై పేటెంట్ రైట్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిశ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఉచిత విద్యుత్ పై మాట్లాడే హక్కులేదని అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి రైతు పక్షపాతని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పంట ఋణాలను ఒకేసారి ఏకమొత్తంగా మాఫి చేశారని ఇదీ కాంగ్రెస్ చరిత్ర అని ఆయన గుర్తుచేశారు. రైతుకు చాలా రకాల సబ్సిడీలను అందించి రైతును రాజుగాచేసింది కాంగ్రెస్ అని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరాహారదీక్ష చేస్తే, నేటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చంద్రబాబు దగ్గర రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కి సలహాదారుగా ఉండేవాడని ఇపుడు ఆయన పార్టీ నేతలు రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించడం తెలంగాణ సమాజం గమనిస్తుందని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పుజరుపుతుంటే డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసిఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్‌ను పరిశీలిస్తే మీరు 10 లేదా 11గంటలు మించి ఉచిత విద్యుత్ ఇవ్వడంలేదని చాలా చోట్ల రికార్డులు తెలుపుతున్నాయని మద్ది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పెడుతుందని సెప్టెంబర్ 17 టిపిసిసి అధ్యక్షుడు రేవంతరెడ్డి తెలియజేస్తారని ఆయన చెప్పారు. విలేఖరుల సమావేశంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి సంకెపల్లి సుధీర్ రెడ్డి, మేడం బాలకృష్ణ, వెంకటరమణ, వచన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రి సందర్శించిన కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ బృందం

**హైదరబాద్, జులై 14, ప్రభాతవార్త :** ఉస్మానియా ఆసుపత్రిని శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి డాక్టర్ సెల్ బృందం సందర్శించింది. టిపిసిసి డాక్టర్ సెల్ చైర్మన్ డా.విశ్వతేజరావు, వైఎస్ చైర్మన్ అక్షయ్‌పావలి తదితర బృందం ఆసుపత్రి వెళ్ళగా ఆర్థో విభాగంలో డాక్టర్లు మధ్యాహ్నం 12:40 వరకు కూడా రాకపోవడంతో బాధితులు ఆవేదన పడుతున్న తీరును గమనించారు. ఉదయం ఏడు నుంచి పేషంట్లు వేచి చూస్తున్నామని డాక్టర్ల బృందంకు ఫిర్యాదు చేశారు. ఇన్‌పేషంట్ వార్డులో డ్రైనేజీ పొంగి పొర్లుతున్నది. డ్రైనేజీ వ్యవస్థ అవస్థలను డాక్టర్ల బృందం వీడియో తీసే ప్రయత్నం చేయగా సెక్యూరిటీ వాళ్ళు అడ్డుకొన్నారు. తమ పొట్టకొట్టవద్దని వారు బ్రతిమిలాడటంతో సూపరిండెంట్ ఆఫీసుకు వెళ్ళారు. ఆయన లేకపోవడంతో వెనుదిరిగారు. ఉస్మానియా ఆసుపత్రిని ఇటీవల తెలంగాణ గవర్నర్ తమిళిసై సందర్శించడంతో పరిస్థితులు ఏమైనా మారినాయా అనే ఉద్దేశంతో వెళ్ళగా అక్కడ ఏ మార్పు కనపడలేదని డాక్టర్ల బృందం పేర్కొంది.

# గ్యాస్ లీకేజీ ప్రమాద బాధితులు మరో ముగ్గురు మృతి



చికిత్స పొందుతూ మృతి చెందిన ధనలక్ష్మి, ఆమె పిల్లలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 14, ప్రభాతవార్త:** దోమలగూడలోని రోజ్ కాలనీలో ఒక ఇంట్లో జరిగిన గ్యాస్‌లీకేజీ ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయ పడి, చికిత్స పొందుతున్న మరో ముగ్గురు శుక్రవారం ఉదయం మరణించారని దోమలగూడ పోలీసులు వెల్లడించారు. ఈ నెల 11వ తేదీ బోనాల పండుగ సందర్భంగా పిండివంటలు చేస్తున్న క్రమంలో గ్యాస్ లీకయి, ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు తీవ్రగాయాల పాలయిన విషయం తెలిసిందే. గాంధీఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో శరణ్య (11) గురువారం మరణించగా, శుక్రవారం పద్మ (53), ఆమె కుమార్తె ధనలక్ష్మి(28), ఆమె కొడుకు అభినవ్(7) మరణించారు.

# గ్రూప్-2 పరీక్ష రెండురోజులు విద్యాసంస్థలకు సెలవులు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష రోజుల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఆగస్టు 29, 30 తేదిల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్ష నిర్వహణ కోసం టీఎస్‌పీఎస్‌సీ పాఠశాలలతోపాటు.. విద్యా సంస్థలను ఉపయోగించుకోనున్న నేపథ్యంలో వచ్చే నెల 29, 30 తేదిల్లో రెండు రోజులు సెలవులను ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మోమో జారీ చేశారు. గ్రూప్-2 పరీక్ష నిర్వహణ కోసం విద్యాసంస్థల భవనాలను టీఎస్‌పీఎస్‌సీ కోరగా.. అందుకు ఆగస్టు 29, 30 తేదిలు పనిదినాలు కావడంతో ఎక్కువ విద్యా సంస్థలు తమ భవనాలను ఇవ్వడానికి సుముఖతను వ్యక్తం చేయలేదు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆ రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని కోరుతూ లేఖ రాశారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కోరిన నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షా కేంద్రాలు ఉన్న విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి గురువారం(జులై 13) మోమో జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 29న నోటిఫికేషన్ నంబర్ 28/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 783 పోస్టులు ఉన్నాయి. ఒక్కో పోస్టుకు సుమారు 705 మంది పోటీ పడనున్నారు. గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

# విశ్రాంత అధికారులను సలహాదారులుగా నియమించడం తగదు

## సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పదవీ విరమణ చేసిన ఐఎఎస్, ఐపిఎస్ సహా పలువురు సీనియర్ అధికారులను సర్కారు అడేపనిగా తిరిగి విధుల్లో చేర్చుకుని సలహాదారులుగా నియమించడం సరైన పద్ధతికాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభిప్రాయపడింది. 2015 మే రెండవ తేదీన తెలంగాణ సర్కారు జారీ చేసిన జిఓ నంబర్ 55 ప్రకారం ఇటువంటివి చట్టవిరుద్ధ మైనవని సంస్థ కార్యదర్శి పద్మనాభరెడ్డి తెలిపారు. ఇటువంటి చర్యలను వెంటనే ఆపాలని చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి శుక్రవారం నాడు ఆయన లేఖ రాశారు. ఎస్‌కె సిన్హా అనే ఐఆర్ఎస్ అధికారికి కేంద్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ డైరక్టర్‌గా వరుసగా మూడవసారి పదవి పొడిగి ంపు ఇవ్వడాన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టడంతో పాటు ఆయన నియామకాన్ని రద్దు చేయడాన్ని పద్మనాభ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుప్రీం కోర్టు వెల్లడించిన ఈ తీర్పు అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ వరకు వస్తే అనేక మంది బ్యూరోక్రాట్లకు పదవీ విరమణ చేశాక వరుసగా ఏళ్ల తరబడి సలహాదా రులుగా నియమించడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. పదవిలో వుండగా తాము చెప్పినట్లు నడచుకున్న వారికి పదవీ విరమణ అనంతరం సర్కారు సలహాదారులుగా నియమించే సంప్రదాయం వున్నట్లు భావించాల్సి వస్తోందని ఆయన వెల్లడించారు. సలహాదారులుగా వున్న వారిలో అనేక మందికి కాబినెట్ ర్యాంక్ వుం దని ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ కొత్తలో పదవీ విరమణ చేసిన వారికి ఎటువంటి పదవి ఇవ్వబోమని సర్కారు చెప్పడంతో పాటు దీనికి సంబంధించి జిఓ జా రీ చేయగా ప్రస్తుతం దానికి భిన్నంగా జరుగుతుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి పదవీవిరమణ చేసిన అధికారులకు సలహదారులుగా కానీ మరెలాంటి పదవీ కాని ఇవ్వడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పంచాయతీ సిబ్బంది ఆందోళనకు ఉద్యమ కార్యాచరణ

## కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12,769 గ్రామాలలో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయితీ సిబ్బంది చేస్తున్న ఆందోళనకు ప్రభు త్వం స్పందించక పోవడం శోచనీయమని రిటైర్డ్ ఐఎఎస్ అదికారి జేవి.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా రౌండ్‌టేబుల్ సమా వేశం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. కెవిపిఎస్ నగర అధ్యక్షుడు ఎం.దశరథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెబీ.రాజు మాట్లాడుతూ ప్రజలకు వివిధ రూపాలలో సేవలందిస్తున్న పంచాయితీ సిబ్బందిప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని, నూటికి 80శాతం మంది దళితులే పంచాయితీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని విమర్శించారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలను పణ్ణంగా పెట్టి ప్రజలకు సేవలందిం చారని, మోడీ స్వచ్ఛభారత్ కెసిఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేశారని అన్నారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో 60 ప్రకారంగా గ్రామపంచాయితీ సిబ్బందికి రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ జేఏసీ చైర్మన్, సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేవలం రూ.8500లతో ఎలా జీవిస్తారో ఒక నెల ఇదే జీతంతో సిఎం గడిపితేనే గ్రామపంచాయితీ కార్మికుల జీవితాలు అవగతమవుతాయని అన్నారు. వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెలో గొంతెమ్మ కోర్కెలు లేవని, న్యాయం, ధర్మం, నీతి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె జరుగుతోందని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమని అని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులు వారి పట్ల ఉదాసీనత సరైంది కాదన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, ప్రముఖ ప్రజావైద్యులు డాక్టర్ స్వామి ఆల్వాల్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఎఐపిఎస్ఓ రాష్ట్ర నేత జి.రఘుపాల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర్ల కిరణ్, దళిత హక్కుల పోరాట సమితితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరిపోతుల కుమార్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్ద యాదయ్య, టిపిఎస్‌కె రాష్ట్ర నాయకుడు భూపతి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృపాసాగర్, బాలపీరు, గంధం మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆందోళన కార్యక్రమాలపై తీర్మాణం చేశారు. జూలై 17న సంఘీభావ దినోత్సవంగా పాటించి రాష్ట్రంలో ఎక్కడైతే గ్రామపంచాయితీ సిబ్బంది ఆందోళన చేస్తున్నారో అక్కడికి వెళ్లి సంఘీభావం ప్రకటించాలని, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలనని, జూలై 19న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సామాజిక సంఘాలతో కలిసి రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా కలెక్టర్‌లకు, డీపీఓలకు వినతిపత్రాలు అందించాలని తీర్మానించింది.



పాల్గొన్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జెబి రాజు, మల్లు లక్ష్మి తదితరులు

# పాలీసెట్‌లో 22,144 మందికి సీట్ల కేటాయింపు

**3 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**16లోపు ఫీజు చెల్లించాలి.. 17లోపు కాలేజీల్లో చేరాలి**

**సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ**

**హైదరాబాద్, జులై 14, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో 22,144 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం సీట్లలో 69.76 శాతం సీట్లను కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు ఈ నెల 16లోపు ట్యూషన్ ఫీజు చెల్లించి 17లోగా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2023 సీట్ల కేటాయింపును శుక్రవారం చేపట్టారు. రాష్ట్రంలో 56 ప్రభుత్వ, 62 ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో మొత్తం 31,739 సీట్లు ఉండగా.. వాటిలో 22,144 సీట్లను కేటాయించారు. మరో 9595 సీట్లు ప్రస్తుతానికి ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 69.76 శాతం సీట్లను కేటాయించారు. కేటాయించిన సీట్లలో 590 ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. పాలీసెట్-2023లో 80,358 మంది అర్హత సాధించారు. వారిలో రెండో విడతలో 14,136 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. సీట్ల కేటాయింపులో 2 ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల్లో అలాగే ఒక ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. శుక్రవారం నుంచి 17 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రోగ్రామ్‌ను కొనసాగించనున్నారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నారు.

# తెలంగాణ వర్సిటీ ఇన్‌చార్జి విసిగా వాకాటి కరుణ

**ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణ నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ ఉపకులపతిగా ఐఏఎస్ అధికారిణి వాకాటి కరుణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 131ని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జారీ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ వీసీగా కొనసాగుతున్న ప్రొఫెసర్ రవీందర్ గుప్తా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటంతో జైలుకెళ్లిన సంగతి తెలిసిందే. వీసీని జైలుకెళ్లిన నేపథ్యంలో ఆయన స్థానంలో విద్యా శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న ఐఏఎస్ అధికారి వాకాటి కరుణను ఇన్‌ఛార్జ్ వీసీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఇన్‌ఛార్జ్ వీసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# సౌత్, ఈస్ట్‌జోన్ డిసిపి నూతన కార్యాలయం ప్రారంభం



సౌత్, ఈస్ట్ జోన్ డిసిపి నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా మలక్‌పేట్ ఎంఎల్ఎ అమ్మద్ బలాలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కొత్వాల్ ఆనంద్, శాంతిభద్రతల అదనపు కొత్వాల్ విక్రంసింగ్‌మాన్. చిత్రంలో డిసిపి రూపేష్ కూడా ఉన్నారు.

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** నగరంలో శాంతి భద్రతలకు సంబంధించి కొత్తగా ఏర్పాటైన సౌత్, ఈస్ట్ జోన్ డిసిపి నూతన కార్యాలయం శుక్రవారం ప్రారంభమయ్యింది. మలక్‌పేట్ ఎంఎల్ఎ అహ్మద్ బలాల ఈ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మలక్‌పేట్ పాత ఎసిపి కార్యాలయాన్నే ఆధునీకరించి కొత్తగా సౌ త్, ఈస్ట్ జోన్ కార్యాలయంగా మార్చారు. ఇందుకు అవసరమైన నిధులను సిటీ కమిషనరేట్ కొంత సమకూర్చగా మలక్‌పేట్ ఎంఎల్ఎ బలాల ఎంఎల్ఎ నిధుల నుంచి మరికొంత ఇచ్చారు. దీంతో పాటు ధాతల నుంచి ఇంకొంత సమకూరింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిటీ కొత్వాల్ ఆనంద్ ఎంఎల్ఎ బలాలకు పుష్పగు చ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ తో పాటు సౌత్, ఈస్ట్ జోన్ డిసిపి చెన్నూరి రూపేష్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని

## '21న చలో ఢిల్లీ': ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని ఈ నెల 21న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి టి.నందగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వ హించే ఈ ఆందోళన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని అడిగి తాను సైతం పార్లమెంట్‌లో ప్రైవేట్‌బిల్లు పెడ తానన్నారు.. బిసిల బిల్లుకు ఏపార్టీ మద్దతు ఇవ్వదో ఆ పార్టీని వచ్చే ఎన్ని కల్లో బొందపెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, అంజి, సతీష్, నిఖిల్, ఉదయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యలో సాధారణ బదలీలను చేపట్టాలి

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు టిఐజిఎల్ఎ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్ విద్య శాఖలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సాధారణ బదలీలను చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీఐజీఎల్ఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శుక్రవారం లేఖ రాశారు. గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సాధారణ బదలీలు లేవని లేఖలో పేర్కొన్నారు. సాధారణ బదలీలను చేపట్టి జేఎల్స్‌కు, సిబ్బంది బదలీలను చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు. గత రెండు సంవత్సరాలుగా సాధారణ బదలీల గురించి తమరికి విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని ఈ ఏడాది అయినా బదలీలను చేపట్టాలని కోరారు. మొన్నటివరకు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం 4 వేలమందికి పైగా రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లు అయ్యారని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలు


**రెండు రోజులపాటు నిర్వహణ**

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పశుసంవర్ధక శాఖలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్(క్లాస్-ఏ అండ్ బీ) పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 23-2022ను గత ఏడాది డిసెంబర్ 22న జారీ చేసిన విషయం తెలిసిందే. మొత్తం 185 పోస్టులకు నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఈ పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 1172 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించారు. పరీక్షను గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు నిర్వహించారు. పరీక్షలను 2 కేంద్రాల్లో నిర్వహించారు. 13న జరిగిన పరీక్షకు ఉదయం 1172 మందికి 835 మంది(71.25శాతం) హాజరయ్యారు. మధ్యాహ్న పరీక్షకు 1102 మందికి గానూ 810 మంది(73.50శాతం) హాజరయ్యారు. ఇక శుక్రవారం జరిగిన పరీక్షకు పేపర్-2 పరీక్షకు 202 మందికి 103 మంది హాజరైనట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.

# ఎగువ వర్షాలతో స్వల్పంగా పెరుగుతున్న గోదావరి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** ఎగువున కురుస్తున్న వర్షాలతో గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గత ఏడాది ఇదే సమయంలో భారీ వర్షాలతో మహోగ్ర రూపం దాల్చిన గోదావరి నేడు ప్రతికూల వాతావరణంలో వర్షాలు లేక వెలవెలబోతోంది. గోదావరిలో నీరు లేక నీటి మట్టం ఇసుక తిన్నెలకు చేరింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎగువున ఉన్న రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు అక్కడ నుండి వస్తున్న వరద నీరు గోదావరిలోకి చేరుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణలోని భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గోదావరి ఎగువున ఉన్న ప్రాంతాల్లోని తాలువేరు ప్రాజెక్టు ఉండి నీటి విడుదలతో పాటు, పై రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం 13 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం సాయంత్రానికి 15 అడుగులకు చేరింది. ఈ విధంగా క్రమంగా వస్తున్న వరద నీటిలో శుక్రవారం ఉదయం 6 గంటలకు 18.5 అడుగులకు చేరి ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో ఇంకా వర్షాలు కురుస్తుండటం, వరద నీరు వచ్చి చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి వరద రాత్రికి 19 అడుగులకు చేరుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# అప్పుల వేధింపులతో ఒకరు ఆత్మహత్య



లక్ష్మణ్(ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీర్‌బాద్), జులై 14, ప్రభాతవార్త:** ఫైనాన్సర్ల వేధింపులు తాళలేక ఓ వ్యక్తి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ గ్రామానికి చెందిన పి.లక్ష్మణ్ ఇందిరమ్మ కాలనీ, బహదూర్‌పల్లిలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అయితే లక్ష్మణ్ తనఅవసరాల నిమిత్తం ఫైనాన్స్‌వారి నుంచి కొంత ధనం అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఫైనాన్స్ వారు లక్ష్మణ్‌ను, తన భార్యను అప్పు తిరిగి చెల్లించాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన లక్ష్మణ్ ఈనెల 13న ఇంటి నుంచి బయటకు వెళ్ళి అర్ధరాత్రి గడుస్తున్నా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇంటి వద్ద విచారించినా ఫలితం లేకుండాపోయింది. మరుసటి రోజు ఉదయం మైసమ్మ గూడ సమీపంలోని చెరువు లో ఓ వ్యక్తి మృతదేహం లభించడంతో స్థానికులు పోలీసులకు సమా చారం అందిం చారు. పోలీసులు కుటుంబ సభ్యులకు విషయం తెలుపడంతో సంఘటనా స్థలానికి చేరుకొని లక్ష్మణ్ మృతదేహంగా గురి_ంచారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కడెం(గూడెం) మోదికుంట నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

## కేంద్ర జలసంఘం సాంకేతిక సలహామండలి నిర్ణయం

**హైదరబాద్, జులై 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం గోదావరి నదిపై కొత్తగా చేపట్టే కడెం (గూడెం) లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు మరియు మోదికుంటవాగుకు న్యూఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో జరిగిన సమావేశంలో కేంద్రజలశక్తి సాంకేతిక సలహా మండలి అనుమతి ఇచ్చింది. శుక్రవారం జరిగిన సమావేశంకు ఎం ఓ డబ్ల్యు ఆర్ కార్యదర్శి పంకజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సాంకేతిక సలహామండలి సమావేశంలో జలశక్తి అదనపు కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సిడబ్ల్యుసి చైర్మన్ రుష్వేందర్ వోహ్రా సిడబ్ల్యుసి సిఇలు హాజరైనారు. తెలంగాణ నుంచి స్పెషల్ సి ఎస్ రజత్ కుమార్, ఇఎన్ సి సి ఇ మురళిధర్, హరిరామ్, సిఎం ఓఎస్ డి శ్రీధర్ దేశ్ పాండే, ఆదిలాబాద్ సిఇ శ్రీనివాస్, ములుగు విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.
గురువారం ఈ ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై ప్రభావం వుండదని అది కేవలం అపోహ మాత్రమేనని కేంద్రజలసంఘం స్పష్టం చేయడం వల్ల సాంకేతిక అనుమతి లభించింది..ఉమ్మడి రాష్ట్రానికి గోదావరిలో ఉన్న నీటిని పునర్విభజన తర్వాత రెండు రాష్ట్రాలకు ఎవరికెంత కేటాయించాలనే విషయాన్ని ట్రెబ్యునల్ తేల్చలేదని పేర్కొనడాన్నీ తోసిపుచ్చింది. గోదావరిలో ఏపి వినియోగం 531.908 టిఎంసి లు మాత్రమేనని కేంద్రజలసంఘం స్పష్టం చేసింది.

తెలంగాణ చేపట్టిన మోదికుంటవాగు, కడెం గూడెం ఎత్తిపోతల పథకాలకు కేంద్రజలసంఘం సాంకేతిక సలహా కమిటి సమావేశం అనుమతి ఇవ్వడంతో ఐటిశాఖ మంత్రి, భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట తారకరామారావు హర్షం వ్యక్తం చేశారు. వీటిపై తెలంగాణ సమర్పించిన డిపిఆర్‌లను ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర భాగస్వామ్య రాష్ట్రాలకు పంపిన జల సంఘం వాటి అభిప్రాయాలను కోరింది. గోదావరిలో రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ జరగలేదని ఎగువన ప్రాజెక్టులు నిర్మిస్తే దిగువనున్న తమకు నష్టం జరుగుతుందని ఏలాంటి కొత్త ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ మా పరిశీలనలో లేదు. ప్రస్తుతానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపిణీకి సంబంధించిన ఏలాంటి ఒప్పొందాలు లేవు.
మొత్తం బేసిన్‌కు అమలులో ఉన్న గోదావరి ట్రైబునల్ అవార్డు ఆధారంగా అంతర్రాష్ట్ర జల ఒప్పొందం జరగకపోవడం, కొత్త ట్రెబ్యునలన ఏర్పాటు కాకవపోడం వంటివి ఉంటే అంతర్రాష్ట్ర రివర్ బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టును జాగ్రత్తగా పరిశీలించి ఎగువ దిగువ ప్రాంతాల్లో భవిష్యత్‌లో జరిగే పరిణామాలను పరిగణలోకి తీసుకొని, కొత్త ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.
నీటిపంపిణీ సంంధించి ఏలాంటి ఒప్పొంద జరుగలేదనని ఆంధ్రప్రదేశ్ పేర్కొంది.కు నీటి లభ్యత ఉండటంతో ఆమోదం తెలుపుతున్నామని కేంద్రజలసంఘం పేర్కొంది. పోలవరంకు ఏ ప్రాతిపదికన నీటి లభ్యత లెక్కకట్టామో అదే ప్రాతిపదికన తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతున్నామని ఆంధ్రప్రదేశ్ అంగీకరించాల్సిందే అని ఖరాఖండిగా కేంద్రజలసంఘం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ములుగు జిల్లాలోని వాజెడు మండలంలో 2.25 టిఎంసిల నీటి సామర్థ్యంతో మోదికుంటవాగు ప్రాజెక్టును చేపట్టింది. 21349 ఎకరాలకు సాగు అందించే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూ. 500.26కోట్లతో 2.07 టిఎంసి నీటిసామర్థ్యంతో నిర్మించనున్నారు. 1958లో నిర్మించిన కడెం రిజ ర్వాయర్ సామర్థ్యం 7.60 టిఎంసిలు పూడిక పెరగడంతో అది 4.699 టిఎంసిల నీటిసామర్థ్యానికి కుంచించుకుపోయింది. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి శిఖం లో కడెం గూడెం ఎత్తిపోతల పథకం నిర్మించాలని 2015 లో నిర్ణయించారు. రూ138 కోట్లు నిర్మాణ వ్యయం అవుతాయి. 30వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరణ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.



## ఘనంగా కళామందిర్ ఫౌండేషన్ వార్షికోత్సవం

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** కళామందిర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడాలోని జరిగిన ఈ కార్యక్రమంలో కళామందిర్ తరపున 21 మంది చేనేత కార్మికులకు 21 వేల రూపాయల చొప్పున నగదును అందచేవారు. అంతేకాకుండా పలు స్వచ్ఛంధ సంస్థలకు 6 లక్షల రూపాయల విరాళం అందచేవారు. వీటితో పాటు, కళామందిర్ ఉద్యోగుల పిల్లలకు, అర్హులైన ఇతర విద్యార్థులకు 51 లక్షల రూపాయల మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందచేశారు. వికలాంగ సదన్‌కు చెందిన దివ్యంగ చిన్నారుల ఫ్యాషన్ షో ఈ కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ నటి, యాంకర్ ఝాన్సీ వ్యక్తగా వ్యవహరించగా, ఇందులో పాల్గొన్న ఎంపీ జె సంతోష్‌కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు నిలయంగా కళామందిర్ ఉందన్నారు. అంతే కాకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని చెప్పారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా సేవా రంగంలోని ఐదుగురిని గుర్తించి వారికి 50 వేల రూపాయల నగదు, సేవా రత్న పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళామందిర్ వ్యవస్థాపకులు ప్రసాద్, కళామందిర్ కల్యాణ్, నిజామాబాద్ శాసనసభ్యులు గణేష్‌గుప్తా, జయేష్‌రంజన్, నటులు సత్యదేవ్, హైపవర్‌ఆది, మీనాక్షిచౌదరి, మాజీ జెడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓ పోకిరీ చేతిలో తెలంగాణ కాంగ్రెస్

### రేవంత్ అనుచరుల నుంచి దాసోజుకు బెదరింపు కాల్స్‌పై మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** తెలంగాణ కాంగ్రెస్‌ని ఓ పోకిరీ చేతిలో పెట్టారని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని స్కాంగ్రెస్‌గా అభివర్ణించిన కెటిఆర్.... బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడే వ్యక్తికి పార్టీని అప్పగించడం బాధాకరమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచరులమంటూ గత రాత్రి సుమారు 12.15 గంటల సమయంలో కొందరు తనకు కాల్ చేసి బెదిరించినట్లు బిఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ ట్విట్టర్ వేదికగా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ బెదిరించారని, వారిపై సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించనున్నట్లు దాసోజు తెలిపారు. దాసోజు ట్వీట్‌పై స్పందించిన కెటిఆర్... ఘటనపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని హోం మంత్రి మహమూద్ అలీ,తెలంగాణ డిజిపిని కోరారు. ఇలాంటి ఘటనలను తీవ్రంగా పరిగణించాలని... కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.

# చంద్రబాబు కరెంట్ బిల్లులు పెంచితే వ్యతిరేకించింది కెసిఆరే?

- బషీర్‌బాగ్ కాల్పుల ఘటనతో కెసిఆర్‌కు లింక్ చేయడం విడ్డూరం
- పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కెసిఆర్ డిమాండ్ చేశారు
- నాడు డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్నా చంద్రబాబుకు లేఖ రాశారు
- తెలంగాణ సాధన కోసం గడ్డిపోచలా పదవులు వదులుకున్న నేత కెసిఆర్
- ఎన్నికల్లో కరెంట్‌పై రెఫరెండం కోరుదాం.. : కాంగ్రెస్ నేతలకు మంత్రి హరీశ్‌రావు సవాల్



శుక్రవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కరెంట్ బిల్లులు పెంచితే తీవ్రంగా వ్యతిరేకించింది కెసిఆర్ మాత్రమే అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. బషీర్‌బాగ్ కాల్పులకు కెసిఆరే కారణమని అంటున్నారు. ఇంత కంటే జోక్ ఉంటుందా? తెలంగాణ ఉద్యమం పుట్టిందే విద్యుత్ అంశంపై అని హరీష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారంనాడు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. నాటి సిఎం చంద్రబాబు కరెంట్ బిల్లులు పెంచితే తీవ్రంగా వ్యతిరేకించింది కెసిఆర్ అని హరీష్‌రావు తెలిపారు. 2000 ఆగస్టు 28న బషీర్‌బాగ్ కాలుల్పు జరిగితే అదే రోజు అప్పటికప్పుడు రైతు హృదయంతో కెసిఆర్ స్పందించారు. అధికార పార్టీలో ఉండి డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగుతూ... పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు. ఈ చార్జీలు తెలంగాణ రైతాంగానికి గుదిబండగా మారుతాయని, తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ ఖతమై పోతుందని కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మీరు విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే తెలంగాణ జెండా ఎత్తి పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదే రోజు కెసిఆర్ డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉండి చంద్రబాబుకు లేఖ రాశారని గుర్తు చేశారు. నాడు చంద్రబాబు రైతులను కాల్చి చంపితే... కడుపు రగిలి మా రైతులకు అన్యాయం జరుగుతుందని చెప్పి, బిల్లులు తగ్గించాలని లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని లేఖలో పేర్కొన్నారని హరీష్‌రావు తెలిపారు. ఏదంటే అది మాట్లాడితే సమాజం సహించదని, సమాజం తెలివైనదని, విశ్లేషించుకోగల సామర్థ్యం వారికి ఉందన్నారు. ఉద్యమం పుట్టిందే విద్యుత్‌లో నుంచి అయితే, కాల్పులకు కెసిఆర్ కారణం అనడం సరికాదన్నారు. డిప్యూటీ స్పీకర్, కేంద్ర మంత్రి పదవి, ఎంపీ పదవులను గడ్డిపోచల్లా మాదిరిగా కెసిఆర్ వదిలేశారన్నారు. మీరేమో పదవుల కోసం చొక్కాలను మార్చినట్లు పార్టీలను మారుతున్నారని, కానీ కెసిఆర్ ప్రజల కోసం పదవులను వదులుకున్నారని తెలిపారు. ఇవాళ కేసిఆర్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ వస్తలేదని అంటున్నారు కదా... డైరెక్ట్ వెళ్లి కరెంట్ తీగలను పట్టుకుంటే తెలుస్తుంది కదా, పట్టుకోవాల్సింది బుక్కులు కాదని అని హరీష్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని కుడితిలో పడ్డ ఎలుకల్లా కొట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో చిన్న,సన్నకారు రైతులకు 90శాతం మంది ఉన్నారని, రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బోర్డు బావుల వద్ద మీటర్లు పెడతామని అద్దంకి దయాకర్, సోనియాగాంధీ ఉచిత కరెంట్‌కు వ్యతిరేకమని కాల్వ సుజాత అన్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు కేవలం నాలుగు,ఐదు గంటలు మాత్రమే కరెంట్ వచ్చేదని, రైతులకు ఏడు గంటల కరెంట్ ఇవ్వలేమని అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి స్తే పాత పాలన తెస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని పేర్కొన్నారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎలా ఇచ్చారో... తొమ్మిదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో కరెంట్ ఎలా ఇచ్చామో ప్రజల నుంచి రెఫరెండం కోరుదామని సవాల్ చేశారు. విద్యుత్‌పై కెసిఆర్‌ను ప్రశ్నించడం అంటే సూర్యుడి మీద ఉమ్మేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ విధానం మూడు గంటలు.. కెసిఆర్ నినాదం మూడు పంటలు... బిజెపి నినాదం మతం పేరిట మంటలు... ఎవరు కావాలో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు,బిజెపి పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలన్నారు.

### బహిరంగ విపణిలో విద్యుత్ కొనుగోలుపై

# యూనిట్‌కు రూ.3.43 అదనపు సర్‌చార్జి

### తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నిర్ణయం

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** బహిరంగ విపణిలో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారుల నుండి అదనపు సర్ చార్జి కింద యూనిట్‌కు 3.43 రూపాయల చొప్పున వసూలు చేయాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు నిర్ణయించాయి. అంతకుముందు వార్షిక ప్రతిపాదల్లో అదనపు సర్ చార్జి కింద యూనిట్‌కు 1.07 రూపాయల చొప్పున వసూలు చేయనున్నట్లు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు సమర్పించిన ప్రతిపాదనలో ఈ విషయాన్ని పేర్కొన్నాయి. అయితే దీనికి తాజాగా సవరణ చేస్తూ దాన్ని 3.43 రూపాయలకు పెంచుతూ రూపొందించిన ప్రతిపాదిపాదనను మరోసారి విద్యుత్ నియంత్రణ కమిషన్‌లో డిస్కంలు పిటీషన్లు దాఖలు చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోని చివరి ఆరు నెలలకు స్థిర చార్జీల రూపంలో తాము 6,574.36 కోట్ల రూపాయలను చెల్లించాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో అదనపు సర్ చార్జీని ముందు ప్రతిపాదించనట్లుగా 1.07 రూపాయల నుండి తాజాగా సవరించి 3.43 రూపాయలకు ఆమోదించాల్సిందిగా విద్యుత్ నియంత్రణా కమిషన్‌ను డిస్కంలు కోరాయి. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెండో అర్థ సంవత్సరానికి అంటే అక్టోబరు నుండి 2024 మార్చి నెలాఖరు వరకూ బహిరంగ విపణిలో కరెంట్ కొనుగోలు చేసే వినియోగదారులపై ఈ భారం పడనుంది.

### మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవితపై

## బడా క్రిమినల్ సుఖేష్ సంచలన ఆరోపణలు.. గవర్నర్‌కు లేఖ

### వాడెవడో తెలియదంటూ సుఖేష్‌కు లీగల్ నోటీసు పంపిన మంత్రి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక నేరాలు, మోసాలకు పాల్పడి తీహార్ జైల్లో వున్న బడా క్రిమినల్ సుఖేష్ చంద్రశేఖర్ తాజాగా రాష్ట్ర మంత్రి కెటిఆర్‌తో పాటు ఆయన సోదరి ఎంఎల్‌సి కవితపై సంచలన ఆరోపణలు చేస్తూ తెలంగాణ గవర్నర్ తమిళిసైకి లేఖ రాయడం రాజకీయంగా దుమారం రేపింది. అయి తే సుఖేష్ ఆరోపణలపై కెటిఆర్ తీవ్రంగా స్పందించారు. సుఖేష్ అనేవాడు ఎవడో తనకు తెలియదని, తనపైనా, కవితపైనా అతగాడు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నా మని, దీనిపై వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకుంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కెటిఆర్ వెల్లడించారు. ఈ మేరకు తన లాయర్ ద్వారా తీ హార్ జైల్లో వున్న సుఖేష్ చంద్రశేఖర్‌కు లీగల్ నోటీసులు పంపారు.

కొన్నేళ్లుగా తీహార్ జైల్లో వున్న బడా క్రిమినల్ సుఖేష్ చంద్రశేఖర్ ఢిల్లీ లిక్కర్ కేసులో రాజకీయ నా యకులపై తీవ్రమైన ఆరోపణలు చేయడం కొనసాగుతూనే వుంది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురిపై ఆరోపణలు చేసిన అతడు రాష్ట్ర మంత్రి కెటి ఆర్‌తో పాటు ఎంఎల్‌సి కవితపై అతను మరోసారి తీవ్ర ఆరోపణలు చేశాడు. లిక్కర్ స్కాంలో కవిత, కెటిఆర్‌ల పాత్ర వున్నట్లు తన వద్ద ఆ ధారాలు వున్నాయని, వీటిని తమకు ఇవ్వాలని వారి సన్నిహితులు తనపై ఒత్తిడి తెస్తున్నారని అతను ఆరోపించాడు. ఇందుకుగానూ తనకు వంద కోట్ల రూపాయల నగ దుతో పాటు శంషాబాద్ వద్ద ఖరీదైన భూమి, అసెంబ్లీ సీటు ఇస్తామని ఆశ పెడుతున్నారని చెబుతూ ఏకంగా గవర్నర్ తమిళిసైకి లేఖ రాశాడు. లిక్కర్ స్కాంలో కవిత, కెటిఆర్‌ల పాత్రకు సంబంధించి తన వద్ద వున్న ఆధారాలను సిబిఐకి ఇస్తామని అతను తెలిపాడు.

**వాడెవడో తనకు తెలియదు**

ఇదిలా వుండగా సుఖేష్ చంద్రశేఖర్ ఆరోపణలను మంత్రి కెటిఆర్ ఖండించారు. ట్విటర్ వేదికగా ఆయన స్పందిస్తూ సుఖేష్ చంద్రశేఖర్ అనే వ్యక్తి ఎవరో తనకు తెలి యదని, అతనో మోసగాడు, నేరగాడుగా అందరికి తెలిసిన విషయమని, అతను చేసే అడ్డమైన ఆరోపణలను మీడియా ప్రాధాన్యం ఇవ్వడం మానుకోవాలని ఆయన కో రారు. అతగాడి ఆరోపణలపై తాను చట్టపరమైన చర్యలకు సిద్దమవుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇదే అంశమై శుక్రవారం సాయంత్రం కెటిఆర్ తన లాయర్ ద్వారా తీహార్ జైల్లో వున్న సుఖేష్ చంద్రశేఖర్‌కు లీగల్ నోటీసులు పంపారు. తనపై చేసిన ఆరోపణలకు వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకుంటే తాను తీసుకోబోయే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్దంగా వుండాలని అందులో కెటిఆర్ హెచ్చరించారు.

## భారత్ ప్రగతిపథంలో సహజభాగస్వామి ఫ్రాన్స్

- పారిస్‌లో ప్రధాని మోడీ



**పారిస్, జులై 14:** భారత్‌ప్రగతిపథంలో ఫ్రాన్స్ సహజభాగస్వామి అని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో సుదీర్ఘ మంతనాలు జరిగిన తర్వాత పారిస్‌లోని ఎలిసీ పేలస్‌లో మోడీ గౌరవార్థం ఫ్రాన్స్ అధ్యక్ష దంపతులు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. రెండుదేశాలమధ్య బంధం మరింతగా బలపడుతోందని,తన పర్యటనలోనే ఫ్రాన్స్‌తో విస్తృత స్థాయిలో వివిధ అంశాలపైనా, దీర్ఘకాలిక వీసాలపైనా చర్చలుజరిగినట్లు చెప్పారు. అంతేకాకుండా యూనివర్సిటీల హభాగస్వామ్య ఒప్పందాలు, కొవిడ్19 అనంతరపరిణామాలు, పరిస్థితులపైనా ఇరువురునేతలమధ్య సమగ్ర చర్చకువచ్చాయి. ప్రగతిపథంలో దూసుకువెళుతున్న భారత్‌కు ఫ్రాన్స్ సహజభాగస్వామిగా కొనసాగడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. వచ్చే 25 ఏళ్లకుగాను ఇరువురు సంయుక్తంగా రూపొందించిన రోడ్‌మ్యాప్ మరింత వృద్ధిచెందుతున్న భాగస్వామ్యానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్ భారతీయులకోసం దీర్ఘకాలిక వీసాలను జారీచేసేందుకు అంగీకరించింది. అలాగే భారత్‌లోఫ్రెంచ్ యూనివర్సిటీల క్యాంపస్‌లు ప్రారంభించేందుకు ఒప్పందాలు జరిగాయి. ఈ వ్యూహాత్మక అడుగులు రెండు దేశాలమధ్య విద్య, సాంస్కృతిక సంబంధాలను మరింతగా పెంచుతాయని ప్రధానిమోడీ ధీమా వ్యక్తంచేసారు. బాసిల్లీ పెరేడ్‌లో భారత రాఫెల్ యుద్ధవిమానాలు, ఫ్రెంచ్ యుద్ధవిమానాలతోకలిసి పెరేడ్ నిర్వహించడం భారత్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. రెండు దేశాలమధ్య వృద్ధిచెందుతున్న పరస్పర సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. మిలిటరీ విభాగంలోను రెండు దేశాలమధ్య టైఅప్ ఉంటుందన్నారు. పునరుత్పత్తి విద్యుత్, కృత్రిమ మేథ, సెమికండక్టర్లు, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఒప్పందం జరిగింది.

# అమెరికాలో మినీ ఐపిఎల్ షురూ

- తొలి మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్‌కింగ్స్ బోణీ

**వాషింగ్టన్, జులై 14 :** అగ్రరాజ్యం అమెరికాలోక్రికెట్‌సీజన్ మొదలయింది. అమెరికన్‌క్రికెట్ ఎంటర్‌ప్రైజెస్ తొలిసారి నిర్వహిస్తున్న మేజర్ లీగ్‌క్రికెట్‌టోర్నీ ప్రారంభహం అయింది. తొలిమ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంచైజీ టీమ్ టెక్సాస్ సూపర్‌కింగ్స్ భోణీచేసింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ టీమ్ లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 69 పరుగుల తేడాతో టెక్సాస్ సూపర్‌కింగ్స్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టెక్సాస్ సూపర్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసిది. ఐపిఎల్‌లో సిఎస్కేతరపున సత్తా చాటిన డెవాన్‌కాన్వే అదేజోరుచూపించాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగి 37 బంతుల్లో 55పరుగులుచేసాడు. డేవిడ్‌మిల్లర్ 42 బంతుల్లో 61 పరుగులుచేసి రాణించాడు. 182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సునీల్‌నరైన్ సారథ్యంలోని లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్ వరుస వికెట్లు నష్టపోయింది. జట్టుస్కోరు 20 పరుగులవద్ద ఉన్నపుడే నాలుగు వికెట్లు నష్టపోయింది. ఆండ్రీ రస్సెల్ 34 బంతుల్లో 55పరుగులుచేసాడు. ఇతర బ్యాటర్లు ఎవ్వరూ రాణించలేదు. జట్టులో రసెల్, జస్కారన్ మల్హోత్రా, సునీల్ నరైన్‌మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. ముగ్గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. దీనితో లాస్‌ఏంజెల్స్ నైట్‌రైడర్స్ జట్టు 112 పరుగులకే ఆలౌట్ అయింది టోర్నీని ఓటమితో ఆరంభించింది. టెక్సాస్‌సూపర్‌కింగ్స్ బౌలర్లలో మహ్మద్‌మోసిన్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ విజయంతో టెక్సాస్ సూపర్‌కింగ్స్ జట్టు రెండు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. అమెరికన్‌క్రికెట్ ఎంటర్‌ప్రైజెస్ తొలిసారి అమెరికాలో ఆరు జట్లతో మేజర్‌లీగ్ క్రికెట్ పేరుతోక్రికెట్‌లీగ్‌కు శ్రీకారంచుట్టింది. అందులోభాగంగా లీగ్‌లో తొలిమ్యాచ్ భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఆరుగంటలకు ప్రారంభించారు. ఈ లీగ్ ఓటిటి హక్కులను ఝియో సినిమాస్‌కు వచ్చింది. మినీ ఐపిఎల్‌గా భావిస్తున్న ఈ టోర్నీ ఆరుజట్లతో నిర్వహిస్తారు. వీటిలోమూడు జట్లను ఐపిఎల్‌లోని ఫ్రాంచైజీలయిన చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ సొంతంచేసుకున్నాయి. టెక్సాస్ సూపర్‌కింగ్స్ సిఎస్కే, లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్ కెకెఆర్, ఎంఐ న్యూయార్క్ ముంబయి ఇండియన్స్‌తోపాటు వాషింగ్టన్ ఫ్రీడమ్, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, సియాటెల్ ఆర్కాస్‌జట్లు ఈ లీగ్‌లో పోటీపడుతున్నాయి.



## కుల వృత్తులకు మొదటి విడతలో 35,700 మందికి రూ.లక్ష సాయం

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో నేటి నుండి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల సాయాన్ని సర్కార్ అందించనుంది. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5.28 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం అమలులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 35,700 మంది వృత్తిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం ఇస్తోంది. ఇందుకు 357 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని లెక్కకట్టింది.

నియోజకవర్గానికి 300 మంది చొప్పున ఎంపిక చేసిన వృత్తిదార్లకు సాయాన్ని అందించనుంది. ఈ విధంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 35,700 మంది లబ్దిదారులకు తొలి విడతగా పంపిణీ చేస్తుంది. కాగా రాష్ట్రంలోని కుల వృత్తిదారులను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల చొప్పున సాయాన్ని పంపిణీ చేయాలని నిర్ణయించింది.

ఈ పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతీ నెలా 15వ తేదీ వరకూ లబ్దిదారుల గుర్తించే ప్రక్రియ జరుగుతుంది. తదుపరి 15వ తేదీ నుండి ఎంపిక చేసిన లబ్దిదారులకు లక్ష రూపాయల చొప్పున అందిస్తుంది. ఈ సొమ్ముతో వారి వృత్తికి సంబంధించిన పరికరాలు, వస్తువుల కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది. ఈ సొమ్మును తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని అధికవర్గాలు వెల్లడించాయి.

## వింబుల్డన్ రేసు నుంచి బోపన్న జోడీ ఔట్!

**వింబుల్డన్, జులై 14 :** భారత స్టార్ రోహన్ బోపన్న జోడీ వింబుల్డన్‌లో పోరాడి ఓడింది. బోపన్న, మాత్యూ ఎబ్డెన్‌జోడీ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్ రేసునుంచి నిష్క్రమిం చింద.ఇ సెమీఫైనల్స్‌లో వెస్లీ కులోఫ్, నీల్ కుప్స్కీ ద్వయాన్ని ఎదుర్కొన్న బోపన్న జోడీ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఈ మ్యాచ్‌లో 5-7,4-6 తేడాతో వరుస సెట్లలో



బోపన్న జోడి ఓడిపోయింది. దీనితో వింబుల్డన్ రేసునుంచి ఇంటిదారిపట్టింది. అలాగేప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్‌కు షాకిచ్చిన స్విటోలినాకూడా వింబుల్డన్‌నుంచి తప్పుకుంది. మార్కెటా వొండ్రోసోవాతో జరిగిన మ్యాచ్‌లో స్విటోలినా ఓటమి చెందింది. మరో సెమీఫైనల్‌లో రెండోసీడ్ ఆరియానా సబలెంకను ఆరోసీడ్ ఆన్స్ జెబ్యూర్ ఓడించింది. వరుసగా రెండోసారి వింబుల్డన్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ రెండుమ్యాచ్‌ల్లో నెగ్గిన జెబ్యూర్, వొండ్రుసోవా, ఇద్దరూ శనివారం జరిగే టైటిల్‌పోరులో తలపడతారు.

# విండీస్‌పై పట్టు బిగిస్తున్న భారత్

### రెండోరోజు ఆటలో 162 పరుగుల ఆధిక్యం

### సెంచరీలతో చెలరేగిన రోహిత్, జైస్వాల్‌లు

**రోసేవూ(డొమినికా), జులై 14 :** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో టీమిండియా పట్టు బిగిస్తోంది. అరంగేట్రం ఓపెనర్ యువ ఆటగాడు యశస్విజైస్వాల్ 143 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 103 పరుగులుచేసి సెంచరీలతో కదం తొక్కడంతో రెండో ఇన్నింగ్స్‌లో మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చే అవసరం లేకుండా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరుదిశగా సాగుతోంది. రెండోరోజు ఆటముగిసే సమయానికి 312/2తో నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 80తో తొలిఇన్నింగ్స్ కొనసాగించిన భారత్‌ను రోహిత్, జైస్వాల్‌జోడి ముందుకు నడిపించింది. వెస్టిండీస్ టీమ్ మొత్తం చేసిన 150 పరుగులను వికెట్ నష్టపోకుండా దాటేసింది. తొలి వికెట్‌కు 229 పరుగులుజోడించారు. తొలిరోజుతోపోలిస్తే ఆచితూచి బ్యాటింగ్‌చేసిన రోహిత్‌శర్మ, జైస్వాల్‌లు వీలు చిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపారు. రెండోరోజు లంచ్ సమయానికి భారత్ 146 పరుగులతో వికెట్ నష్టపోకుండా నిలిచింది. రెండోసెషన్‌లో భారత బ్యాటర్లు వేగం పెంచారు. షాట్లకు యత్నిస్తూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 215 బంతుల్లో వందపరుగుల మైలురాయిని డెబ్యూమాన్ యశస్విజైస్వాల్ అందుకున్నాడు. వెస్టిండీస్‌పై సెంచరీచేసిన మూడో భారత క్రికెటర్‌గా నిలిచాడు. రోహిత్‌శర్మ 2013 లోను, ప్రథ్వీషా 2018 లోను చేస్తే జైస్వాల్ నేడు వెస్టిండీస్ గడ్డపైనే చేసాడు. అరంగేట్రం టెస్ట్ మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన 17వ భారత ప్లేయర్‌గా యశస్వి నిలిచాడు. కెప్టెన్ రోహిత్‌కూడా సెంచరీతో ఆకట్టుకున్నాడు. అతనాజె బౌలింగ్‌లో ఫోర్‌కొట్టి సెంచరీపూర్తిచేసుకున్న రోహిత్ 103 పరుగులతర్వాతబంతికే వెనుతిరిగాడు. దీనితో 229 పరుగులవద్ద తొలివికెట్ భాగస్వా మ్యానికి తెరపడింది. హిట్‌మ్యాన్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్‌గిల్ ఆరుపరుగులకే ఔట్ అయ్యాడు. రోహిత్ గిల్ తర్వాతక్రీజులోకి వచ్చిన విరాట్‌కోహ్లీ 36 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. జైస్వాల్‌కూడా అండగా నిలుస్తూ బ్యాటింగ్‌కొనసాగించాడు. రెండోరోజు ఆటముగిసేసమయానికి భారత జట్టు రెండు వికెట్ల నష్టానికి 312 పరుగులుచేసింది. ప్రస్తుతం భారత్ 162 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.



## రోడ్డుప్రమాద క్షతగాత్రురాలికి చంద్రబాబు పరామర్శ

### కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఆమెను ఇంటివద్ద దిగబెట్టి రావాలని సిబ్బందికి ఆదేశం

**అమరావతి, జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు హఠాత్తుగా రోడ్డుపై పడిపోయారు. అటుగా ప్రయాణిస్తున్న టిడిపిఅధ్య క్షుడు చంద్రబాబు గమనించి వారిని పరామర్శించారు. వివరాలిలా ఉన్నాయి. శుక్ర వారం సాయంత్రం ప్రకాశంబ్యారేజ్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు సీతానగరంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. అదే సమ యంలో ఆ మార్గంలో వెళ్తున్న చంద్రబాబు గమనించి తన కాన్వాయ్ నుంచి దిగి ఇద్దరు మహిళలను పరామర్శించారు. వీరికి కాన్వాయ్‌లోని మెడికల్ ఆఫీసర్ ద్వా రా ప్రాథమిక చికిత్సఅందించారు. స్వల్పంగా గాయపడిన మహిళకు తాడేపల్లి హెల్త్ సెంటర్‌లో వైద్యంచేయించి,తన కాన్వాయ్‌లోని వాహనంద్వారా గాయపడిన మహి ళలను ఆమె ఇంటివద్ద దిగబెట్టి రావాలని చంద్రబాబు తన సిబ్బందిని ఆదేశించారు.

# విజయ్ ఆంటోనీ చిత్రం 'హత్య'

బిచ్చగాడు-2 మూవీతో ఈ మధ్య సూపర్ హిట్ అందుకున్న తమిళ హీరో విజయ్ ఆంటోనీ ..మరో సినిమాతో అలరించటానికి రెడీ అవుతున్నారు.. సరికొత్త లైన్‌తో క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌తో తెరకెక్కించిన 'హత్య' మూవీతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నారు.. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈసినిమాలో విజయ్ ఆంటోనీ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. రితికా సింగ్, మీనాక్ష చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఈ సినిమాను తెలుగులో భారీఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్‌చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హక్కులను సురేష్ ప్రొడక్షన్స్, ఏషియన్ సినిమాస్ సొంతం చేసుకుంది.. ఈ రెండు డిస్ట్రిబ్యూషన్





సంస్థలు కలిసి 'హత్య' మూవీని ఈనెల 21న విడుదల చేస్తున్నాయి. రీసెంట్‌గా ఈ మూవీనుంచి రిలీజ్ అయిన ఎవరు నువ్వు? అంటూ సాగే లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన హత్య మూవీలో విజయ్ ఆంటోనీ కంప్లీట్ మేకోవర్‌తో, సరికొత్త లుక్‌లో కన్పించనున్నారు. లోటస్ పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై,, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌విఎస్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో మురళీ శర్మ, మీనాక్షి చౌదరి, జాన్ విజయ్, రాధిక శరత్‌కుమార్, సిద్ధార్థ్ శంకర్, అర్జున్ చిదంబరం, కిశోర్ కుమార్, సంకీత్ బోరా తదితరులు నటిస్తున్నారు.

# 'అసురగణ రుద్ర' నుంచి గీతం

నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న మెడికల్ క్రైమ్ థ్రిల్లర్ 'అసురగణ రుద్ర'.. మురళీ కాట్రగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని కమ్మల ప్రొడక్షన్స్ పతాకంపై మురళీ వంశీ నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి నీ కనుల లో.. పాటను విడుదల చేశారు.. శేఖర్‌చంద్ర ఈ పాటని మళ్లీమళ్లీ వినాలన్పించేలా బ్యూటిఫుల్ మెలోడీ కంపోజ్ చేశారు. సిద్ధార్థ్ మీనన్ లైవ్లీగా పాడిన ఈ పాటకు నికేష్‌కుమార్ దాసగ్రంథి



ఆకట్టుకునే సాహిత్యం అందించారు.. ఈ పాటలో లీడ్‌పెయిర్ మధ్య కెమిస్ట్రీ చాలా ప్రజంట్‌గా ప్రజెంట్ చేశారు.. మురళీశర్మ, ఆమని, శత్రు, అమిత్, అభినయ, దేవీ ప్రసాద్ లాంటి ప్రముఖ తారాగణం ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'మయాబజార్ ఫర్ సేల్' వెబ్‌సిరీస్

ప్రముఖ డిజిటల్ మాధ్యమం జీ5 త్వరలోనే 'మయాబజార్ ఫర్ సేల్' అనే సరికొత్త మల్టీస్టారర్ తెలుగు వెబ్‌సిరీస్ ఒరిజినల్‌ను అందించనుంది.. వివిధ కథ, కథనాల ద్వారా సెటైరికల్ డ్రామాగా రూపొందుతోంది.. మాయాబజార్ ఫర్ సేల్ వెబ్‌సిరీస్ గేటెడ్ కమ్యూనిటీలోని కుటుంబాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలతో రూపొందుతోంది.. జీ5తో పాటు రానా దగ్గుబాటికి సంబంధించిన స్పిరిట్ మీడియా బ్యానర్ కలిసి సునిశితమైన , హృద్యమైన డ్రామాగా మాయా బజార్ ఫర్‌సేల్ ను రూపొందిస్తున్నారు.. గేటెడ్ కమ్యూనిటీలోని కుటుంబాల మధ్య కథ తిరుగుతూ ఉంటుంది.. గౌతిమి చిల్లగుట్ల దర్శకత్వం వహించారు. ఈసిరీస్ ఈనెల 14నుంచి జీ5లో



స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నవదీప్ మాట్లాడుతూ, యంగ్ టీమ్‌ను,. కొత్త ప్రొడక్షన్స్‌ను స్క్రీన్‌పై తీసుకొస్తున్న మా రానాకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. మాయాబజార్‌లో పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, మాయాబజార్ మూడో ఎపిసోడ్ చూశామని, అద్భుతంగా వచ్చిందన్నారు. ఇంతమంది నటీనటులను ఒకే చోట చేర్చటం చాలా కష్టమైన పని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నటుడు వీకే నరేష్, దర్శకురాలు గౌతమి, సంగీత దర్శకుడు జెర్రీ, లిరిక్ రైటర్ ఉమ, రైటర్ శ్వేత, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ప్రణవ్, హరతేజ, రవి వర్మ, సీనియర్ నటి గీతా, జీ5 కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ సాయితేజ, ప్రముఖ హీరోయిన్ ఇషారెబ్బా తదితరులు మాట్లాడారు.

# 'రాజంపేట రాణి' లిరికల్ సాంగ్



సాయికుమార్, ఆదిత్యాఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ ప్రధాన పాత్ర ధారులుగా శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈచిత్రంలోని రాజంపేట రాణిని అంటూ సాగే ప్రత్యేక పాటను శేఖర్ మాస్టర్ విడుదలచేశారు.. సత్య కశ్యప్ సంగీతం అందించారు.. శాంతి స్వరూప్ సాహిత్యం అందించిన ఈపాటను గీతామాధురి ఆలపించారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ, జబర్దస్త్ ఆర్టిస్టుగా శాంతి కుమార్ అందరికీ పరిచయమే అన్నారు. ఇపుడు ఒక అడుగు ముందుకేసి సినిమాకు దర్శకత్వ బాధ్యత తీసుకున్నారని అన్నారు. తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు.. కార్యక్రమంలో శాంతికుమార్ తదితరులు మాట్లాడార. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# షూటింగ్‌కు గంట ముందు లుక్‌టెస్ట్

**ఉదయనిధి స్టాలిన్, వడివేలు, ఫహద్ ఫాసిల్, కీర్తిసురేష్ ప్రధాన పాత్రలు పోషించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'మామన్నన్'. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం తమిళంలో సంచలన విజయం సాధించింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేశారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈ నేపథ్యంలో కీర్తిసురేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.**

**నాయకుడు విజయం ఎలాంటి ఆనందాన్ని ఇచ్చింది?**

మామన్నన్ తమిళంలో గొప్ప విజయం సాధించింది.. ఈసినిమాలో ఓ కామన్ ఎమోషన్ ఉంది. ఆ ఎమోషన్ తెలుగు ప్రేక్షకులకు కూడ కనెక్ట్ కావటం గొప్పఆనందాన్ని ఇచ్చింది.

**దర్శకుడు ఈ కథ చెప్పినపుడు ఎలా అన్పించింది?**

మారి సెల్వరాజ్ గారి దర్శకత్వంలో పనిచేయాలని ప్రతి హీరోయిన్‌కు ఆసక్తి ఉంటుంది.. ఆయన కథలో అమ్మాయిలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది.. ఆయన కథ చెప్పినపుడు చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. అయితే ఆయన చెప్పినదానికంటే నాలుగు రెట్లు ఇంపాక్ట్‌ఫుల్‌గా సినిమా తీశారు.. చిన్నగా మొదలైన గొడవ అది ఎంతటికి దారితీస్తుందో అని చాలా బ్రిలియంట్‌గా చూపించారు.. ఈ ఎమోషన్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటం సంతోషాన్నిచ్చింది.

**మీ పాత్రకు మంచి స్పందన వస్తోంది కదా.. దర్శకుడు ఈ పాత్ర గురించి చెప్పినుడు మీరు ఎలా ప్రిపేర్ అయ్యారు?**

ఈచిత్రం నాకు ముందు లుక్ టెస్ట్ చేయలదేఉ. సింపుల్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసుకున్నారు దర్శకుడు.. మామూలుగా జీన్స్ షర్ట్, షూ వేసుకునే ఓ మామూలు అమ్మాయిని.. షూటింగ్‌కి గంట ముందు లుక్ టెస్ట్ చేసి ఫైనల్ చేశారు.. మీరు గమనిస్తే ఉదయనిధిగారిది, నాది ఒకే డ్రెస్ స్టయిల్ ఉంటుంది. నాకు షర్ట్ లేకపోతే మీ షర్ట్ వేసుకోవచ్చు... కదా అని ఆయనతో సరదాగా అన్నా (నవ్వుతూ).. ఇంటర్వెల్‌లో కొందరు అమ్మాయిలు వచ్చి మీ డ్రెస్సింగ్ బాగుందని అన్నారు.అలా సింపుల్‌గా కాజువల్‌గా ఉండటం వారికి కనెక్ట్ అయ్యింది.

**స్టాలిన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**


ఉదయనిధి స్టాలిన్ గారు చాలా ఫన్‌పర్సన్.. ఆయనలో చాలా హ్యూమర్ ఉంటుంది. సెట్‌సలో చాలా జాలీగా ఉంటారు. ఈసినిమా ఎంత ఇంటెన్స్‌గా ఉంటుందో దానికి పూర్తి విరుద్ధమైన వ్యక్తిత్వం ఆయనది.. చాలా సరదాగా ఉంటారు.. ఆయనతో వర్క్ చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**వడివేలు ఇందులో సీరియస్ రోల్ చేశారు కదా.. ఆయనిన అలాంటి పాత్రలో చూడటం మీకు ఎలా అన్పించింది?**

వడివేలుగారు అద్భుతమైన యాక్టర్.. ఆయన ఇలాంటి పాత్రలు మరిన్నిచేయాలి.. హాస్యమే కాదు ఇలాంటి సీరియస్ రోల్స్ కూడ ఆయన అద్భుతంగా పండిస్తారు.

**రెహమాన్ మ్యూజిక్ గురించి చెప్పండి?**

రెహమాన్‌గారు ఇచ్చిన ఆర్‌ఆర్ ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ.. థియేటర్‌లో ఆడియెన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు.. వడివేలుగారికి చేసిన పాట, అలాగే నేను, ఉదయ్ గారు చేసిన పాటకు కూడ అద్భుతమైన స్పందన వస్తోంది.. కమ్యూనిజం నేపథ్యంలో వచ్చే పాట.. అందులో డ్యాన్స్‌ని ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదించటం ఆనందాన్ని ఇచ్చింది.




# 'నేను సూపర్ ఉమెన్ షో'

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' తాజాగా నేను సూపర్ ఉమెన్ -సౌత్ ఇండియాలోనే అతిపెద్ద బిజినెస్ రియాలిటీ షోను నిర్వహిస్తోంది.. ఈనెల 21న నుంచి ప్రతి శుక్ర, శనివారాల్లో ఈ రియాలిటీ షో స్ట్రీమింగ్ కానుంది.. ఈ షో మహిళా దృఢసంకల్పకానికి నాందిగా నిలవనుంది. తొలివారంలోనే ఏంజెల్స్ మహిళా ఆఫన కంపెనీస్‌లో రూ.1.35 కోట్లు పెట్టుబడులను పెట్టారు.. ఇన్వెస్ట్‌మెంట్ మాత్రమే కాకుండా ఈ షో ద్వారా ఒక మహిళ, ఏంజెల్స్ యొక్క మెంటార్‌షిప్ , కార్పస్‌ఫండ్ కూడ అందుకోవచ్చని తెలిపింది.. ఈ షో ద్వారా వచ్చే కంటెస్టెంట్స్ అందరూ కూడ, ఏంజెల్స్ వద్ద నుంచి ఫండింగ్ , వారి మెంటార్‌షిప్, కార్పస్‌ఫండ్ పొందే విధంగా ఆహా ఈ షోను తీర్చిదిద్దింది.ఈ షోకు శ్రీరామచంద్ర హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో సక్సెస్‌ఫుల్ వ్యాపారవేత్తలున్నారు..

# ఇంతటి ప్రేమ చూపిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్: విజయ్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం 'బేబి'. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మిస్తున్నారు.. సాయిరాజేష్ దర్శకత్వం వహిస్తు న్నారు.. ఇప్పటికే బేబి మూవీ నుంచి విడుదలైన సాంగ్స్ సెన్సేషన్ క్రియేట్ చేశాయన్నారు.. విజయ్ బుల్గానిన్ ఇచ్చిన సంగీతం సినిమాకు ప్రాణంగా నిలిచిందన్నారు. టీజర్, ట్రైలర్‌తో సాయి





రాజేష్ రాసిన డైలాగులు ఆకట్టుకున్నాయి. ఈచిత్రం ఈనెల 14న రిలీజ్ అయ్యింది.. అయితే ఈనెల 13న వేసిన ప్రీమియర్స్‌కు అద్భు తమైన స్పందన వచ్చింది.. విజయ్ దేవర కొండ ఈ ప్రీమియర్ షోను వీక్షించారు.. అనం తరం మేకర్స్ మీడియాతో మాట్లా డారు.. ప్రముఖ హీరో విజయ్ దేవర కొండ మాట్లాడుతూ, సాయి రాజేష్‌ను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు.. ఎస్‌కేఎన్, దీరజ్‌లను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఆనంద్, వైష్ణవి, విరాజ్ అశ్విన్ అద్భుతంగా నటిం చారని అన్నారు.. కార్యక్రమంలో సాయి రాజేష్, ప్రముఖ దర్శకుడు మారుతి, అనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్, ప్రముఖ హీరోయిన్ రాశీఖన్నా తదితరులు మాట్లాడారు. తమిళంలో సైరన్,రఘు తార, రివాల్వర్ రీటా చిత్రాలు చేస్తున్నాను.. తెలుగులో చిరంజీవిగారి భోళాశంకర్ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.

# మోహన్‌లాల్ పాన్‌ఇండియా మూవీ

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ.. వృషభ.. రీసెంట్‌గా సినిమా గురించి అనౌన్స్‌మెంట్ రాగానే అంచనాలు పెరిగాయని. అందరిలోనూ మళ్లీ ఆసక్తి నెలకొందని వైకాపా నేత అభినందలు అందించారు.. 2014లో భారీ బడ్జెట్‌తో వృషభ చిత్రం తెరకెక్కుతోందని తెలిపారు. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఇంటెన్స ఎపిక్ డ్రామాగా ఈ



చిత్రాన్ని రూపొందించనున్నట్టు తెలిపారు.విజువల్ వండర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సందర్భంగా ఏషియన్ స్టూడియోస్ అధినేత,నిర్మాత అభిషేక్ వ్యాస్ మాట్లాడారు. ఈచిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించేలా సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అభిమానులు ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ నంద కిషోర్, రోషన్ మేక, బాలాజీ టెలీఫిల్మ్స్ , కనెక్ట్ మీడియా సమర్పణలో ఏవిఎస్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ ఈనెల తర్వాత ప్రారంభం కానుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా 4500 స్క్రీన్స్‌లో మలయాళ, తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుందని తెలిపారు..

# విజయ్ సేతుపతి 'మహారాజా'



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన మైల్‌స్టోన్ 50వ చిత్రం కోసం ప్యాషన్ స్టూడియోస్, ది రూల్ అండ్ థింక్ స్టూడియోస్‌తో కలిశారు.. గతంలో 'కురంగు బొమ్మై' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన నితిలన్ సామినాథన్ ఈచిత్రాన్ని దర్శకత్వం వహిస్తున్నారు.. మహారాజాలో అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, నట్టి నటరాజన, మరి కొంత మంది ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కన్పించనున్నారు. చిత్రీకరణ పూర్తయిన ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి.. ట్రైలర్, ఆడియో ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ విడుదలపై త్వరలో మేకర్స్ ప్రకటన చేయనున్నారు.



# వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి..



'చావు కూడ ఆపెళ్లిలాంటిదే బ్రదర్'.. అని పాడుకున్నంత ఈజీకాదు జీవితపు అంతమఘట్టం. ఈ భూమ్మీద నుంచి గౌరవప్రదంగా నిష్ట్ర మించాలనే ఉంటుంది. ఎవరికైనా. కానీ అనాథల మాటేంటి? అయినవాళ్ల ఆదరణలేని అభాగ్యుల సంగతేంటి? అలాంటి వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి సగౌరవంగా సాగనంపుతున్నారు వర్షవర్మ.. మానవతకు నిలువెత్తు రూపం లాంటి ఓ సేవామూర్తి స్ఫూర్తి తెలుసుకుందాం..

కొవిడ్ రెడో దశ. నా ప్రాణ స్నేహితురాలు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందై ఆసుపత్రిలో చనిపోయింది. ఇంటికి తీసుకెళదామంటే సాయంత్రం వరకు అంబులెన్స్ దొరకలేదు. కొందరు బయపడితే.. ఇంకొందరు చాలా పెద్దమొత్తం డబ్బులు అడిగారు. చివరకు 4 కి.మీ. దూరంలోని ఇంటికి తీసుకెళ్లడానికి రూ. 25వేలు ఇవ్వాల్సొచ్చింది. మేమంటే ఎలాగోలా చెల్లించాం. ఆసుపత్రి ఖర్చుతో చితికిపోయిన వారికిది అదనపు భారమేగా అనిపించింది. ఇలాంటి వాళ్లకి సాయపడాలని అద్దెకు వాహనాన్ని తీసుకొని అంబులెన్స్, శవాలు తీసుకెళ్లే వాహనాలు ఏర్పాటు చేశా' అంటారు 44 ఏళ్ల వర్ష. ఈవిడది లఖ్‌నవూ. చావు భయంతో సొంతవాళ్ల దేహాలను ఆసుపత్రుల్లో, రోడ్ల పక్కన వదిలేస్తున్న సంఘటనలు చూశాక వాళ్ల దహన కార్యక్రమాలూ ఆవిడే చూసుకోవడం మొదలుపెట్టారు. 'తొలి దహన కార్యక్రమం తర్వాత కొద్దిరోజులు అన్నం సహించలేదు. నిద్ర కరవైంది. నిజానికి డాక్టర్ అవ్వాలనుకున్న నేను.. ఓ యాక్సిడెంట్‌లో చనిపోయిన వ్యక్తిని చూసి ఆలోచన మానుకున్నా. ఆ ట్రామా నుంచి బయటపడటానికి కొన్ని నెలలు పట్టింది. నన్ను అమ్మానాన్న ఆటలవైపు మళ్లించడానికి అదే కారణ'మనే వర్ష జూడోలో జాతీయస్థాయి క్రీడాకారిణి, రచయిత్రి.

**ఆమె బాధ చూసి......** నిజానికి ఆమె సేవా ప్రయాణం చిన్నప్పట్నుంచే ప్రారంభమైంది. అమ్మా నాన్నల్ని చూసి 16వ ఏట నుంచే మతిస్థిమితం లేనివారు. ఇల్లులేని వృద్ధులను ఆదరించి ఆశ్రమాల్లో చేర్చడం, ఆహారం వైద్యసాయం అందివ్వడం చేసేవారు. 2015లో 'ఏక్ కోషిష్ ఐసే భీ' సేవాసంస్థని ప్రారంభించినామె. కొవిడ్ నుంచి అంతిమ సంస్కార కార్యక్రమాల్నీ దానిలో చేర్చారు. 'లఖ్‌నవూ మెడికల్ హబ్. ఎక్కడెక్కడ్నుంచో చికిత్సకు వస్తుంటారు. నయమయ్యాక అంబులెన్స్ అవసరమైనా, చనిపోయాక శరీరాన్ని తీసుకోవాలన్నా పేదవాళ్లకి తలకు మించిన భారం. అనాథలు, వైద్యపరీక్షల కోసం శరీరాలు ఇచ్చినవాళ్లు. ఎవరికైనా సరే అంతిమ యాత్ర గౌరవంగా జరగాలి. దాదాపు 5వేల అంత్యక్రియలు చేశా. వారివారి మతాలు కనుక్కొని మరీ నిర్వహిస్తా'ననే ఆవిడ చదువుకు దూరమైన పేదపిల్లలను స్కూలు బాట పట్టిస్తున్నారు. కొవిడ్ సమయంలో తండ్రికి అంత్యక్రియలు చేస్తూ రోదిస్తున్న అమ్మాయిని ఊరడిస్తోంటే. 'నిన్న తమ్ముడు, ఈ రోజు నాన్న.. ఇప్పుడే అన్నయ్యా చనిపోయాడన్ని వార్తొచ్చింది. అమ్మెలాగుందో తెలియదు. ఒంటరిగా మిగిలా'నని వెక్కి వెక్కి, ఏడ్చింది. కొవిడ్ తర్వాత అలాంటి ఎందరినో చూశాక ఒంటరైన పిల్లలకు ఆదారం చూపించడం, చదువు చెప్పించడం ప్రారంభించానంటారు. తన సేవలకు ఎన్నో పురస్కారాలందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ జాబితాలోనూ చోటు దక్కించుకున్నారు.

**డబ్బే కానక్కర్లేదు....** 'మొదట్లో నా సొంతడబ్బులే తర్వాత సోషల్ మీడియా సాయం తీసుకునేదాన్ని. డబ్బు రూపేణానే కాదు.. మాట, వస్తు ఇలా తోచిన రూపంలో సాయపడమనేదాన్ని. ఇతర ఎన్‌జిఓలు, ప్రభుత్వంతోనూ కలిసి నడుస్తున్నా'ననే వర్ష కౌన్సెలింగ్, గృహహింస, డ్రగ్ అడిక్షన్ వంటి ఎన్నో అంశాల్లో తోడ్పడుతున్నారు. 'మావారు ఇంజినీర్, కొవిడ్ సమయంలో నాకేమైనా అవుతుందేమోనని భయపడ్డారు. సాయానికి రమ్మన్నా 'నువ్వు కావాలంటే చావు.. మాకు చావాలని లేద'నేవారు. అప్పుడు కాస్త బాధపడేదాన్ని. కానీ మా అమ్మాయి మాత్రం నిన్ను చూస్తే గర్వంగా ఉంది అంది. ఆమాట, నా నుంచి సాయం పొందిన నిస్సహాయుల కళ్లల్లో కనిపించే ఆనందమే నాకు బలాన్నిస్తుంటాయి. వాటి ముందు ఏదైనా చిన్నదేనంటారు వర్ష. ఉత్తర్‌ప్రదేశ్‌కే పరిమితమైన సేవల్ని దేశావ్యాప్తం చేయడం ఆమె కలట. ❑

# సాంత్వననిచ్చే కలబంద !



పెరట్లో పెంచుకునే కలబంద.. సౌందర్య పోషణలో కీలకంగా పని చేస్తోంది. అందుకే ఇప్పుడు జెల్‌లూ, సబ్బులూ, షాంపూలూ.. అన్నీ దీని మేళవింపుతోనే. మరి దీన్ని మనం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకుందాం..

- కలబందలోని యాంటీ ఆక్సిడెంట్‌లూ, పోషకాలు చర్మాన్ని శుభ్రపరచడమే కాకుండా కావాల్సిన పోషణను అందిస్తాయి. ఇందుకోసం కలబంద గుజ్జులో అరచెంచా ఓట్‌మీల్, చెంచా తేనె కలిపి ముఖానికి రాసి ఆరనివ్వండి. ఆపై చల్లటి నీళ్లతో కడిగేస్తే మోము మెరిసిపోతుంది.
- వయసు మళ్లిన వారిలా ముఖంపై గీతలూ, ముడతలూ వేధిస్తోంటే..కలబంద గుజ్జులో కాస్త పెరుగు కలిపి ముఖానికి రాసేయండి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య దూరమవుతుంది.
- మొటిమలు వచ్చినా, అవి పోయాక వాటి మచ్చలు కనిపించినా.. అమ్మాయిల్లో ఆందోళన మొదలవుతుంది. వీటిని తగ్గించడంలో కలబందకు మించింది లేదంటారు సౌందర్య నిపుణులు కలబంద గుజ్జులో రెండు చుక్కల గులాబీనూనె కలిపి ముఖానికి రాయండి. దీన్ని కాసేపు అలానే వదిలేస్తే సరి. చర్మానికి పోషణ అంది ఉపశమనం కలుగుతుంది.
- అలోవెరా జెల్ సూర్యకాంతి వల్ల కమిలి పోయిన చర్మానికి సాంత్వనను చేకూరుస్తుంది. అతినీల లోహిత కిరణాల వల్ల దెబ్బతిన్న చర్మాన్ని బాగుచేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గిస్తాయి. గాయాలు మానేలా చేస్తాయి. ❑

# వర్షంలో స్టయిల్‌గా పాంచోస్..





చిటపట చినుకులను ఆనందించాలి. తడవకుండా మెరిసిపోవాలి. కొత్తగా ఉండాలి. స్టయిల్‌గా కనిపించాలి. మబ్బు పట్టిన సమయమైనా ముసురు పట్టిన రోజులైనా డ్రెస్‌కు అడ్రెస్‌గా ఉంటూ టెన్షన్ ఫ్రీగా గడిపేయాలనుకునేవారికి డిజైనర్ వాటర్ ఫ్రూఫ్ పాంచోస్ రెడీ టూ వేర్‌గా ఆకట్టుకుంటున్నాయి.








## చెలి చిట్కా

బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది

## ఆరోగ్య భాగ్యం

# చెవి నుండి చీము కారడం





డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

చెవి నుండి బైటికి వచ్చే ఏదైనా స్రావాన్ని 'ఓటోరియా' లేదా 'ఇయర్ డిస్‌ఛార్జ్' అంటారు. ఇది 17% పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది బాలికల కన్నా బాలురుల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

**కారణాలు :** స్టెఫ్టోకాకస్ న్యూమోనియా, హెచ్ ఇన్‌ఫ్లుయెంజా మీజిల్స్ వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎక్కువగా మధ్యచెవి ఇన్ఫెక్ట్ అయి స్రావాలు వస్తాయి. చిన్నప్పుడు తల్లిదండ్రుల్లో ఈ చెవి సమస్య ఉన్నప్పుడు పెద్దయ్యాక వారి పిల్లలకు వచ్చే ఆస్కారం ఎక్కువ. అపరిశుభ్రత, జనసమర్ధ్యమునాన మురికి వాడల్లో నివసించే పిల్లలు, బాటిల్‌లో పాలు త్రాగే పిల్లలో , పొగ త్రాగేవారి పిల్లల్లో క్రానిక్‌గా, తీవ్రంగా ఈ సమస్య ఉంటుంది. పసిపిల్లలకు వస్తే వ్యాధి తీవ్రత ఎక్కువ రోజులుండడం కాకుండా తిరగబెట్టే అవకాశం అధికమే. ఇది వానకాలంలో, చలికాలంలో ఎక్కువగా, తరుచుగా వస్తుంది. జలుబు చేసినపుడు నీటిలో మునగడం వల్ల బీక్టీరియా, వైరస్ వంటి సూక్ష్మ జీవులు యుస్టేషియన్ ట్యూబ్ ద్వారా గొంతు నుంచి చెవిలోకి ప్రవేశించే అవకాశం ఉండి చెవిలోని ఇయర్ డ్రమ్ వెనుక ఉన్న చిన్న స్థలంలో నీరు, చీము చేరి నిండిపోవడంతో ఇయర్ డ్రమ్‌పై ప్రెషర్ పెరిగి నొప్పి, చీము కారడం ఉంటుంది. కర్ణభేరి పగిలినపుడు, కర్ణభేరికి రంధ్రం పడినపుడు వెలుపలి చెవికి ఫంగల్ ఇన్ఫెక్షన్‌స వచ్చినప్పుడు, పుర్రె ఎముకలు ఫ్రాక్చర్ అయినపుడు, గ్రహణం మొర్రివంటి పుట్టుకలో అంగవైకల్యం ఉన్న పిల్లల్లో, స్విమ్మర్స్ ఇయర్ ఉన్న, కోలీస్టయటోమా, కేన్సర్ ట్యూమర్స్, మాలిగ్నెంట్ ఎక్స్‌టర్నల్ ఓటైటిస్ ఉన్నప్పుడు చెవి నుండి స్రావాలు కారుతుంటాయి.

**రకాలు :** ఒక చెవి లేదా రెండు చెవుల నుండి స్రావాలు కన్పించవచ్చు సాధారణంగా 5 రకాల స్రావాలు చెవిలో కన్పిస్తాయి.

**1. చెవి గుబిలి :** ఇది చెవిలో సహజ సిద్ధంగా ఉత్పత్తి అయ్యే ద్రవం. ఇది తెలుపు, పసుపు, గోధుమ రంగులో చెవిని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడానికి, ఇన్ఫెక్షన్ నుండి రక్షించడానికి చెవుల్లోని సెరూమిన్ గ్రంథులుత్పత్తి చేస్తాయి. ఇవి ఈత కొట్టేటప్పుడు, తలస్నానం చేసినప్పుడు, నీటిలో మునిగినప్పుడు, చెవిలో నీళ్ళు పోయినప్పుడబు కారుతున్నట్లు ఉంటుంది.

**2. నీళ్ల వంటి ద్రవం..** ఈతకొట్టడం, తలస్నానం చేయడం, నదులు, తీర్థాలు, జలపాతాల్లో మునగడం వల్ల, వర్షాకాలంలో తడవడం వల్ల చెవిలోకి నీళ్ళు పోతాయి. వెలుపలి, మధ్య చెవి నుండి తడిగా ఉంటుంది. ఒక్కోసారి చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు, దెబ్బలు, ఆక్సిడెంట్స్ వల్ల కూడా చెవి నుండి క్లియర్ ఫ్లూయిడ్ వస్తుంది. మధ్య చెవిలోకి పోయిన ద్రవం ఇన్ఫెక్షన్ కలిగించి చీముగా మారుతుంది.

**3. రక్తం :** చెవిలో పిన్నులు పెట్టి త్రిప్పడం వల్ల గీరుకుపోవడం వల్ల, కర్ణభేరి పగలడం వల్ల, చెవి ఇన్ఫెక్షన్స్ వల్ల, చెవి దగ్గరగా పేలుడు, టపాకాయలు వంటి భారీ శబ్దాలు, లేడ్ స్పీకర్ శబ్దాలు, అరుపులు, చెవి మీద కొట్టినా, చెవిలో సెగ్గడ్డలున్నా, క్రింది పడినా, ఆక్సిడెంట్స్, తలకు గాయాలు, ఫ్రాక్చర్స్ అయినా, గాలి ప్రెషర్ వల్ల కూడా చెవి నుంచి రక్తం వస్తుంది.

**4. చీము :** మధ్య చెవి ఇన్ఫెక్షన్స్, జలుబు, ఫ్లూ, టాన్సిలైటిస్ మస్టాయిడైటిస్, చీము గడ్డలు, న్యూమోనియా, గొంతు నొప్పి, గవద బిళ్లలవాపు, డిప్తీరియా వంటి వ్యాధుల వల్ల చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్న ప్పుడు చెవి నుండి చిక్కగా చీము కారడంతో పాటు నొప్పి, జ్వరం, వికారం, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి.

**5 మ్యూకస్:** స్కూబాడ్రైవింగ్, ఎక్కువగా ఈతకొట్టే పిల్లలు, ఎగ్జిమా, సోరియాసిస్, ఎలర్జీ, ల్యూపస్, డెర్మటైటిస్ వంటి చర్మవ్యాధులున్నప్పుడు, చెవిలో నీళ్లు పోయినప్పుడు జలుబు, అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు జిగురు వంటి మ్యూకస్ స్రావం కన్పిస్తుంది. ❑

# సొరకాయ దోశ..



**కావలసినవి :** మీడియం సైజు సొరకాయ- ఒకటి, బియ్యప్పిండి- ఒకటిన్నర కప్పు, బొంబాయి రవ్వ-అరకప్పు, ఉప్పు-రుచికి సరిపడా, నీళ్లు-నాలుగు కప్పులు, ఉల్లిపాయ-ఒకటి (సన్నగా తరగాలి), పచ్చిమర్చి-రెండు (సన్నఆ తరగాలి), జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-రెండు టేబుల్ స్పూన్లు, ఆయిల్-దోశ వేయించడానికి సరిపడా.

**తయారీ ...**

- ముందుగా సొరకాయ తొక్క తీసి శుభ్రంగా కడగాలి, తరువాత గింజలు తీసేసి ముక్కలుగా తరగాలి.
- ముక్కలను మెత్తగా పేస్టులా చేసుకోవాలి.
- ఈ పేస్టుని ఒక పెద్దగిన్నెలో వేసి బియ్యప్పిండి, బొంబాయి రవ్వ, రుచికిసరి పడా ఉప్పు, నాలుగు కప్పుల నీళ్లుపోసి బాగా కలపాలి.
- ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర, జీలకర్ర వేసికలిపి ఇరవై నిమిషాల పాటు పక్కన పెట్టాలి.
- తరువాత వేడెక్కిన పెనం మీద కొద్దిగా ఆయిల్ చల్లుకుని దోశలా పోసుకోవాలి. దోశను రెండువైపనుల క్రిస్పీగా కాల్చితే సొరకాయ దోశ రెడీ. ❑

# ఆత్మవిశ్వాసాన్ని వీడొద్దు..



**అధికారులు, సహోద్యోగులు,** క్లైంట్స్ నుంచి వచ్చే ఫీడ్‌బ్యాంక్ కొన్నిసార్లు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. అప్పటివరకు పడిన కష్టమంతా ఆవిరి అయినట్లు అనిపిస్తుంది. ఇటువంటి విమర్శలొచ్చినప్పుడు పరిస్థితిని సవాలుగా తీసుకోవాలంటు న్నారు నిపుణులు. ధైర్యంగా ముందడుగు వేయాలని సూచిస్తున్నారు. నెగెటివ్ ఫీడ్‌బ్యాక్‌తో ఆత్మ విశ్వాసం తగ్గే అవకాశం ఎక్కువ. మన నైపుణ్యాలపై దాడి చేసినట్లు అనిపిస్తుంది. అయితే అన్ని రకాల ఫీడ్‌బ్యాక్ కుంగుబాటుకు గురిచేయదు. కొన్ని నిర్మాణాత్మక విమర్శలు మనల్ని మనం మరింత అభివృద్ధి చేసుకోవడానికి కూడా ఉపయోగపడతాయి. ప్రొఫెషనల్ కెరియర్‌లో ఇటువంటి విమర్శలుంటేనే నైపుణ్యాలను మరింత మెరుగుపరుచు కోవచ్చు. ఏయే చోట్ల లేదా ఎటువంటి సందర్భాల్లో వెనకబడ్డామో ఈ విమర్శలద్వారా తెలుసుకోవచ్చు. వాటి నుంచి బయటపడే విధానాలనూ గుర్తించగలిగితే ఎదుగుదలకు సాయపడతాయి.

**నిశ్శబ్దంగా..** విమర్శలొచ్చినప్పుడు ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించాలి. ప్రతి స్పందనను వారెదుట ప్రదర్శించ కూడదు. తాత్కాలిక ఎమోషన్స్‌కు ప్రాధాన్యతనిస్తే ఆఫీస్‌లో ప్రొఫెషనల్ రిలేషన్స్ దెబ్బ తింటాయి. ఎదుటివారితో కమ్యూనికేషన్ దూరమవుతుంది. అవతలి వారు తమ విమర్శలను ఏ స్థాయిలో చెప్పినా వాటిని పూర్తిగా వినడం మంచిది. ఒంటరిగా ఉన్నప్పుడు తిరిగి జ్ఞాపకం తెచ్చుకొని సమీక్షించుకోవడం నేర్చుకోవాలి. ఇలా చేసినప్పుడు మనసు ఉద్వేగం చెందదు. చేయాల్సిన పనిపైన ఏకాగ్రత పోదు.

**వివరణ...** విమర్శ ఎదురవగానే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవన వసరం లేదు. విమర్శిస్తున్న వారిని వాటిపై వివరణ అడగడం మంచిది. అప్పుడే అపార్థాలు తొలగుతాయి. అవతలివారేం చెబుతున్నారో పూర్తిగా విన్న తర్వాత మీ అభిప్రాయాన్ని మీరు పాటించే విధానాలను వివరించాలి. అప్పుడే విమర్శలకు మరోసారి తావుండదు.

**పొరపాటును..** ఏదైనా పొరపాటు జరిగితే దాన్ని ధైర్యంగా స్వీకరించాలి. అవతలివారిపై రుద్దడానికి ప్రయత్నించి తప్పించు కోవాలని చూడకూడదు. దానికి పూర్తిగా మనం బాధ్యత తీసు కోవడానికి సిద్ధంగా ఉండాలి. అప్పుడే పరిష్కారం ఆలోచించ డానికి కూడా వీలుంటుంది. భవిష్యత్తులో అటువంటి పొరపాటు మరోసారి చేయకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. అంతేకాదు ఈ ప్రవర్తనతో కెరియర్‌లో ఎదుగుదలతోపాటు అవతలివారి మనసులో నమ్మకాన్ని సంపాదించొచ్చు. ❑

# భారతం పంచమవేదం



**మహాభారతం మనకెన్ని** పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యవసానలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. మహాభారతం మనకెన్ని పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యసనాలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. కనుక అలా కావద్దని సూచిస్తుంది. దాయాదులు స్నేహంగా ఉండాలే గానీ ప్రతీకారాలకు పోతే దుర్యోధనుడిలా నాశనమైపోతారన్న నీతి బోధపడుతుంది. ధృతరాష్ట్రుడిలా మితిమీరిన పుత్రప్రేమ చూపితే అనాథల్లా మిగులుతారని పాఠం చెబుతుంది. భీష్ముడంతటి వీరుడైనా, విద్యావంతుడైనా చెడుపక్షాన నిలబడితే శిఖండి వంటి అల్పుడు కూడా హతమార్చగలడని బోధిస్తుంది. మహావీరుడైన కర్ణుడు చెడు స్నేహం వల్ల మరణం పాలైన నీతిని ఉద్బోధిస్తుంది. తనకు తెలిసిన సగం విద్యతో పద్మవ్యూహంలోకి పరుగులు తీసిన అభిమన్యుడి మరణం తొందరపాటు ఎన్నటికీ హితం కాదన్న నీతిని ఉపదేశిస్తుంది. పరిచారికా వృత్తిలో ఉన్న ద్రౌపది వివాహిత అని తెలిసి కూడా రాజాధికార గర్వంతో ఆమెని అనుభవించాలని ప్రయత్నించి చనిపోయాడు కీచకుడు. రక్షించాల్సిన యజమాని భక్షించాలని చూస్తే నీచమరణం తప్పదనే హెచ్చరిక అది. ఇలా ఉద్బోధలో, ఎన్నెన్ని పాఠాలో! అలాగే విదుర నీతి, సంజయరాయబారం, భీష్మహితం, భగవద్గీత. ఇలా ధర్మోపదేశాలు, సత్యావిష్కరణలతో మహాభారతం పంచమవేదమయ్యింది. కనుకనే చదివితే భారతమే చదవాలన్న నానుడి పుట్టింది. ❑

ఆధ్యాత్మికం

MARUTI SUZUKI ARENA




**BIG SAVINGS**

**ALTO K10 ₹66 100*  S-PRESSO ₹71 100*  WAGONR ₹66 000*  CELERIO ₹59 100***

ALTO K10  S-PRESSO  WAGONR  CELERIO

*E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.*

*Black glass on the vehicle is due to lighting effect.*

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA**: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN**: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st July 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.